
చక్ర సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి కె. విశ్వనాథ్ దర్శకత్వంలో
ఓ సీత కథ
ఎ. ఆర్. ఎస్. శర్మ సంగీతం: కె. వి. మహదేవన్ నిర్మాణం: సి. అశ్వనీదత్

జ్యోతి

జూలై 197.

సచిత్ర మాస పత్రిక సంపుటి 12, సంచిక 5, 6

విషయసూచిక

ముఖచిత్రం గోపీకృష్ణ మూవీస్ వారి 'కృష్ణవేణి' చిత్రంలో వాణిశ్రీ

సంస్థాపకులు
కీ. శే ఎ వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

జ్యోతి, 7A శివాజీ స్ట్రీట్, టి నగర్, మద్రాసు-600017 ఫోన్ 440548
... 50 సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు 23/-


పి ఎస్ భాస్కరరావు సమర్పించు
శ్రీ లక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్
రాధమ్మ పెళ్ళి
కథ మాటలు స్క్రీన్ ప్లే దర్శకత్వం
దాసరి నారాయణరావు
నిర్మాతలు:
మాపుళ్ళయ్య, రామతారకం
సంగీతం: రమేష్ నాయుడు
కెమెరా: కన్నప్ప

తొలిమాట

జూన్ సంచిక అపకూడా జూలై సంచికను ఆలస్యంగా తెస్తు న్నందుకు కారణాలు ఏవైనా, పాఠకులకు కలిగిన అసంతృప్తికి మన్నింపు కోరుతున్నాము.

పత్రికలకు వెన్నెముకయిన న్యూస్‌ప్రింట్ పైన ప్రభుత్వం విధించి రెట్టించిన కోత (ఇప్పుడు 40% అట!) విషయం పాఠకులకు ఈ సందర్భంగా తెలపకుండా వుండలేము.

'ఇల్లు కట్టి చూడు', 'పెళ్ళి చేసి చూడు' అనే సామెతలు ప్రాచార్యం పొందాయి ఆ రెండు పనులు చేసి అనుభవాలు పొందిన వారి ద్వారా. ఇప్పుడు వాటికి 'పత్రిక పెట్టి చూడు' అని కూడా చేర్చేయాలి. అంతేకాదు అసలు '1974లో బ్రతికి చూడు' అంటే మరింత బాగుంటుందేమో!

అయినా పాఠకుల సంతృప్తే ప్రధానధ్యేయంగా గల 'జ్యోతి' తన అభిమాన పాఠకులకోసం 'జ్యోతి సప్లిమెంట్' వెలువరిస్తోంది. చూడండి పేజీ 13.

నెల ఆలస్యంగా వస్తున్న మీ ఈ 'జ్యోతి' లో మామూలు గానే మంచి కథలున్నాయి సీరియల్ కొనసాగుతోంది. నవలానుబంధం నడుస్తోంది. ఇంకా పాఠకులుగా మీరేం కోరుకుంటున్నారో తెలుసుకోవాలని జ్యోతి మనసారా ఆశిస్తూంది. నిష్కర్షగా మీ విమర్శలూ, సూచనలూ పంపగోరుతూంది.

ప్రొఫెసర్ కె. రామకృష్ణరావుగారి 'మనమూ – మన మనఃస్థితీ' శీర్షిక అనుకోని కొన్ని కారణాలవలన యీ నెల ప్రచురించ లేక పోతున్నాము. వచ్చే నెలనుంచీ ఈ శీర్షిక కొనసాగించబడుతుంది.

వె. లీలావతీ రాఘవయ్య



అల్లు రామలింగయ్య సమర్పించు

గీతా ఆర్ట్స్ ప్రొడక్షన్స్

బంట్రోతు భార్య

నిర్మాతలు
దాసరి సత్యనారాయణమూర్తి
అల్లు అరవింద్ B.Sc.

మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం
దాసరి నారాయణరావు

డిస్ట్రిబ్యూటర్స్ అనిత్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్ నవయుగ

Rama Rao Arts

VEEKAV


విశేషాలు!

వేమూరి సత్యనారాయణ

మే నెల 18, 1974 వ సంవత్సరం - ఆ రోజు సుదినం భారత దేశానికి. "కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే" అణుశక్తిని ఉపయోగించాలన్న ఉద్దేశ్యం బలంగా కలిగివున్న భారత దేశం—అణుశక్తి రంగంలో తన ప్రగతిని సూచిస్తూ అణుశక్తి సాధన పాటవ పరీక్షను జయప్రదంగా జరిపినట్లు ప్రకటించింది.

ఇంకేముంది! కొంపలంటుకొన్నాయ్ అణుబాంబులు గుట్టలు గుట్టలుగా తయారు చేసుకొన్న అమెరికాతో సహా పెక్కు ప్రపంచరాజ్యాలు 'ఔరౌరా! భారతదేశానికెన్నిగుండెలు ఎంత గుండెలు తీసే బంటు కాకపోతే మనగుండె లదిరిపోయేలా యీ విజయాన్ని సాధిస్తుంది. ఇంక ప్రపంచానికి శాంతేలేకుండా పోతుంది పోతుంది' అంటూ గగ్గోలు పెట్టేశాయి పక్కనున్న పాకిస్తాన్ ప్రధాని భుట్టో దొరికిన అవకాశాన్ని వుపయోగించుకొంటూ 'ఆటంబాంబులా'గా పేలిపోయాడు 'ఈ పరీక్ష కేవలం మాగుండె బేజారెత్తించటానికే ఉద్దేశించబడింది మేమిక ఊరుకొనేది లేదు ఇక చూస్కోండి మా తడాఖా మేము ఆటంబాంబు ప్రయోగిస్తాం' అంటూ చిందులేసేశాడు కెనడా ఇక భారతదేశానికి 'అణుశక్తికి సంబంధించిన సహాయకార్యక్రమాల్ని నిలిపివేసినట్లు' ప్రకటించింది ఇంత సంచలనం సృష్టించిన యీ విజయానికి ప్రతి భారతీయుడూ గర్వించవలసిందే! ప్రభుత్వానికి 'జే' కొట్టవలసిందే కాని

కాని ఈ 'విజయోత్సాహాల వార్తలతో'పాటున్న మరికొన్ని పరికించి చూస్తే మనగుండెల్లో 'ఆటంబాంబు'లు పేలకపోవు ఒకవార్త ప్రస్తుతం మనం యం బి బి యస్ డాక్టర్లుగా భావించే, చాలామంది, 'డాక్టరుకోర్సు'కు సంబంధించిన ప్రథమసూత్రాలే తెలియని దశలో వున్నారని తెలుపుతోంది సాక్షాత్తూ సెంట్రల్ సర్వీస్‌కమీషన్‌వారు పరీక్షించిన రెండువేల పైచిలుకు 'డాక్టర్లను' ఇంట ర్వ్యూ చెయ్యగా తేలిన విశేషమిది ఆ


డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె $1\frac{1}{2}$ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది
ఉప్పు నీళ్లలో కూడ
డెట్ ఉతికే పౌడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు
మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి
జాడించడమేను మీ చేతులను మృదువుగా కూడ
ఉంచుతుంది
ఎన్-డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే
పౌడరు గుణకరమైనది కాని హాని చెయ్యదు
new!
det
detergent washing cake
NEW!
TRIPLE ACTION
white
det
WASHES WHITEST
enzyme
det
ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో!
Shilpi HPMA 6A/74 Tel

సర్వీస్‌కమీషన్ అధ్యక్షులవారు 'నాయన లారా మనమిక డాక్టర్లని తయారుచేసే ఫాక్ట రీలను పెంచుకోవద్దు ఉన్నఫాక్టరీల నుంచే నాణ్యమైన సరుకును తయారుచేసుకొనే ప్రయత్నంచేయడం ఉత్తమోత్తమం' అని సెలవిచ్చారు ఇది మాత్రం 'ఆటంబాంబు' లాంటి సమస్యకాదూ? - ప్రభుత్వమూ, ప్రజలూ - ముఖ్యంగా 'డాక్టర్ల'వుతూన్న ప్రజలూ విపరీతంగా ఆత్మపరిశీలన చేసుకో వలసిన విషయంగాదూ

మరోవార్త తెలుపుతోంది-భారతీయుని సగటు జీవనకాలం చెప్పుకోదగినంతగా పెరిగిందని 1910 లో పురుషుల జీవన కాలపరిమితి 32 సంవత్సరాలు కాగా ఇప్పుడు 50 సంవత్సరాలు అయింది - అలాగే స్త్రీల విషయంలో ఇది 31 సంవ త్సరాలనుంచీ 49 సంవత్సరాల వరకూ పెరిగిందట।

శుభం। బాగానేవుంది ఒకరి కొకరు తోడుగా ఎక్కువకాలం బ్రతకటం సంతో షించదగ్గ విషయమే। కాని

కాని ఎటువంటి బ్రతుకులు బ్రతుకు తున్నాం మనం।

రేపేమౌతుందోన్న ఆందోళన మధ్యా, నిజమైనవిగానీ, కల్పించినవిగానీ అయిన అన్ని రంగాల 'కొరత'ల మధ్య, లభించి నంతవరకైనా స్వచ్ఛమైనవిగాక కల్తీల మయమైన పదార్థాలమధ్య (కల్తీమందుల తోనే సగటు ఆయుఃప్రమాణాలు ఇంతగా పెరిగితే సరైన వైద్యసౌకర్యాలూ, స్వచ్ఛ మైన మందులూ దొరికితే మరి భార తీయుడు సగటు డభ్భై ఎనభై ఏళ్లు బ్రతుకు తుండేవాడేనూ ఇప్పటికీ।) ఏపని కావా లన్నా లంచమో, 'పెద్దవాళ్ళ'మాట బలమో లేనిదే జరగని దుస్థితి మధ్య యీడు స్తున్న బ్రతుకులు 50 ఏళ్ళు యీడ్చు కోవాలా అన్న బాధ కలగదూ మరి।

భారతదేశం ఆటంబాంబు పేల్చడానికి సంతోషించి, గర్వపడిన మనం - అంతకు మించిన సంతోషాన్ని,ధరలు తగ్గినప్పుడూ, కల్తీ అరికట్టబడినప్పుడూ, రోజు వారీ బ్రతుకులు సాఫీగా సాగేందుకు దోహదం చేసే ఏ 'విజయం' సాధించినా పొందు తాము

ప్రభుత్వం కృషిచేసి, ప్రజలు ప్రభు త్వానికి సహకరించి పై విజయాలు సాధిం చాలని మనసారా కోరుకోవాలి ప్రతి భార తీయుడూ *

విశాలమైన భవనంలోకి విద్యాసంస్థ

తెలుగు మహాజన సమాజం (మద్రాసు) వారు మదరాసు నగరంలో తెలుగువారి పిల్లల కొరకు నడుపుతున్న శ్రీ వాణీ విద్యాలయం జూన్ నెలలో విశాలమైన భవనంలోకి మార్చబడింది నూతన భవ నంలోని స్కూలుకు మైసూరు ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ డైరక్టర్ సతీమణి శ్రీమతి నిర్మలామోహనరావు ప్రారంభోత్సవం చేశారు కళావాహిని అధ్యక్షులు శ్రీ బి. కృష్ణమూర్తి, స్కూలు కమిటి చైర్మన్ శ్రీ వి మోహనరావు, సమాజం ఉపాధ్య క్షులు శ్రీ జి యల్ నారాయణగారలు మాట్లాడారు

అశరీరవాణి

యువక రక్తం వెల్లి విరిసిన
రాతికొండలు కరిగిపోవును॥

కవిత కోకిల గళము విప్పిన
విజయరావం మారుమ్రోగును॥

ధర్మదేవత చెంగు ముడిచిన
భూరిగృహాములు కూలిపోవును॥

కర్మవీరులు నడుము కట్టిన
ఉక్కుగోడలు నేల వాలును॥

మానవత్వం నిద్ర లేచిన
తారతమ్యం మాసిపోవును॥

వర్తకులు బుర్ఖాలు లాగిన
ధరల పెరుగుడు విరిగిపోవును॥

రైతుబిడ్డలు కండ పెంచిన
రాలపై రతనాలు పండును॥

ప్రతి మనిషిలో నీతి నిండిన
అభ్యుదయ సింధువులు పొంగును॥

దుష్టగ్రహముల గద్దె కూల్చిన
లోకమంతా కాంతి నిండును॥

కన్నెపడుచుల కళ్ళు మెరిసిన
అంధకారపు తెరలు తొలగును॥

సంఘద్రోహులు పెచ్చు పెరిగిన
ప్రళయమే యిక ముంచుకొచ్చును॥

—మాగాపు అమ్మిరాజు.

సరాగమాల పోటీ 19

రూ 1260-00 బహుమతులు

నిబంధనలు తు. చ. తప్పక వ్రాయాలి

గీతా ఆర్ట్ ప్రొడక్షన్స్ — **బంట్రోతు భార్య**

శ్రీ లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్ — **రాధమ్మ పెళ్ళి**

ఒక్కొక్క చిత్రానికి ఒక నగదు బహుమతి రూ 102-00 లు, పదునొకండు తదుపరి బహుమతులు

అందరూ అతి స్వల్ప వ్యయ ప్రయాసలతో పాల్గొనదగిన అతి సులభమయిన నిబంధనలు

1 పోస్టు కార్డుపై మీకు ఆ సినిమాలో నచ్చిన పాట ఒకటి, నచ్చని పాట ఒకటి వ్రాసి, వాటి ప్రక్కనే దానికి కారణం (రచన, వరస, వాద్యగోష్టి, పాడటం సన్నివేశం, చిత్రీకరణ, నృత్యదర్శకత్వం. సెట్ లేక ఔట్‌డోర్—ఇవ్వే, వీటిలో ఒకటే వ్రాయాలి)

2 దాని క్రిందుగా ఆ సినిమా గురించి ఒకే వాక్యం స్లోగన్ లాంటిది వ్రాయాలి స్లోగన్ ఎలా వుండాలో 94వ పేజీలో విజేతల జాబితా చివర వివరించబడినది

3 అడ్రసు వ్రాసే చోట దిగువ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయటమేగాక దానిపైన ఫలానా సినిమా పోటీ అని వ్రాయాలి దానికి యెడమ ప్రక్క ఖాళీ జాగాలో పిన్‌కోడ్ నంబరుతో సహా మీ పూర్తి అడ్రసు, ఇంతకు ముందు గెలుపొందిన పోటీల వివరాలు వ్రాయాలి

4 ఒక కార్డులో ఒక సినిమా గురించే వ్రాయాలి

ముగింపు తేదీ ఆగస్టు పదిహేను ఆ నెల 25 వ తేదీకంతా బహుమతులు (రూ. 48-00 విలువ చేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్ పోస్టుద్వారా, నగదు మనియార్డరు ద్వారా విజేతల కందగలవు సెప్టెంబర్ సంచికలో విజేతల జాబితా చూడనగును

V. A K. Ranga Rao
'Ram Mahal'
Pycrofts Gardens
Madras 600006

సీరియల్



17

ఆనంద్ వున్న మూడురోజులూ కల్యాణి ఆస్పత్రికి వెళ్ళలేదు పేషంట్సు యింటికివచ్చినా మరీ సీరియస్ కేసయితే చూసేది లేనివాళ్ళని వెళ్ళిపొమ్మని చెప్పేది సుజాతతో ఆ మూడు రోజులూ రాత్రింబగళ్ళు ఆనంద్ తప్ప మరోలోకం లేనట్లు గడిపింది కళ్యాణి

ఆరోజు ఆనంద్ వెళ్ళే రోజు.

"బావా, నీవు వెళ్ళిపోతావు, యీ మూడు రోజులు కలలో మాదిరి గడిచిపోయాయి యింక మళ్ళీ నాకేముంది? నా ఆస్పత్రి, రోగాలు, మందులు, డబ్బు సంపాదించడం, భోజనం, నిద్ర యిదేగా నా జీవితం! ప్చ్, బావా, నీవు వెళ్ళేటప్పుడు నీతోపాటు నా ఉత్సాహాన్ని, నా మనసుని అన్నింటిని తీసికెళ్ళిపోతావు, ఇక్కడ మిగిలేది జీవచ్ఛవం బావా! మళ్ళీ నీవెప్పుడు వస్తావా అని ఎదురుచూస్తూ రోజులు లెక్కపెట్టుకుంటూ, ఎదురు

చూడాలి !''ఆనంద్ గుండెల్లో మొహం దాచుకు బాధగా వీడ్కోలు యిస్తూ అంది కళ్యాణి

''అలా మాట్లాడితే నాకూ బాధ అన్పిస్తుంది కళ్యాణీ, నీవలా కన్నీళ్లుపెట్టుకుంటే నేవెళ్ళలేను కళ్యాణీ అలా బాధ పడకు మళ్ళీ వీలయినంత త్వరగా వస్తాగా" కళ్యాణి జుత్తు ప్రేమగా సవరిస్తూ కళ్ళనీళ్లు తుడిచాడు

''లేదులే బావా, ఏడవను, నీకు లైమవుతున్నట్టుంది. పద, వెడదాం, నీవన్నట్టు ఎంత ఏడ్చినా యీకధ యిక మారదు పద'' కళ్యాణి ఆఖరిసారిగా ఆనంద్‌ని ముద్దుపెట్టుకుని, కళ్ళు తుడుచుకుంది

ఆనంద్‌ని ఎయిర్‌పోర్టులో దిగవిడిచి రావడానికి బయలుదేరింది ప్లేను బయలుదేరడానికి సిద్ధంగావుంది! ''మళ్ళీ వీలయినంత త్వరగా రా బావా! నా ప్రాణం నీ పైనేవుంటుంది'' ఆర్ద్రంగా అందికళ్యాణి, ఆనంద్ చేయిపట్టుకుని నొక్కుతూ

''అలాగే కల్యాణీ, కానీ యింతలో మళ్ళీ శలవు దొరకక పోవచ్చు బోర్డర్సులో పరిస్థితి ఏమీ బాగాలేదు చూస్తున్నావుగా మళ్ళీ కయ్యానికి కాలు దువ్వుతున్నారు పాకిస్థాన్ వాళ్లు ఏదన్నా గొడవ ఆరంభిస్తే ఎలా మారుతుందో పరిస్థితి ''

కళ్యాణి కలవరంగా . ''యుద్ధాలన్నీ నీ కోసమే వస్తున్నాయి గాబోలు క్రితం సారి యుద్ధం అబ్బ! ఆరోజులు యింకా మరిచిపోలేదు నేను మళ్ళీయుద్ధం ఏం ఉద్యోగం బావా! వెళ్ళివెళ్ళి ఎలాంటి ఉద్యోగంలో చేరావు! అనుక్షణం మృత్యుద్వారం దగ్గిరవున్నట్టే నీ ఉద్యోగం గురించి తలచుకున్నప్పుడల్లా ఎంత భయం వేస్తుందో తెలుసా! ఎప్పుడే కబురు వినాల్సి వస్తుందోనని హడిలిపోతూంటాను '' ఆందోళనగా అంది కళ్యాణి

"భయమెందుకు కళ్యాణీ, ఎవరి కోసమైతే ఈ పదవులు, హోదా సంపాయించుకొన్నానో వాళ్లెలాగూ నాకు దక్కలేదు యింక యిప్పుడు నేనేమయితే ఎవరికి బాధ! నాకోసం ఏడ్చే వాళ్లెవ రున్నారు. మహా అయితే పది రోజులు నీవేడుస్తావు. ఆ విధంగానైనా నన్ను మరిచిపోతావు అప్పుడయినా సుఖంగా బ్రతక గలుగుతావు " ఆనంద్ నవ్వి అన్నాడు.

కళ్యాణి దెబ్బ తిన్నదానిలా చూసింది. 'అవునులే. నేనేం నీ భార్యనా! నీకేదయినా అయితే నేనెందుకు బాధ పడతాను. నీకు నేనేం కానుగా ' నిష్టూరంగా అంది కళ్యాణి

ఆనంద్ నవ్వి ఆప్యాయంగా కళ్యాణి భుజం తట్టాడు 'వూరికే సరదాగా అన్నాను కళ్యాణీ నన్నింత ప్రేమించే నీవుండగా నాకేం భయం! నాకోసం కన్నీళ్లుకార్చే నీవుండగా ఇంకెవరో లేరన్న బాధ నాకెందుకు? నీకంటె ఆప్తులు నాకెవరుండాలి! నీ ప్రేమ నాకు శ్రీరామ రక్ష

జరిగిన కథ

సుజాత, డాక్టర్ కల్యాణి దగ్గర హౌస్ కీపర్‌గా ఉద్యోగంలో చేరింది. డాక్టర్ కల్యాణికి ఇద్దరు పిల్లలు. రవి, రేఖ. ఉద్యోగంలో ప్రవేశించిన మొదటిరోజునే ఆ ఇంట్లో ఒక మనిషిగా కలిసిపోయింది సుజాత. పిల్లలిద్దరూ ఆమెదగ్గర చనువుగా వుంటున్నారు. కల్యాణి భర్త రంగారావు. డాక్టరై వుండీ భార్య సంపాదనతో ఎందుకు బ్రతుకుతున్నాడో అర్థం కాలేదు సుజాతకు. సుజాతపట్ల రంగారావు ప్రవర్తన మారింది. అసలు తనను పలకరించని మనిషి పనికట్టుకొని వంటయింట్లోకికూడా వచ్చి అర్థం లేని కబుర్లు చెప్పడం సాగించాడు. సుజాత చిక్కులో పడింది. రంగారావు సుజాతను బలవంతం చెయ్యబోతే కల్యాణి కాపాడింది. కల్యాణి బావ ఆనంద్ వచ్చాడు. కల్యాణీ అతనూ ప్రేయసీప్రియుల్లా మసలడం, రంగారావుకూడా యీ విషయం గమనించనట్లు ప్రవర్తించటం, చూసి ఆశ్చర్యపోయింది సుజాత.

అయి కాపాడుతుంది నాకేం పరవాలేదు బెంగపడకు ఉత్తరాలు రాస్తూండు వస్తాను, ఏం ' కళ్యాణి చెయ్యి నొక్కి కళ్ళలోకి ప్రేమగా చూస్తూ చెయ్యి ఊపి బయలుదేరాడు ఆనంద్

ప్లేను కనుమరుగయ్యేవరకు అలా చూస్తూ నిల్చుండి పోయింది కళ్యాణి విమానంతో పాటు ఆమె ఉత్సాహం, సంతోషం అన్నీ ఆ క్షణంలోనే గాలిలో కలిసిపోయినట్లనిపించింది ఎప్పటి కళ్యాణిలా దిగులుగా, నిర్లిప్తంగా ఇల్లు చేరింది

18

ఆనంద్ వెళ్ళి పోయాక, మళ్ళీ మామూలు ప్రపంచంలో, మామూలు రొటీన్‌లో పడిన కొన్ని రోజులకు గాని సుజాత అదోలా వుండడం కనిపెట్ట లేక పోయింది కళ్యాణి తనతో ఎప్పటిలా చనువుగా మాట్లాడక పోవడం, ముభావంగా పని చేసుకోడం గమనించింది. చప్పున ఆ రోజు సంఘటన గుర్తు వచ్చింది సుజాత దృష్టిలో తను దిగజారి వుంటుందన్న విషయం తట్టింది సుజాత ఎంత జీతం ఇచ్చి వుంచుకున్న మనిషయినా, తను ఆమెకేం సంజాయిషీలు ఇయ్యాల్సిన అవసరం లేకపోయినా ఇంట్లో వుంటూ తనకన్నీ అంత అభిమానంగా చేసే సుజాతని అలా పని మనిషన్న భావంతో దూరంగా వుంచలేదు తను కనీసం ఏ ఒక్కరి సానుభూతి అన్నా తను సంపాదించుకో గలిగితే తనకే తృప్తిగా వుంటుంది అందుకని సుజాత దగ్గిర యీ విషయం ప్రస్తావించింది.

"సుజాతా, ఈ మధ్య ఎందుకు అదోలా

వుంటున్నావు. ఏం వంట్లో బాగుండడం లేదా? పని బాగా ఎక్కువయినట్టుంది వంట అది కూడా నెత్తిన వేసుకున్నావు '

"అబ్బే, అదేం లేదు. పనికేముంది, నాకేం కష్టంగా లేదు'' అంది సుజాత

"మరయితే ఎందుకలా వుంటున్నావు. .'' కళ్యాణి తెలియనట్టే అడిగింది.

సుజాత జవాబు చెప్పకుండా తల దించుకు వూరుకుంది

"చూడు సుజాతా, నీవు సంతోషంగా, సరదాగా మాట్లాడకపోతే నాకదోలా వుంటుంది. ఈ యింట్లో సంతోషంగా వుండి నాతో సరదాగా మాట్లాడే మనిషివి నీవే. నీవు కూడా యిలా మూగనోము పట్టి మాట్లాడకపోతే నా కదోలా వుంటుంది ప్లీజ్, మామూలుగా వుండు '' అంది కళ్యాణి

కళ్యాణి అలా మాట్లాడుతూ వుంటే సుజాత బిడియపడింది ఆవిడ తన యజమానురాలు! తనని ఆవిడ బ్రతిమిలాడడం ఏమిటి తను ఆవిడమీద కోపగించడం ఏమిటి? "నాకేం కోపం, మీ మీద నాకు కోపం ఏమిటి?''బిడియంగా అంది సుజాత

"కోపం కాకపోతే అసహ్యం. సుజాతా నిజం చెప్పు ఆ రోజు అలా నన్ను చూసిం దగ్గరనించి నీకేం అన్పిస్తుంది? నన్ను గురించి ఏమనుకుంటున్నావు నీవు?''

"నేను నేనేం అనుకుంటాను అది మీ వ్యక్తిగత విషయం మీ యిష్టం ''

"అవుననుకో కాని నా మీద పెంచుకున్న సదభిప్రాయం పోయివుం నీకు ఇదివరకటి అభిమానం, గౌ(పోయినట్టు నీ మొఖమే చెప్తూంది సుజాతా, నీకు తెలియదు నా జీవితంలో ఎంత విషాదం వుందో నీకు తెలియదు ఆ విషాదం మధ్య ఓదార్పు బావ ఒక్కడే! బావకి, నాకు మధ్య వున్న అనుబంధం నీకర్థం కాదు పెళ్ళయి, పిల్లల తల్లి అయిన నేను అలా పరపురుషుడితో ప్రవర్తించడం చూస్తే నీలాగే ఎవరన్నా అనుకుంటారు కానీ కానీ నన్ను నా జీవితాన్ని ఎవరూ అర్థం చేసికోలేరు '' బాధగా అంది కళ్యాణి

సుజాతకి ఆ విషయాల్ని తెలుసుకోవాలనే ఆసక్తి వుంది కాని ఆ ఆసక్తి మొహంలో కనపరచలేదు సుజాతకి తన కధ తెలియచెప్పడంలో తన దుర్వ్యధకి కాస్తఅయినా ఉపశమనం ఉంటుందనుకుంది కళ్యాణి కాని ఆ కధ చెప్పడానికి ఇంత తక్కువ వ్యవధా! ఆ కధ చెప్పడం అంటే జీవితాన్ని తెరిచి చూపడమే—

"సుజాతా, ఓ రోజు సమయం వచ్చినపుడు సావకాశంగా నేను నీకు అంతా చెప్తాను నా కధంతా విన్నాక అప్పుడు నా గురించి ఒక అభిప్రాయాన్ని ఏర్పరుచుకుందువుగాని అంతవరకు దయచేసి నన్ను గురించి నీచంగా ఊహించకు, హు నా జీవితాన్ని ఎవరన్నా కధగారాస్తే బాగుండుననుకుంటాను అప్పుడప్పుడు



''ఏమోయ్! ఇప్పుడు చెప్పు ఎవరు ఎత్తో?''

బావతో కూడా అదే అంటుంటాను మన జీవితంకంటె నవలకి మంచి యితివృత్తం ఎక్కడ దొరుకుతుంది నవలరాయి అని అన్నట్టు మా బావ మంచి కవి రచయిత తెలుసా కవేకాదు మంచి ఆర్టిస్టు! క్రింద డ్రాయింగురూములో, యీ రూములో వున్న పెయింటిగ్స్ అన్నీ బావవేసినవే

సుజాతకి కాస్త నిరుత్సాహం అనిపించింది కళ్యాణి మొహంలో గూడు కట్టుకున్న బాధ ఆవేదన చూస్తే ఆమెమీద సానుభూతి కలిగింది ఆమెలో ఏదో బాధ వుంది ఏదో కాకపోతే ఆమె జీవితం ఇలా వక్రంగా ఎందుకుంటుంది? ఎంత పెద్ద కారణం లేకపోతే భర్త, పిల్లలు పరువు మర్యాద అన్నీవున్న స్త్రీ ఇలా అందరికీ తెలిసినా పరవాలేదన్న నిర్లక్ష్యంతో మరో పురుషుడిని ఎందుకు కోరుకుంటుంది' భర్త అనురాగం ఆప్యాయత అందితే మరొకరికోసం వెతుక్కోవలసిన అవసరం ఏముంది కడుపునిండా మృష్టాన్న భోజనం వున్న మనిషి దొంగ తిండికి ఎందుకు ప్రాకులాడుతాడు! ఆలోచిస్తూంటే ఇన్నాళ్ళూ కళ్యాణి మీద ఏర్పడిన దురభిప్రాయం స్థానే జాలి,సానుభూతి చోటు చేసుకున్నాయి

''సుజాతా, వూరికి వెళ్తానంటున్నావ్'' హఠాత్తుగా అంది కల్యాణి ''వారంరోజులు నీవు లేకుండా నే నెలా గడపాలో అర్థంగావడం లేదు అన్నట్టు పోనీ నీవు వెళ్ళడం ఎందుకు, మీ నాన్నగారిని అమ్మగారినీ ఇక్కడకు రమ్మనకూడదా''

''అమ్మనీ నాన్నని రమ్మననా ఇక్కడికా? ఎక్కడుంటారు' ఆశ్చర్యంగా అడిగింది సుజాత

''ఎక్కడుండడం ఏమిటి ఇక్కడే వుంటారు నాలుగు రోజులు, నిన్నుచూసి వెడతారు అలా అయితే నీవు వెళ్ళనూ అక్కరలేదు నా కిబ్బందీ వుండదు''

''మీకనవసరంగా ఇబ్బందీ ఖర్చూ వాళ్ళకీ '' నసిగింది సుజాత

''ఏం ఇబ్బంది లేదు ఖర్చుకు నేనేం భయపడను నాలుగు రోజులు వాళ్లుంటే నా భాగ్యం తరగదు అసలింతవరకు ఈ ఆలోచన ఎందుకు రాలేదా అనుకుంటున్నాను తప్పకుండా రమ్మనిరాయి వూరు కూడా చూస్తారు ఇవాళే వాళ్ల రావడానికి మనీఆర్డరు చెయ్యి '' అంది కళ్యాణి

సుజాత తల ఊపింది

19

సూర్యనారాయణ దంపతులు వచ్చి

నాలుగు రోజులుండి సుజాతని చూసి వెళ్ళారు కూతురు ఉద్యోగం ఉద్యోగం లాగే అనిపించలేదు వారికి ఏదో పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళిన అమ్మాయి తన కాపురం దిద్దుకుంటున్నట్టు తాము చూడ దానికి వచ్చినట్టు అనిపించింది సుజాతకి ఆ ఇంట్లోవున్న స్వతంత్రం, ఆమెకి ఆ ఇంటివారిచ్చే గౌరవ మర్యాదలు అన్నీ చూచి పొంగిపోయారు. అదృష్టంవల్ల అలాంటి ఉద్యోగం దొరికిందని సంబర పడిపోయారు కళ్యాణిని సంతోషంతో. కృతజ్ఞతతో పదే పదే పొగిడారు కళ్యాణి కారిచ్చి వాళ్ళకి ఊరంతా చూపించింది

వెళ్లే రోజున సూర్యనారాయణగారు ఆమె ఆదరానికి కృతజ్ఞతలు చెప్తూ సుజాత పెళ్లివిషయం ఎత్తి ఆమె సహాయం అర్థించారు

సుజాతకి పెళ్ళనగానే ముందు కళ్యాణికి తట్టిన విషయం సుజాత లేకుండా తనెలా గడుపుకోడం అన్నది! వారం రోజులు సుజాత లేకుండా గడుపుకోలేనని తల్లితండ్రులని పిలిపించ గల్గిందికానీ, పెళ్ళికాని అమ్మాయికి పెళ్ళి చెయ్యద్దని చెప్పలేదు గదా! పెళ్ళికాకుండా సుజాత ఎప్పుడూ అలాగే తనింట్లో పని చేస్తూండి పోవాలని కోరుకోడమూ సమంజసంగాదు గదా! ఎప్పుడో అప్పుడు సుజాతకి పెళ్ళి అవుతుంది వెళ్ళిపోతుంది ఆ పరిణామం తను ఇవాళ కాకపోతే రేపయినా ఎదుర్కోక తప్పదు అనిపించి బెంగ కలిగింది కళ్యాణికి తన స్వార్థంకోసం పెళ్ళి పెటాకులు లేకుండా సుజాత వుండాలని మనసులో కూడా కోరుకోలేదుతను! అంత స్వార్థపరురాలు కాలేదు! మహా అయితే సుజాత పెళ్ళిఅయి వెళ్లేలోపల ఇంకో అమ్మాయిని కుదిర్చి అన్నీ అప్పచెప్పి. నేర్పి వెళ్ళమనాలి! ఆ అమ్మాయి సుజాత అంత మంచిదికావాలని ఎక్కడుంది? మళ్ళీ తన అవస్థలు మొదలుగాబోలు! ఆలోచిస్తున్న కళ్యాణికి నవ్వువచ్చింది మనిషి తనకి ఎదురయ్యే ఏ ఆనందంలోనయినా స్వార్థాన్నే వెదుక్కుంటాడు సుజాతకి పెళ్ళి అవాలన్న అందమైన ఆలోచనని—తనకి సహాయపడే మనిషి ఉండదన్న స్వార్థం జయించింది ఆలోచనలలోనుంచి తేరుకొని "సంబంధాలేమైనా చూస్తున్నారా అంది

"ఏవో రెండు మూడు సంబంధాలు చూస్తున్నాను ఒకబ్బాయి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో సూపర్‌వైజరు మరో అబ్బాయి బ్యాంకులో గుమస్తా '

"అ బ్బే బ్బే అవేం సంబంధాలు చూస్తూచూస్తూ సుజాతలాంటి అమ్మాయిని అంత తక్కువ జీతగాళ్ళకి యిస్తారా సుజాత చక్కని పిల్ల బి ఏ చదివింది" అంది కళ్యాణి

"ఇంతకంటె గొప్ప సంబంధాలు నేనెక్కడ తేగలనమ్మా గొప్ప సంబంధాలు కావాలంటే పిల్ల నచ్చినా కట్నాలు పొయ్యాలి తల్లీ" అన్నాడు సూర్య

నారాయణగారు అదోలా నవ్వి 'మా లాంటి సంసారాలలో ఆడపిల్ల సమస్య అయి కూర్చుందమ్మా యిటు పెళ్ళి కాలేదని చదివించడం తీరా చదివించాక అంతకంటె చదివిన వాడిని తేలేకపోవడం చదివించాం ఊరికే వుందని ఉద్యోగం చేయించుదాం అంటే ఆ ఉద్యోగం దొరక్క పోవడం, ఇలా వున్నాయి మా బ్రతుకులు ' నిట్టూర్చారు ఆయన

నిజమే, సుజాతకే అంత గొప్ప పెళ్ళి కొడుకులని తేగల తాహతు వుంటే తన దగ్గిరకి ఉద్యోగానికి ఎందుకు పంపిస్తారు, పాపం సుజాతలాంటి ఆడపిల్లలు ఈ నాటి మధ్య తరగతి సంసారుల ఇండ్లలో ఇంటికి కనీసం ఒకరన్నా వుంటారు। కట్నాలు పోసే తాహతు లేక పెళ్ళిళ్ల కాకుండా వుండి పోతున్న ఆడపిల్ల లెందరో సుజాత కూడా వాళ్ళలో ఒకర్తె। తను ఏం చెయ్య గలదు? మహా చేస్తే తన దగ్గిర పని చేసి నందుకు ఏ వెయ్యో, రెండువేలో సర్ద గలదు అంతకంటె తనేం చెయ్యగలదు। ఈ సమస్య డబ్బుకి సంబంధించినది కాదు వ్యక్తుల సంస్కారానికి సంబం ధించింది సంఘంలో పెద్దల మనసులు మారాలి, అంతే।

"వీలయినంత మంచి సంబంధం చూడండి కాస్త ఏ నాలుగైదు వందలన్నా తెచ్చుకునే వాడు కాకపోతే యీ రోజుల్లో బ్రతకడం కష్టం నేనూ చూస్తూంటాను ఎవరన్నా మంచి అబ్బాయి దొరుకుతా రేమో ప్రయత్నిస్తూంటాను డబ్బు గురించి ఆలోచించకండి" అంది కళ్యాణి

ఆ మాటకి బ్రహ్మానంద పడిపోయారు ఆయన "మా సుజాత అదృష్టం మీలాంటి యజమానులు దొరకడం మీరు తల్చు కుంటే సుజాతకేం లోటు। మీ దయ, దాన్ని ఓ ఇంటిదాన్ని మీచేతుల మీదుగానే చెయ్యాలి' అన్నారాయన నమస్కారం చేసి వెళ్ళడానికి సెలవు తీసుకుంటూ

"అలాగే ,అలాగే తప్పకుండా చూస్తాను, మీరు తొందరపడి ఏదో ఒక సంబంధం చూసేయకండి అంది కళ్యాణి ఆయన్ను వీధి గుమ్మం వరకు సాగ నంపుతూ

"మీ నాన్నగారు నీకు పెళ్ళి చేస్తా నం టున్నారు సుజాతా అమ్మో నీవు పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే నాకెలాగ? అంది నవ్వుతూ కళ్యాణి లోపల పని చేసు కుంటున్న సుజాత దగ్గిరకి వెళ్ళి

తండ్రి, కళ్యాణిల సంభాషణ వంటిం ట్లోంచి వింటూనే వుంది సుజాత నిజం చెప్పాలంటే తండ్రి తీసుకొచ్చే ఏ గుమ స్తానో కట్టుకుని అవస్థలు పడుతూ చేసే కాపురం కంటె ఇలా పెళ్ళి లేకపోయినా హాయిగా బ్రతికే బ్రతుకు ఆమెకు చాలు। చూస్తూ చూస్తూ ఏ రెండువందల జీత గాడినో పెళ్ళాడలేదు, అలా అని తండ్రి అన్నట్టు తమ తాహతుకి అంతకంటె మంచి సంబంధం ఎలాగూ రాదు అంచేత పెళ్ళి చేసుకోకూడదనే మనసులో నిర్ణ

యించుకుంది సుజాత తనకి ఉద్యోగం హాయిగా వుంది కళ్యాణి లేదని ఎప్పుడూ పొమ్మనదు। ఇంతకంటె తనకేం కావాలి। ఆ మాటలే పైకి అనేసింది

కళ్యాణి నవ్వింది "నేనే మగవాడి నయివుంటే నీలాంటి పిల్లని రెండుచేతులూ పెనవేసి బంధించే దాన్ని. నిన్నే పెళ్లాడే దాన్ని" అని పకాలున నవ్వి "పిచ్చిపిల్లా. ఎన్నాళ్లు పెళ్ళి లేకుండా వుంటావు? జీవితాంతం నా దగ్గర పని చేసుకుంటూ ఇలాగే వుంటావేమిటి? నీకు నీ సంసారం, ఇల్లు, పిల్లలు కావాలనిపించ లేదూ ఇవాళ కాకపోయినా రేపయినా అనిపిస్తుంది"

"ఊహూ, నాకేం అనిపించదు ఈ

ఇల్లు నాది, ఈ పిల్లలు నా పిల్లలు అను కుంటున్నాను ఇంకేం కావాలి నాకు '

"అవునవును, బలే దానివే అలా అంటావు గానీ, రేపొద్దున ఎవరినో ప్రేమించావంటే ఈ మాటలన్నీ గాలిలో కలిపి పోతాయి" కళ్యాణి వేళాకోళం చేసింది సుజాత అదోలా నవ్వింది

'నన్ను నన్ను చూసి ప్రేమించే వారెవరు? ఆ అదృష్టం నాలాంటి మధ్య తరగతి అమ్మాయికి వుండదు లెండి అదంతా డబ్బుండే అమ్మాయిలకే గాని నాలాంటి అమ్మాయిలకి లేదు ' అంది సుజాత

"నీకెందుకు అలా చూస్తూండు నీకు మంచి పెళ్ళికొడుకుని నే కుదురుస్తాగా అయితే ఒక షరతు పెళ్ళి అయినా నీ విక్కడనుంచి వెళ్ళిపోకుండా వుండేందుకు వప్పుకోవాలి ఆ మొగుడు అంటే ఇల్ల రికం వుండాలి నీవు నా పెంపుడు కూతు రివిగా అంచేత ఇల్లరికపుటల్లుడికోసం వెతుకుతాను" అంది హాస్యంగా కళ్యాణి సుజాత ఆ మాటలకి సిగ్గుపడి తల దించు కుంది

"అబద్ధంకాదు మీనాన్నగారు నీపెళ్లి మాట ఎత్తిన దగ్గిరనించి ఇదే ఆలోచి స్తున్నాను చూస్తాను సీరియస్‌గా పెళ్ళి కొడుకులని వెతుకుతాను ఇంక!" అను కుంటూ మేడమీదకి వెళ్ళింది కళ్యాణి

20

ఆనంద్ రాసిన కవితలు రచనలు తీరుబాటు దొరికినపుడల్లా తీసి చదవడం ఆరంభించింది సుజాత ఒక్కొక్కటి చదువుతూంటే ఆనంద్ ప్రతిభ ఆశ్చర్యం కలిగించింది సుజాతకి అతని కవి హృద యాన్ని మెచ్చుకోకుండా వుండలేక పోయింది సుజాత "సౌందర్యాన్వేషి" అన్న పేరుకి తగ్గట్టు అతని కవితలో ప్రతి పదంలో సౌందర్యంకోసం అన్వేషణ, సృష్టిలో ప్రతి కదలికలో అందాన్ని ఆరా ధించి ఆస్వాదించాలనే తాపత్రయం! అందాన్ని ఆరాధించాలనే భావుకత ఆ కవి కంటికి ఎటుచూసినా, ఏం చూసినా ప్రతిదానిలో ప్రతి కదలికలో సౌంద ర్యమే కన్పించేది గాబోలు! అతని కవి తల్లో రచనల్లో "కళ్యాణి" ప్రతిరూపం ప్రతిపదంలో కన్పించింది సుజాతకి అతని ప్రేమైక హృదయానికి, అందాన్ని ఆరా ధించే అతని ఆరాధనకి ఆలంబన కళ్యాణి అన్నసంగతి వాళ్ళిద్దరిని తెల్సిన ఎవరన్నా గుర్తించగలరు! ఇంతటి ప్రేమను అందించే హృదయం కల వ్యక్తిని ఎవరు ప్రేమించకుండా వుండగలరు అనుకుంది సుజాత మరింతగా ఒకరి నొకరు ప్రేమించుకున్న ఆ ఇద్దరూ పెళ్ళెందుకు చేసుకోలేదు స్వయానా బావ అందగాడు ఉద్యోగం, హోదా అన్నీవుండి తన నంతగా ప్రేమించిన ఆనంద్‌ని కాక రంగా రావుని ఆమె ఎందుకు వివాహమాడినట్లు!! ఈపెళ్ళి ఆమె కిష్టంలేకుండా జరిగిందా? జరిగితే ఎందుకలా జరిగింది?

అచ్చయిన ప్రతీ పుస్తకం కళ్యాణికే అంకితం ఆ అంకితంలోనూ కవిత్వం, నూతనత్వం తొణికిసలాడుతూంది "నా చీకటి జీవితంలో వెలుగురేఖ కళ్యాణికి" "ఆనందపు శిఖరాలమీద ఓలలాడించే నాహృదయేశ్వరికి' "మధుర స్వప్నాలని అందించే నారాణికి ' "నాజీవన వీణని శృతిచేసి పలికించే ప్రాణప్రియ కళ్యాణికి' "నాహృదయపు పూదోటలో వికసించిన ఏకైక కుసుమానికి —ఎన్ని రకాల భావాలు! చదువుతూంటే సుజాతకి ఉత్తే జంతోపాటు ఈర్ష్యకూడా కలిగింది ఇంతలా ప్రేమించబడడం అన్నది ఎంత అదృష్టం సర్వం తనే అయినట్టు ఓపురుషుడు భావించడంకంటె స్త్రీ కోరుకునేది ఏముంటుంది! కళ్యాణి ఓవిధంగా ఎంత అదృష్టవంతురాలు! మరోవిధంగా ఆమె అంత దురదృష్టవంతులూ వుండరేమో! ఇంత ప్రేమని స్వంతం చేసుకోలేక పోవడం దురదృష్టం కాక మరేమిటి?

పుస్తకాలు తిరగేస్తూ ఆలోచిస్తున్న సుజాత బయట కాలింగ్‌బెల్ మ్రోతకి ఆలోచనలనించి తేరుకుని ఏకాగ్రత చెదిరినందుకు విసుక్కుంటూ లేచింది ఇంకెవరు ఎవరో పేషంట్లే అయివుంటారు! మిట్టమధ్యాహ్నం ఒక గంటయినా ఆమెని హాయిగా పడుకోనీయరు!

తలుపు తెరిచి చూస్తే ఎండలో చెమట ఓడుతూ నిల్చున్న ఓ యువకుడు కనిపించాడు సుజాత తలుపు తెరిచి ఏం కావాలన్నట్టు చూసింది

"డాక్టరుగారు డాక్టరుగారు "అన్నాడతను

"ఆవిడ నిద్రపోతున్నారు ఏం కావాలి మీకు, ఏదన్నా సీరియస్ కేసా? లేకపోతే సాయంత్రం నాలుగుగంటల్లా కల్లా ఆస్పత్రికి వెడతారు అక్కడ కలవండి ' రోజూ వల్లించే మాటలు అప్ప చెపుతూ అంది సుజాత

"కేసుకాదు పేషంటు గురించికాదు. ఆమెతో చిన్న పనివుంది హాస్పిటల్‌లో అయితే ఆమెకి మాట్లాడడానికి తీరికవుండదని ఇంటికివచ్చాను ' అన్నాడతను వినయంగా

సన్నంగా, పొడవుగా పొడవుకి తగ్గ లావు లేకుండా బక్కపలచగా వున్నాడు. వుండడానికి పాతికసంవత్సరాలు దాటినా స్కూలుకుర్రాడి మొహంలో మాదిరి పసితనం, అమాయకత్వం కనిపించాయి సుజాతకి తొడుక్కొన్నబట్టలు సాధారణమయినవే అయినా నీట్‌గావున్నాయి

అతనివంకే చూస్తూ "ఆమె నిద్రపోతున్నారు తగినంత పని లేనిదే నిద్ర లేపితే విసుక్కుంటారు మరో అరగంట పోయాక రండి అప్పటికి నిద్రలేస్తారు" అంది అతను కాసేపు ఆలోచించి" ఆమె లేచేవరకు ఇక్కడ కూర్చుంటే మీకేమన్నా అభ్యంతరమా? మళ్ళీ ఈ ఎండలో వెళ్ళిరావడం ' అంటూ సుజాత వంక చూశాడు

కాస్తో కూస్తో చదువు సంస్కారం కలిగినట్టేవున్న అతన్ని కాదు అని నిష్కర్షగా చెప్పలేకపోయింది సుజాత ఒక్క నిమిషం ఆలోచించి "సరే, కూర్చోండి ఆవిడ లేచాక చెపుతాను" అంటూ అతన్ని ముందు వరండాలో కూర్చోపెట్టి లోపలికి వెళ్ళబోయింది

"ఎక్స్‌క్యూజ్ మీ కొంచెం మంచి నీళ్ళిస్తారా!" ఓ విధంగా మొహమాట పడ్తూ అడిగాడు అతను సుజాత అందించిన గ్లాసు అందుకుని గటగటత్రాగి మిగిలిన నీళ్ళతో మొహం కడుక్కుని రుమాలుతో మొహం తుడుచుకున్నాడు తిరిగి గ్లాసు అందిస్తూ "మీరు మీరు డాక్టరు గారికి డాక్టరుగారు మీసిస్టరా !" అన్నాడు కుతూహలంగా చూస్తూ


సుజాత అతనివంక ఒక్కక్షణం చూపి "కాదు నే నిక్కడ హౌస్ కీపర్‌గా వుంటున్నాను !" అంది అతను అర్థం కానట్టు ఆశ్చర్యంగా చూశాడు

కళ్యాణి లేచి కాఫీ త్రాగుతూండగా సుజాత అతనిగురించి చెప్పింది "ఎవరు, ఏం కావాలంటాడు! అడగలేకపోయావా?"

"ఏమిటో మీతో పని వుందన్నాడు, నేను తరిచి అడగలేదు ' అంది సుజాత

కళ్యాణి క్రిందకి వచ్చి డ్రాయింగు రూమ్‌లో కూర్చుని అతన్ని పిలిపించింది అతను వచ్చి వినయంగా నమస్కరించాడు కళ్యాణి ప్రశ్నార్థకంగా చూపింది

"నేను నన్ను రామ్మకృష్ణ



"నాన్నా నాన్నా నేను బుద్ధిగా చదువుకుంటాను వట్టు . అమ్మ చేసిన జాంగ్రీ తినమని బలవంతం చెయ్యొద్దు నాన్నా "

అంటారు మీ దగ్గిర ఏదన్నా అసిస్టెంట్ పనికి పెట్టుకుంటారేమోనని "

కళ్యాణి ఆశ్చర్యంగా చూపింది "అసిస్టెంటా? "

"నేను ఎమ్ బి బి ఎస్ ప్యాసయ్యాను ఉద్యోగంకోసం చాలా ప్రయత్నించాను ఏదీ దొరకలేదు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోడానికి తగినంత ఆర్థిక స్తోమతలేదు అంచేత ఏ డాక్టరన్నా అసిస్టెంటుగా పెట్టుకుంటారేమోనని మీరీ వూళ్ళో చాలా బిజీ డాక్టరని విన్నాను మీకు అసిస్టెంటు అవసరం వుంటుందేమోనని ఇవిగో నా డిగ్రీలు, సర్టిఫికెట్లు" గుక్క తిప్పుకోకుండా ఆరాటంగా, వచ్చిన పని నాన్చకుండా చెప్పేశాడు

అమాయకంగా చిన్న పిల్లాడిలా కనిపిస్తున్న అతను డాక్టరని వినగానే సుజాత ఆశ్చర్యపోయింది కళ్యాణికూడా అతన్ని ఆపాదమస్తకం పరీక్షించింది.

ఆశ్చర్యంగా, అప్రయత్నంగానే అతనంది స్తున్న కాగితాలు అందుకుని విప్పి చూపింది ఆ కాగితాలన్నీ తిరగేసింది చాలా బ్రిలియంట్ స్టూడెంటని ఆ కాగితాల ద్వారా గ్రహించింది "కానీ కానీ, నాకు అసిస్టెంట్ అవసరంలేదే అందులో మీరు మగడాక్టరు నా పేషంట్స్ అందరూ ఆడవాళ్లు మీరు నాకేం ఉపయోగపడ్తారు" అంది కళ్యాణి

అతని మొఖం వాడిపోయింది వాడిపోయిన అతని మొహం చూస్తూంటే సుజాతకి జాలి కలిగింది అసలు అతను డాక్టరు అనగానే సుజాతకి అతనిమీద సదభిప్రాయం కలిగింది డాక్టరు చదివినా సింపిల్‌గా, ఏ భేషజం లేకుండా వున్న అతన్ని చూస్తుంటే పాపం డబ్బున్న వాళ్ళు గాదు గాబోలు, ఏదో కష్టపడి డాక్టరు చదివినా ఉద్యోగం దొరకలేదు గాబోలు తను ఉద్యోగంకోసం పడిన అవస్థలు గుర్తువచ్చి అతని వంక సానుభూతిగా చూపింది సుజాత, కళ్యాణి అతని కాగితాల వంక, అతని వంక చూస్తూ 'ఎంత బ్రిలియంట్ స్టూడెంటు అయితే మాత్రం ఏం, గవర్నమెంటు ఉద్యోగాలు దొరకడం సుళువుగాదు, ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోడానికి డబ్బులేదంటున్నాడు పాపం అనుకుంది

అతను ప్రాధేయపూర్వకంగా కళ్యాణి వంక చూస్తూ "మీరన్నమాట నిజమే అనుకోండి కాని మీరు చాలా బిజీ డాక్టరు మీకు ఆపరేషన్స్ అసిస్ట్‌చేయడానికి, రొటీను కేసులు, పిల్లలకేసులు అవి చూడడానికి ఉపయోగపడగలను రాత్రిళ్ళు డెలివరీ కేసులు అవి నర్స్ సహాయంతో అటెండ్ అవగలను ట్రైచేసి చూడండి, ప్లీజ్, ఉద్యోగం నాకు చాలా అవసరం మాది చాలా బీద సంసారం, చాలా కష్టపడి మా నాన్నగారు డాక్టరు చెప్పించారు కానీ ఉద్యోగం లేదు నా ఉద్యోగంమీద ఎన్నో ఆశలుపెట్టుకున్న నాన్నగారిని సంతృప్తి పరచడానికన్నా ఎంత చిన్న ఉద్యోగం అన్నా చేయడానికి సిద్ధపడుతున్నాను ఏదో ఇంకో ఉద్యోగం దొరికే వరకు ఈ హెల్ప్ మీరు చేస్తే మీ మేలు మరవలేను' అన్నాడు

"అవును, ఆంటీ మీరీమధ్య మరీ అలిసిపోతున్నారు మీకు సహాయంగా పెట్టుకుంటే బాగుంటుంది" అప్రయత్నంగా అనేసింది సుజాత అన్నాక-తనంతగా చొరవ తీసుకున్నందుకు నాలిక కొరుక్కుంది సుజాత కళ్యాణి సుజాత వంక చూపింది సుజాత అతనివంక చాలా జాలిగా, దయగా చూస్తూంది ఆమె కళ్లలో మెరుపు అతనిపట్ల ప్రశంశ కనిపించింది సుజాత ఇచ్చిన సూచనలో తనమీద, తన అలసట మీదకంటె ఆ వ్యక్తి దైన్యతపట్ల సుజాత దృష్టిపోయిందని కళ్యాణి గ్రహించి నవ్వుకుంది ఆ క్షణంలో ఆమెకో ఆలోచనవచ్చింది ఆమె పెదాలమీద చిన్న నవ్వు మెరిసింది

అతని వూరు, పేరు, కులం, కుటుంబం, మంచి చెడూ అన్నీ వివరంగా అడిగింది అతను అన్నింటికి వినయంగా సమాధానాలు చెప్పాడు అన్నీ విని సంతృప్తిగా తలాడించింది కళ్యాణి 'కానీ కానీ నేను ప్రైవేటు ప్రాక్టీషనర్‌ని ఇస్తే రెండొందలు, రెండొందల ఏభై యీయగలను అంతకంటె యీయలేను గదా అంత తక్కువకి మీరు పని చెయ్యగలరా? సందేహిస్తూ అడిగింది కళ్యాణి

అతను ఆ మాటకే సంతోషపడ్తూ చిన్నపిల్లాడిలా తల ఊపుతూ 'ఎట్ ప్రెజంట్ దటీజ్ ఇనఫ్‌ఫర్‌మీ ఇంకో ఉద్యోగం ఏదన్నా దొరికేవరకు వూరికే కూర్చోకుండా, ఎంత చిన్న ఉద్యోగం అన్నా చేయాలనుకున్నాను అంచేత ఆ మాత్రంతో ప్రస్తుతం సరిపెట్టుకుంటాను'' అన్నాడు ఆత్రుతగా

కళ్యాణి కొంచెంసేపు ఆలోచించింది ''మరి మీరు వుండడం ఎక్కడ? మీ వాళ్ళెవరైనా వున్నారా ఇక్కడ? భోజనం విషయం అదీ ఏం చేస్తారు?

''ఇక్కడ నాకెవరూ తెల్సినవాళ్లు లేరు ఏదన్నా రూము తీసుకోవాలి అంతవరకు మీ కభ్యంతరం లేకపోతే మీ నర్సింగ్ హోమ్‌లోనే పడుకుంటుంటాను భోజనం ఎక్కడో చేస్తూంటానులెండి ''

తనిచ్చే రెండొందలతో గది అద్దె, భోజనం అన్నీపోతే ఇంక అతనికి మిగిలేదేముంటుంది? మరీ బొ తిగా ఏ గుమస్తాకో ఇచ్చినట్టు అంత తక్కువ జీతం-ఓ డాక్టరుకి ఈయడానికి కళ్యాణికే సిగ్గనిపించింది కాని తను ఎంత సంపాదిస్తున్నా తన తలకు మించిన ఖర్చులున్నాయి మరో రెండొందలు ఇస్తే బాగానే వుంటుంది గానీ తను తూగలేదు అంతకంటె పోనీ, ఇంట్లో కారు షెడ్ మీద రూము ఖాళీగానే వుంటుంది ఆ రూములో వుండమంటే కనీసం రూము అద్దె ఇచ్చుకో నక్కరలేదు అలాగే ఇంట్లోనే భోజనం పెడితే రెండొందలు ఇవ్వడం బాగుంటుంది ఏ హోటల్లోనో

భోజనం చెయ్యడంకంటె అతనికి రూము ఇచ్చి ఇంట్లో వుంచుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు పలుకుతాడు కేసులుమీద ఎటెండ్ అవుతాడు అసలు రంగారావు ఆస్పత్రికి రావడం మానేసిన దగ్గరనించి ఒక్కర్తీ అన్నీ చూసుకోలేక చాలా ఇబ్బంది పడ్తోంది తను, ఆపరేషన్స్ అసిస్ట్ చేయడానికి ఎవరినన్నా పై డాక్టరుని పిలుస్తూంది రాత్రిళ్లు ఆపరేషన్ కేసులు కాంప్లికేటెడ్ అయితే ఆడది తను అర్ధరాత్రి అపరాత్రి నర్సింగ్ హోమ్‌కు పరిగెత్తాల్సి వస్తూంది నర్సులు వున్నా కాంప్లికేటెడ్ కేసులు వాళ్ళేంచూడగలరు? అలాంటప్పుడు అసిస్టెంట్ వుంటే ఆ గొడవంతా అతనికి అప్పచెప్పచ్చు ఇంటా బయటా పనులన్నీ తనే చూసుకోడం చాలా ఇబ్బందిగా వుంది మందులు అవి కావల్సినవి కొనుక్కోడం దగ్గిరనించి కారు టాక్సు కట్టుకోడంవరకు ఏది చెయ్యాలన్నా తనే పరిగెట్టాల్సి వస్తూంది ఈ పనులన్నీ చేస్తూ తనకి చేదోడు వాదోడుగా వుంటాడు కుర్రాడుచూస్తే బుద్ధిమంతుడిలా,నెమ్మదైన వాడిలావున్నాడు నర్సులు ఇద్దరు, ఇతనూవుంటే చాలావరకు ఊపిరి పీల్చుకోడానికి అవుతుంది కళ్యాణి బాగా ఆలోచించి అతన్ని కూర్చోమని సుజాతని లోపలికి పిల్చింది తననుకొన్న సంగతి చెప్పింది కళ్యాణి, వెంటనే ఏమాత్రం సందేహించకుండా తన సమ్మతి తెల్పింది సుజాత : "వుండనీయండి అతనికోసం నేనేం ప్రత్యేకం చెయ్యాలి, మనతోపాటు వుంటాడు, మనం తిన్నది అతనూ తింటాడు అతను మంచివాడిలావున్నాడు వేరే వుండడం అంటే ఇబ్బంది అవుతుంది అతనికి ఇక్కడే వుండమనండి" అంది కళ్యాణి సుజాత మొహంలోకి చూస్తూ తనకి కట్టిన ఆలోచన నెరవేరడానికి ఇది నాందిగా భావించి ఒక సమస్యకి పరిష్కారం దొరకబోతున్నట్టు సంతోషించింది కళ్యాణి ఆలోచనలు అప్పుడే చాలాదూరం వెళ్ళిపోయాయి ఒక్కక్షణంలోనే

"సరే అతనితో చెప్తాను అతనికేం కావాలో మరి నీవే చూస్తూండాలి; 'అంది కళ్యాణి ఎంతో ఉదారంగా గదిలో వుండమనడం, భోజనం యింట్లోనే చేయమనడంతో ఆమె ఆదరానికి రామకృష్ణ కృతజ్ఞతతో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. ఆతనికళ్లు చెమర్చాయి కళ్యాణికి అనేక విధాల కృతజ్ఞతలు చెపుతూ పెట్టె బెడ్డింగ్ తెచ్చుకుంటానని వెళ్ళిపోయాడు

21

రామకృష్ణ ఆ యింటికివచ్చి రెండు నెలలు దాటింది రామకృష్ణవచ్చాక కళ్యాణికి చాలా సుఖంగావుంది ఇంచుమించు రోజంతా అతను నర్సింగ్ హోమ్‌లోనే వుండి పేషంట్లందరిని చూసుకుంటూ వుండేవాడు కళ్యాణి నర్సింగ్ హోమ్‌కి వచ్చేసరికి సగంపని తగ్గించేవాడు ఆరోజూ ఆపరేషన్స్‌వుంటే ఆపరేషన్ థియేటరు రెడీచేసి ఆమెకి ఆపరేషన్‌లో అసిస్ట్

చేయడం, మామూలు డెలివరీకేసులు నర్స్ సహాయంతో ఎటెండ్ అవడం-ఒకటేమిటి, ఈపని ఆపని అనిలేకుండా కళ్యాణి చెప్పినవి చెప్పనివి అన్నీ మీద వేసుకుని చేసే వాడు ఆఖరికి రెండు మూడు నెలలు గడిచే సరికి కళ్యాణి కేవలం ఆపరేషన్స్ చేయ డం, పేషంట్లని పరీక్షించడం చేయడం మాత్రం చేసేది కళ్యాణి ఎగ్జామ్ చేసి నోట్స్ చెపుతూంటే రాసుకుని ట్రీట్ మెంట్ విషయం అంతా తనే చూసుకునే వాడు

ఇదివరకు ఇళ్ళకి వెళ్లే టైము లేక కొన్ని కేసులు వదిలేసేది కళ్యాణి టైము లేక ఒక్కర్తీ చూసుకోలేక కొన్ని ఆప రేషన్స్ టేకప్ చేసేది కాదు, రామకృష్ణ వచ్చాక సగం పనులు అతను చూసు కోవడంతో మరిన్ని ఆపరేషన్స్ చేయ డానికి వీలయి ఆ రెండు నెలలలోనే ఆమె రాబడి ఇంకా బాగా పెరిగింది అతని సమర్థత అతని నిజాయితీ అతని కార్య దక్షత అన్నీ కళ్యాణికి ఎంతో నచ్చాయి రామకృష్ణని చూస్తుంటే తన స్వంత కొడుకు పెద్దయ్యాక తన దగ్గిర అప్రెం టీస్‌గా చేస్తున్నట్టనిపించేది అతని వినయ విధేయతలకు ముచ్చట వేసేది అతనికి రోగుల తాలుకు రోగం, ట్రీట్‌మెంటు తెల్సినా కళ్యాణి చెప్పేవరకు నోరు విప్పే వాడు కాదు కళ్యాణి చెప్పింది విని 'ఎస్ మేడమ్' అనేవాడు అతనికి అన్నీ తెలిసినా తనని సీనియర్ డాక్టరుగా గౌరవిస్తూ, తన దగ్గిర పని చేస్తున్నందుకు చూపే భక్తి ప్రపత్తులు కళ్యాణికి చాలా నచ్చేవి చాలా వృద్ధిలోకి వస్తాడు మంచి డాక్టరు అవ తాడు ఒక నాటికి స్వంతంగా ప్రాక్టీసు పెట్టుకోగలిగే తాహతుంటే చాలా బాగా రాణిస్తాడు డబ్బుండి ఏ విదేశాలో వెళి చదువుతే ఎంతో బ్రిలియంట్ డాక్టరుగా రాణించే వాడు అనుకునేది కళ్యాణి రెండు నెలల తర్వాత అతనివల్ల రాబడి పెరగడం చూసి అతని జీతం మూడువందలు చేసింది కళ్యాణి రామకృష్ణ ఎంతో మొహమాట పడ్తూ వద్దనడం చూసి కళ్యాణి బలవంత పెడుతూ చేతిలో పెట్టింది 'ఏమిటి రామకృష్ణా, ఇంత బిడియం ఇంత మొహ మాటం అయితే ఎలా బ్రతుకుతావు కాస్త గడుసుతనం నేర్చుకోవాలి నువ్వు' అని మందలించింది

ఇంట్లో అతని మొహమాటం బిడియం సుజాతకి పెద్దసమస్యగా తయారయ్యాయి అతను ఏది కావాల్సినా నోరు తెరిచి అడిగే వాడు కాడు ఆఖరికి మంచి నీళ్లు కావల్సి వచ్చినా ఎంతో మొహమాటంగా సిగ్గు పడుతూ తప్పుపని చేస్తున్నట్టు అడిగేవాడు, అతనికి కాఫీ టిఫిను సుజాత వేళ వేళలు గుర్తుంచుకుని పెట్టాల్సిందే కాని అతను అడిగేవాడు కాడు

ఉదయం లేస్తూనే సుజాత కళ్యాణికి కాఫీ తీసికెడుతూ నౌకరు కుర్రాడితో రామకృష్ణకో కప్పు పంపేది అతని గది లోకి అతను ఏడు గంటలకల్లా స్నానం అదిచేసి రెడీ అయి ఆస్పత్రికి వెళ్లబోయే ముందు డైనింగ్ రూమ్‌లోకివచ్చి టేబిల్ ముందు కూర్చునేవాడు అతను రావడం చూసి సుజాత టిఫిను తీసుకొచ్చిపెట్టేది

మొదటిరోజు టిఫినుగదికి పంపితే రామకృష్ణ చాలా మొహమాటపడ్తూ తనకి అలా అన్నీ అందీయవద్దని తనేవచ్చి తింటానన్నాడు సరే ననుకుంది సుజాత భోజనానికి, టిఫినుకి డైనింగ్ టేబిల్‌దగ్గర కూర్చున్న అతన్ని ఏదన్నా పని హడావిడిలో సుజాత చూడకపోతే ఎన్ని నిమిషాలయినా అలాగే కూర్చునేవాడు ఏ పేపరో తిరగేస్తూ, "అరే పిలవకపోయారా, చూడలేదు," అనేది సుజాత నొచ్చుకుంటూ "పరవాలేదు పనిలోవున్నారని పిలవలేదు" అనేవాడు తలవంచుకుని ఆడపిల్లలా అతను సుజాతతో మాట్లాడడానికే సిగ్గుపడిపోయేవాడు సుజాత అడిగిన వాటికి అంటీ ముట్టనట్టు సమాధానాలుచెప్పి గబగబ ఆ టిఫిను తినేసి వెళ్ళిపోయేవాడు ఇంత మొహమాటస్థుడు ఎలా బ్రతుకుతాడో అనిపించేది సుజాతకి మధ్యాహ్నం కళ్యాణితోపాటు కారులో ఇంటికి రమ్మంటే "అబ్బేబ్బె పరవాలేదు నడిచి వస్తాను అన్న రామకృష్ణని కళ్యాణి ఓ విధంగా బలవంతంగా కారులోకి ఎక్కించింది "కారు ఇంటికి ఖాళీగా వస్తూంటే ఎండలో నడిచి వస్తానంటావు ఇదేమిటోయ్ ఇంత సత్తెకాలం మనిషివి ' అంది అలాగే మధ్యాహ్నం కళ్యాణితో సహాడైనింగ్ టేబుల్‌దగ్గిర కూర్చుని భోంచెయ్యడానికి ఇబ్బంది పడ్తున్న అతన్ని కళ్యాణి మందలించింది "చూడు రామకృష్ణా వినయం గౌరవం చూపడం మంచిదేకానీ మరీ బొత్తిగా ఇంతలా బానిసత్యం అనిపించకూడదు నీవూ ఒక డాక్టరివి అన్న విషయం మరిచిపోయి ఏదో మరీ నా క్రింద నౌకరులా ప్రవర్తించకు నా దగ్గిర పనిచేసినంత మాత్రాన నా సరసన కూర్చుని భోంచెయ్యకూడదని ఏం రూలులేదు నర్సింగ్ హోములో వున్నంత సేపే నా అసిస్టెంట్‌వి రాకూర్చో రోజూ వుండేదానికి మొహమాటపడితే ఎలా' సుజాత కూర్చోడంలేదూ నాతో అలాగే నీవునూ సుజాతా ముగ్గురికీ వడ్డించు' అంది కళ్యాణి మెత్తగా అతన్ని మందలించి

అతని మొహమాటం బిడియం పోగొట్టడానికి అతనికేం కావాలో అడిగేపాటి చనువు, ధైర్యం అతనికి వచ్చేట్టు చెయ్యడానికి సుజాతకి కళ్యాణికి మూడునెలలు పట్టింది

ఓ రోజు ఉదయం కళ్యాణి ఎవరినో బ్రెక్‌ఫాస్ట్‌కి పిలచింది వంటింట్లో ఊపిరి ఆడని పనిలో మునిగిన సుజాత అతన్ని చూడలేదు ఆ హడావిడిలో అతను టిఫినుకి వచ్చివుంటాడన్న సంగతీ గుర్తు రాలేదు రామకృష్ణ ఓ పావుగంట ఎదురు చూపి మరో పావుగంట అక్కడ తచ్చాడి ఆఖరికి టిఫిను అడగకుండా తినకుండానే ఆస్పత్రికి వెళ్ళిపోయాడు

తరువాత ఆ సంగతి గుర్తించి సుజాత ఎంతో నొచ్చుకుంది కళ్యాణి టిఫిను తింటున్నప్పుడు ఆ సంగతి బాధగా చెప్పింది "ఇదెక్కడివాడు, ఇంత మొహమాటం అయితే ఎలా ఇతనితో పోనీ ఒక్కపూట టిఫిన్ తినకపోతే మరేం

కొంప మునగదు నీవెంతకని అన్నీ చూసుకుంటావు!'' కళ్యాణి కాస్త కోపంగా అంది కాని సుజాత మొహంలో ఆవేదన, బాధ చూసి "సరే, నే వెళ్ళి అతన్ని పంపిస్తాను" అంది

కళ్యాణి పంపించాక ఇంటికి వచ్చిన రామకృష్ణని చూసి "అంత చిన్న అపరాధానికి ఇంత పెద్దశిక్ష వెయ్యాలా ' అంది నిష్ఠూరంగా సుజాత

"అదేమిటి నేను నేను ఏం చేశాను ' అన్నాడు తెల్లబోతూ గాభరాగా చూస్తూ


"ఏం చెయ్యలేదు అదే నేనూ అంటున్నాను పని హడావిడిలో వుండి మరిచిపోతే పిలవలేరా దానికోసం టిఫిన్ మానేసి వెళ్ళిపోవాలా? ఇలా ఆకలితో ఏ రెండు గంటలవరకో వుండి ఎవరిని సాధిద్దామనుకున్నారు సుజాతకి ఆ రోజు పనితో చాలా అలసటగా వుంది దానికి తోడు రామకృష్ణ చర్య ఆమెకి కష్టం కలిగించింది ఆ బాధలో కాస్త కఠినంగా నిష్ఠూరంగానే అంది

రామకృష్ణ మొహం ఎర్రనయింది "సారీ ఎక్స్క్యూజ్ మీ నేను టిఫిను తినని పూటలు చాలా వుండేవి ఇదివరకు ఇప్పుడు ఒకపూట తినకపోతే ఏం ఫరవా లేదు అన్న ఉద్దేశంతో మీరు అవతల బిజీగా వున్నారని వెళ్ళిపోయాను '' అన్నాడ

ఆ గొంతు ఆ మాటలు వినేసరికి సుజాత కరిగిపోయింది "చూడండి నేను ఇంట్లో అందరికి ఎవరికి కావల్సినవి వారికి వేళవేళలా చూసుకుంటూ వంట అదీకూడా చేసుకోవాలి అలాంటప్పుడు ఓ పూట పనితొందరలో మరిచిపోవచ్చు మరి మీరు అడగకపోతే, ఎన్నని గుర్తువుంటాయినాకు మీరిలా తినకుండా ఆకలితో వెళ్ళిపోతే నాకు సంతోషంగా వుంటుందా! ఇందాకటి నించి ఏదో తప్పు చేసినట్టు బాధపడుతున్నాను

"సారీ ఇక ముందు ఇలాంటి ఇబ్బంది మీకు కలిగించను క్షమించండి నాదే పొరపాటు'' అన్నాడు రామకృష్ణ సుజాత మొహంలో బాధని వింతగా చూస్తూ

ఆ రోజునించి కాస్త మొహమాటాన్ని వెనక్కినెట్టి సుజాతని ఏది కావల్సినా అడగడం నేర్చుకున్నాడు రామకృష్ణ వంటింటి గుమ్మందగ్గిర నిలబడి 'టిఫిన్ ఇస్తారా కాఫీ ఇస్తారా అంటుండే రామకృష్ణని చూస్తే నవ్వువచ్చేది సుజాతకి ఆ గుమ్మం దగ్గిర ఎవరో గిరిగీసి లోపలికి రావడానికి వీలులేదనట్టు ఓ అడుగు ముందుకు వెయ్యకుండా నిలబడే అతన్ని చూస్తే తమాషా అనిపించేది సుజాతకి వయసులోవున్న ఓ అమ్మాయి ఇంట్లో తిరుగుతూంటే ఆమెపట్ల ఏ మాత్రం ఆసక్తి చూపకుండా బుద్ధిమంతుడిలా తలవంచుకు తిరిగే అతని మంచితనాన్ని మెచ్చుకోవాలో, బుద్ధావతారం అని జాలిపడాలో తేల్చుకోలేక పోయింది సుజాత మొత్తంమీద రామకృష్ణ అంటే మాత్రం చూసిన ముందు రోజునించి సదభిప్రాయంతో పాటు రోజు రోజుకి మరేదో ఆకర్షణకూడా పెరగసాగింది సుజాతలో (సశేషం)



పాటికలు

చతుర్వేదుల సీతారామయ్య



డాక్టరు మహేంద్ర లేబరేటరీ ఆఫీసు రూంలో కూర్చొని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. టేబుల్ మీద ఎదురుగా వున్న చార్టుల్ని దీర్ఘంగా పరిశీలిస్తున్నాడు. రోదశి శాస్త్రజ్ఞానానికి సంబంధించిన చార్టులు అవన్నీ. సైక్లాబ్‌కు సంబంధించిన పూర్తిడేటా ఎదురుగా వుంది.

"మానవ నివాసయోగ్యంకాని ఈ చంద్రమండలంలోకి వెళ్ళి వీళ్ల ఏంచేసినట్టూ? రాళ్ళూ రప్పలూ పోగుచేసుకొని వచ్చి పరిశోధనలు జరిపి ఏవో వెలగబెడుతున్నాం అంటున్నారు! వీళ్ళు చెప్పేదంతా నిజమేనా? దొంగమాటలు చెప్పి ఏదో భాగోతం ఆడుతున్నారు. మానవాభ్యుదయంకోసం చేస్తున్న పనులేం కావు! ఈ సైక్లాబ్ ఉద్దేశం ఏమిటి?

ఏం చేస్తున్నా సమయం చూసి ఒకళ్ళ మీద ఒకళ్లుచావుదెబ్బ తీయడానికి చూస్తూన్నారులా వుంది! అణుశక్తిని బంధించి అదుపులోకి తీసుకొని కొన్ని సంవత్సరాలు అయింది. ఇంతవరకు దానివల్ల మానవుడికి కలిగిన సౌకర్యం ఏమీ లేదు. ఆ దృష్టితో చెప్పుకోదగ్గ ప్రయత్నాలు ఏమీ జరగలేదు. ఇంతవరకు అణుశక్తితో కార్గొవెసల్సుగాని, పాసింజర్ వెసల్సుగాని నడిపించినట్లు ఆధారాలు లేవు. జలాంతర్గాముల్ని, యుద్ధనౌకల్ని మాత్రం అణుశక్తితో నడిపిస్తున్నారు. ఏడవ నౌకాదళానికి చెందిన 'ఎంటర్‌ప్రైజ్' ఉపయోగం ఏమిటి? చీకటి నౌకాదళంలో వున్నవన్నీ జలాంతర్గాములే అయినప్పుడు వాటి ఉపయోగం ఏమిటో తెలుస్తూనే వుంది. ఏడవ నౌకాదళం, చీకటి నౌకాదళాన్నుంచి ప్రపంచాన్ని కాపాడుతుందిట. ఒకళ్ళు హామీ ఇస్తున్నారు! చీకటి నౌకాదళం, ఏడవనౌకాదళాన్నుంచి ప్రపంచాన్ని ఉద్ధరిస్తుందని మరొకళ్ళు ఛాలెంజి చేస్తున్నారు! వీళ్ళిద్దరికి ఎప్పుడు బెడుస్తుందో అప్పుడే మూడుతుంది అందరికీ!!

రోదశిలో అణుశక్తి బాంబులను ఒకళ్ళు ప్రదక్షిణ చేయిస్తుంటే, చంద్రమండలంలోకి వెళ్ళి అక్కడ దాచేస్తున్నారు మరొకళ్ళు! డబ్బు ఇంట్లో దాచుకుంటే దొంగలు దోచేస్తారు. బాంకులో వుంచుకుంటే సురక్షితం! చంద్రమండలం సేవింగ్సు బాంకు ఒకళ్ళకు. రోదశి కరెంటు ఎక్కౌంటుగా పనిచేస్తోంది ఒకళ్ళకు! అవసరం వచ్చినప్పుడు అనుకున్న చోటప్రయోగించవచ్చు ఇబ్బంది లేకుండా.

తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే, దూడ మేతకోసం అన్నట్టు, చంద్రమండలంలో ఏంచేస్తున్నారంటే, భూగోళంమీద చోటు చాలడంలేదు కాబట్టి, కొంతమందిని అక్కడికి రవాణా చేయడానికి వీలౌతుందేమో చూస్తున్నాం అంటున్నారు! ఏదేనా ఎదురు జవాబు చెబితే 'సూపర్ పవర్స్' అంటూ దబాయిస్తున్నారు. యీ భూగోళం మీద మానవజాతికి భవిష్యత్తులో శాంతిభద్రతలు మాత్రం వుండబోవు! దీన్ని ప్రతిఘటించి తీరాలి! ఏమైనాసరే!'' డాక్టరు మహేంద్ర బుర్ర వేడెక్కిపోతోంది ఆలోచిస్తూంటే.

రసాయనిక శాస్త్రంలో, అణుశాస్త్రంలో డాక్టరేట్ బిరుదులు పొంది, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన డాక్టరు మహేంద్ర ఆలోచనలు అంచనాలు సత్యదూరం కాకపోవచ్చు!

పురాణకాలంలో మహాఋషులు, పతివ్రతలు శాపం యిస్తే లోకాలే భగ్గున మండిపోయేవిట! డాక్టరు మహేంద్ర తన శాస్త్ర పరిజ్ఞానంతో అల్లాంటి చిన్నసైజు ఎఫెక్టు తీసుకురాగల సమర్థుడు. మహాఋషుల తపశ్శక్తి, పతివ్రతల పరువు లాంటిదే ఆయన సైంటిఫిక్ పరిజ్ఞానం! ఓ విధంగా ఆయనకూడ ఓ మహర్షి అని

చెప్పవచ్చు. జీవితం అంతా పరిశోధనల తోనే త్యాగం చేశాడు. పెళ్ళి చేసుకో లేదు. మానవాభ్యుదయం అన్నా, నైతిక విలువలన్నా అమిత గౌరవం గల మనిషి. ఈయన అసలు ఫిలాసఫర్ సైంటిస్టు అనే చెప్పాలి.

మానవ అభ్యుదయానికి కారకులైన గెలీలియో, న్యూటన్, రైట్ సోదరులు, ఫారడె, డార్విన్ మొదలైన శాస్త్రజ్ఞులజీవిత గాధల్ని క్షుణ్ణంగా చదివాడు. బెర్ట్రాండ్ రసెల్‌లాంటి వేదాంతులంటే అపరిమిత మైన గౌరవం ఈయనకు.

'డాక్టర్! మీరు వివాహం ఎందుకు చేసుకోలేదు?' అని ఎవరైనా ప్రశ్నిస్తే దానికి ఆయన సమాధానం చాలాక్లుప్తంగా వుండేది. 'తీరికలేక!' లేదా 'ఆ వ్యవధిని వృధాచేయడం దేనికి?' అంటాడు చిరు నవ్వుతో. సృష్టికి మూలం స్త్రీ అని పురా ణాలు చెబితే చెప్పవచ్చు. ఈయన దృష్టిలో ఆమె మానవ పురోభివృద్ధికి తీరని అవరోధం! తాను వివాహం చేసు కొని వుంటే ఇంత గొప్ప శాస్త్రజ్ఞుణ్ణయ్యే వాడ్ని కాదని ఆయన సమాధానం!

* * *

కారు పోర్టికోలోకి వచ్చి ఆగింది. డ్రైవర్ దిగి వచ్చి డోర్ తెరిచి పక్కగా నిలుచున్నాడు. డాక్టరు మహేంద్ర కారు లోంచి దిగి, సరాసరి ఇంట్లోకి వెళ్ళి కూల బడ్డాడు. మెడలో టై వదులు చేసుకొని రెండు కాళ్ళూ ఎదురుగా వున్న టేబుల్ మీద వుంచాడు. ఓ నౌకరు వచ్చి కాళ్ళకు వున్న షూ, సాక్సు విప్పాడు. మరో నౌకరు ట్రేలో మంచినీళ్ళ గ్లాసు తీసుకొని వచ్చి ఎదురుగా వుంచి వెళ్ళిపోయాడు. అలసటగా కళ్ళు మూసి సోఫాలో జారగిల పడ్డాడు మహేంద్ర.

"మానవజాతి మనుగడలో ప్రకృతి ఎన్నో అవకాశాలు కలిపించి సహకరి స్తున్నది. శాస్త్రజ్ఞులు ప్రకృతి రహస్యా లనుఛేధించి కనిపెట్టిన పరిశోధనా ఫలి తాలు విధ్వంసానికి దారి తీస్తున్నాయి.మాన వుడు వాటిని సద్వినియోగం చేసుకోడానికి బదులు, దుర్వినియోగం చేసి సర్వ నాశనా నికి కారణం అవుతున్నాడు. భగవానుడు సృష్టించిన ప్రాణికోటినంతా నశింప చేయ బోతున్నాడు. మానవుడిలో నైతిక విలు వలు శిధిలం అవుతున్నాయి. అవినీతి, అక్రమం, కపటం, స్వార్థం వ్యక్తిగత ప్రమాణాలనుంచి అంతర్జాతీయ ప్రమా ణాలదాకా పాకి, మానవాభ్యుదయాన్ని అరికడుతున్నాయి. మానవుడు, మాన వుడుగా బ్రతికే కాలం అంతరించబో తున్నది. మానవజాతి మనుగడ ఇంక సాగదు. నైతికంగా జీవించే హక్కును పోగొట్టుకున్న మానవుడు, భౌతికంగా బ్రతికే హక్కును అసలే పోగొట్టు కున్నాడు!.. ఈ కలుషిత మానవ జాతిని అంతమొందించి తీరాలి! వేరే త్రోవలేదు!!" తుది నిర్ణయానికి వచ్చాడు

డాక్టర్ మహేంద్ర.

డాక్టర్ మహేంద్ర ఉన్నట్లుండి తన పదవికి రాజీనామా చేశాడు. రాజీనామా పత్రాన్ని ప్రభుత్వానికి అందచేసి, అందుకు కారణాలు టూకీగా వివరించి, తన ఉనికిని గురించి తెలుసుకోడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించాడు ప్రభుత్వాన్ని.

"మానవజాతి నైతికంగా బ్రతికే హక్కును కోల్పోయింది. అందువల్ల భౌతికంగా జీవించే హక్కులేదు!! ఆ హక్కును ఉపసంహరించడం నా తక్షణ కర్తవ్యం అని నమ్మాను. అందుకు నా మేధాశక్తిమీద, శాస్త్ర పరిజ్ఞానం మీద నమ్మకం ఉంది!!.. " డాక్టర్ మహేంద్ర రాజీనామా పత్రంలోని సారాంశాన్ని అర్థం చేసుకున్న ప్రభుత్వం హడలిపోయింది! అతని ఉనికిని కనిపెట్టి గౌరవ ప్రతిష్ట లకు భంగం లేకుండా, నిర్బంధంలోకి తీసుకోవలసిందిగా ఇంటెలిజెన్సు ఏజన్సీకి ఆదేశం జారీ చేసింది ప్రభుత్వం. తప్పని సరి అవుతే, ఆయన్ని తుదముట్టించవల సిందిగా ఆజ్ఞాపించిందికూడా మర్నాడు వార్తా పత్రికలన్నీ బేనర్ హెడ్‌లైన్సుతో మొదటి పేజీలో ప్రకటించాయి


'డాక్టర్ మహేంద్ర క్విట్స్! మాన్ కైండ్ ఫేసెస్ జామ్!'

'డేంజరస్ న్యూక్లియర్ సైంటిస్ట్ ఎట్ లార్జ్! నెయిబరింగ్ స్టేట్స్ ఎల ర్టెడ్!'

'డాక్టర్ మహేంద్ర వాంటెడ్ డెడ్ ఆర్ ఎలైవ్! గవర్నమెంట్ ఆర్డర్ హిజ్ ఎరెస్ట్!!"

"డాక్టర్ మహేంద్ర రన్స్ ఎమక్! త్రెటెన్స్ టు డిస్ట్రాయి మాన్‌కైండ్! ఇంటెలిజన్స్ ఏజన్సీస్ ఆన్ ది మూవ్!!"

మహేంద్రని గురించిన వార్తా ప్రసారాలు గంటకోసారి రేడియో కేంద్రాలన్నీ ప్రసారం చేస్తున్నాయి. ఆరు రోజులు గడిచాయి. డాక్టర్ మహేంద్ర ఉనికిని కనిపెట్టలేక పోయింది ప్రభుత్వం. అణు శక్తి పరిశోధనా కేంద్రంలో పనిచేసే మిగతా శాస్త్రజ్ఞులందర్ని ఇంటరాగేట్ చేశారు. ఏ విధమైనటువంటి ఆచూకి దొరకలేదు. ఇంటిలిజన్సు శాఖ అసమర్ధ తను గురించి వ్యాఖ్యానించాయి పత్రిక లన్నీ. ప్రపంచ ప్రభుత్వాలన్నీ తల్లడిల్లి పోతున్నాయి. ప్రభుత్వం తీవ్రమైన విమర్శ లకు గురిఅయింది. డాక్టరు మహేంద్ర మాన సికప్రవృత్తి ఒక్కరోజులో మారించికాదు. ఎంతో కాలంనుంచి ఆయన మనస్సులో ఇల్లాంటి ఆలోచనలు ఉండితీరాలి! అందుకు కారణాలు ముందుగా తెలుసుకోలేకపోయి నందుకు ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తు న్నాయి పత్రికలు. ప్రభుత్వం రాజీనామా చేయడానికి సిద్ధంగా వుంది అందుకు ప్రజలు ఒప్పుకోలేదు దేవాలయాలు, మసీదులు, చర్చిలు ప్రజలతో నిండిపోయాయి చావు ఏ రూపంలో రానున్నదో, ఏ క్షణంలో రానుందో ఊహించలేకుండా ఉన్నార ప్రజలు. ప్రార్ధనలు, పూజలు, యజ్ఞాలు



యాగాలు ఆగకుండా కొనసాగుతున్నాయి. హాస్పిటల్లో రోగులు వైద్య సహాయాన్ని నిరాకరిస్తున్నారు! జైళ్లల్లో ఉన్న నేరస్తులందర్ని విడుదల చేశారు. సరాసరి దగ్గిరలో ఉన్న దేవాలయాలకీ, మసీదులకీ, చర్చిలకీ వెళ్ళి ప్రార్థనలు జరపడం మొదలు పెట్టారు. సాయుధ రక్షణతో కాని బయటికి రాని ప్రభుత్వ అధికారులు కాలినడకన బయలు దేరారు. వాణిజ్య సంస్థలు, బ్యాంకులు ఇనప్పెట్టలకు తాళాలు లేకుండా వదలివేయబడ్డాయి. నిత్య జీవన కార్య కలాపాలన్ని ఎక్కడివక్కడ ఆగిపోయాయి ఇంత సంచలనం రావడానికి కారణం, డాక్టరు మహేంద్ర ఇంతకు ముందు సాధించిన శాస్త్ర పరిజ్ఞాన ఫలితాల వల్ల నే! బొగ్గు, పెట్రోలు లేకుండా అణుశక్తితో రైళ్లు, విమానాలు, కార్లు, స్కూటర్లు నడిచేలా చేశాడు. వందమైళ్ల లోపు ప్రయాణానికి టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నారు ప్రజలు! రోజులతరబడి కిందికి దిగకుండా ఎగురుతున్నాయి విమానాలు. కిందికి దిగకుండా విమానాల్లోనే హనీమూన్ ట్రిప్పులుకొడుతున్నారు నూతన దంపతులు! . ఇవన్నీ, డాక్టర్ మహేంద్ర అణుశక్తి పరిశోధనాఫలితాలు సాధించిపెట్టి ఇచ్చిన సౌకర్యాలే! ... ప్రాణికోటి నిర్మూలనకు కంకణం కట్టుకున్నానని చెప్పి మాయమైనాడం టే, ప్రపంచం అట్టుడికినట్టు ఉడక్క ఏం చేస్తుంది?—మానవజాతి అంత్యదశలోకి వచ్చింది. ఏ క్షణమో తెలుస్తే బాగుండును! ఏ రూపంలో వస్తుందో తెలుస్తే కొంత

ప్రికాషన్స్ తీసుకోవచ్చు! చావకుండా ఉండడానికికాదు!బాధలేకుండా చావడానికి!! భూగోళాన్ని బ్రద్దలు చెయ్యదలిచాడా మహేంద్ర? సముద్రాలన్ని పొంగేలా చెయ్యబోతున్నాడా? తుఫాన్లు రాబోతున్నాయా? వాతావరణాన్ని విషతుల్యం చేయబోతున్నాడా? సూర్యగోళాన్ని చల్లార్పగలిగాడా? మరైతే తనూ చస్తాడుగా? ఎందుకు చేస్తున్నట్లు? ఏమో! ఆ దేవుడికే తెలియాలి!

* * *

ఓ మారుమూల కీకారణ్యంలోంచి ఆ నాడు అర్ధరాత్రి ఓ ఫ్లాష్‌లైట్ లాంటిది వెలిగి ఆరిపోయింది. వెంటనే ఏ దిక్కునుంచి వచ్చిందో లొకేషన్ ట్రాక్ చేసింది ఇంటెలిజన్స్ ఏజన్సీ! తెల్లవారేసరికల్లా హెలికాప్టర్లు ఆ నిర్ణీత స్థలంమీద కైవారాలు తిరిగాయి. దిగడానికి వీలు కాలేదు హెలికాప్టర్స్‌కు. సాయుధ ఏజంట్లను పారాచూట్లద్వారా దింపారు. మరో అరగంటలో ఏజంట్లు ఓ గుహ ముఖద్వారం దగ్గిరికి చేరారు. మెషీన్‌గన్లు, రివాల్వర్లు చేతుల్లో రెడీగా వుంచుకొని గుహలోకి ప్రవేశించారు. కొంతదూరం వెళ్ళాక ఒక ద్వారంలాంటిది కనిపించింది. తలుపుమీద మెల్లిగా తట్టాడు చీఫ్ ఏజంటు చేతిలో రివాల్వర్ రెడీగా వుంచుకొని.

"కమిన్." లోపల్నుంచి జవాబు! ఏజంట్లు ముఖాముఖాలు చూసుకున్నారు. తలుపు నెట్టి లోపలికి ప్రవేశించారు. డాక్టర్ మహేంద్ర ఊగుతూన్న కుర్చీలో తాపీగా కూర్చొనివున్నాడు చిరునవ్వుతో. అదొక అండర్‌గ్రౌండ్ లేబొరేటరీ!!

"మీరు నా కోసం వస్తారని తెలుసు! మిమ్మల్ని ఆహ్వానించేందుకే రాత్రి ఫ్లాష్‌లైట్ ప్రసారం చేశాను. నేను నిరాయుధుడ్ని. మీ ఆయుధాలు సురక్షితంగా ముడిచివెయ్యండి! వాటికి పని కలిపించే ఉద్దేశం లేదు!" అన్నాడు డాక్టర్ మహేంద్ర.

"ఆల్‌రైట్ డాక్టర్! యుఆర్ అండర్ అరెస్టు!" అన్నాడు చీఫ్ ఏజంటు నమ్రతగా.

"సన్మానించడానికి వచ్చారనుకోలేదు .. పదండి ఐతే!" అంటూ కుర్చీపక్కనె

ఉన్న ఓ లివర్ తిప్పాడు. వెంటనే 'ఢాం' అంటూ డైనమైట్ పేలి. లేబరేటరీలో అమర్చబడి ఉన్న పరికరాలన్నీ ధ్వంసం ఐనాయి. క్షణంలో మళ్లీ ఏజంట్ల చేతుల్లోకి రివాల్వర్లు రెడీగా వచ్చాయి! .... అది చూపి నవ్వుతూ అన్నాడు మహేంద్ర.

"టేకిట్ ఈజీ! ఈ మాత్రం దానికే అంత గాభరాపడితే ఎట్లా? .... పదండి పోదాం! ఇక్కడ నా కింకేం పనిలేదు."

డాక్టర్ మహేంద్రని పెద్ద బందోబస్తుతో నిర్బంధంలో ఉంచారు. గంటకోసారి ప్రముఖ వైద్యశాస్త్ర నిపుణులు, మనస్తత్వ శాస్త్రవేత్తలు ఆయన్ని పరీక్షిస్తున్నారు. భౌతికంగా, మానసికంగా ఆయనలో ఎల్లాంటి లోపమూ లేనట్లు సర్టిఫై చేశారు.

అంతర్జాతీయ న్యాయవేత్తలు, విజ్ఞాన శాస్త్రవేత్తలు, ప్రముఖ రాజకీయవేత్తలు, మతశాస్త్రవేత్తలు, వేదాంతులు సమావేశం అయినారు. డాక్టర్ మహేంద్రని ఇంటర్వ్యూచేస్తున్నారు. తర్వాత న్యాయస్థానంలో విచారించి శిక్షించే వుద్దేశంతో. వందల సంఖ్యలో అంతర్జాతీయ పత్రికా విలేఖర్లు, కెమెరామెన్లు హాజరైనారు. రేడియో ఏజన్సీలన్నీ టెలివిజన్ నెట్‌వర్క్‌తో డాక్టర్ మహేంద్ర ఇంటర్వ్యూని కవర్ చేస్తున్నాయి. రేడియో ఏజన్సీలు కార్యక్రమాన్ని రిలేచేస్తున్నాయి.

"మానవజాతి భవిష్యత్తులో ఏముంది? ఎంత వ్యవధిలో ముగించనున్నది? లేక



'అందరూ దొంగలే' చిత్రంలో
శోభన్‌బాబు, లక్ష్మి

రక్షించబడే అవకాశాలేమన్నా వున్నాయా?" ఈ ప్రశ్నల సమాధానం కోసం రేడియోల దగ్గిరా, టెలివిజన్‌సెట్ల దగ్గిరా జనం కిక్కిరిసి పోతున్నారు. ప్రాణాలు అరచేతిలో వుంచుకొని ప్రొసీడింగ్స్ వింటున్నారు, చూస్తున్నారు.

"డాక్టర్ మహేంద్ర! మీరు మానవజాతిని నిర్మూలంచేస్తానని ప్రకటించారు! నిజమేనా?" ఓ ప్రముఖ న్యాయవాది ప్రశ్న.

"ముమ్మాటికి నిజమే!"

"కారణాలు వివరించగలరా?"

"ఆ బాధ్యత నాకు లేదు. అవసరం అంతకన్నా లేదు. వివరించ దల్చుకుం దేమిటో ఆరురోజుల క్రిందటే వివరిం చాను'. మహేంద్ర సమాధానం.

"మీ కార్యక్రమం కొనసాగకుండా చేసే అవకాశాలు ఇప్పుడు ఈ ప్రపంచా నికి ఉన్నాయి. ఆ విషయం గ్రహిం చారా?"

"లేవనిమాత్రం నాకు బాగా తెలుసు!" అన్నాడు మహేంద్ర.

"సరే అయితే' మిమ్మల్ని ప్రాణా లతో ఉండే అవకాశం లేకుండా చేస్తే?

"ఆ పని మీకు చాతకాదు' మానవుడి బ్రతుకు కేవలం నా చేతుల్లో వుంది. ప్రస్తుతం నన్ను అంతమొందించే విధానం మీ చేతుల్లో లేదు!"

"మీరు ఇంత దారుణమైన నిర్ణయానికి ఎందుకు వచ్చారో చెప్పండి ప్రపంచాని కోసారి. కారణాలు తెలుసుకొని అయినా తృప్తిగా నశిస్తారు" ఓ ప్రముఖ వేదాంతి కోరాడు.

"నా నిర్ణయం దారుణమైంది ఏ మాత్రం కాదు. చాలా తీవ్రంగానూ, సహేతుకంగానూ ఆలోచించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నాను. మానవుడు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు హద్దులు దాటిపోయాయి. మానవత్వానికి వుండవలసిన హద్దులు దాటినప్పుడు మాన వుడు మానవుడుగా ఎందుకు బ్రతికి ఉండాలి? బ్రతికి ఉండటానికి ఏ ఒక్క మంచి కారణమూ మిగిలి వుండలేదు అందుకే మానవుడు అంతరించడం తప్పదు." .

"మీ నిర్ణయాన్ని మార్చుకునే అవకాశా లున్నాయా?"

"అవకాశాలే ఉంటే, ఈ నిర్ణయం తీసుకునే వాడ్నికాదు."

"మీరు ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న పుడు, మీ ఆశయాన్ని ఎల్లా నెరవేరు స్తారో చెప్పండి" ఓ రాజకీయ ప్రము ఖుని ప్రశ్న.

"నన్ను నిర్బంధంలోకి తీసుకుంది మీరుకాదు. నాకు నేనై పట్టుపడ్డాను కావాలని మానవజాతి నిర్మూలన జర గడం అనివార్యం ఇటీజ్ నా ఓన్లీ ఎ మాటర్ ఆఫ్ టైమ్'! నేను ఆ వ్యవధి ఎంతో నిర్ణయించలేదు." మరో రెండు నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. ఓ సెక్యూరిటి ఆఫీసర్ సౌంజ్ఞ చేశాడు ఓ మూలకు. ఓ ఎలక్ట్రిక్ స్విచ్ ఆపరేట్ చేయబడింది!

డాక్టరు మహేంద్ర వెర్రిగా నవ్వడం మొదలు పెట్టాడు. ఆయన కూర్చున్న స్టీలు కుర్చీకి, పైకి కనిపించకుండా పద కొండువేల వోల్టేజితో విద్యుత్ కనెక్షన్ ఇవ్వబడింది! అంత వోల్టేజి ప్రసారం అయినా మహేంద్ర చలించలేదు! చావడం అంతకన్న జరగలేదు!! డాక్టర్ మహేంద్ర, స్థంభించిపోయి చూస్తున్న అందర్ని ఓ సారి తేరిపార చూశాడు.

''అపకాశం ఉంటే ఆఖరి క్షణంవరకు మానవుడు ఏ విధంగానైనా బ్రతికి ఉండాలనే చూస్తాడు. అవినీతి, అధర్మం, అక్రమం ఏవీ అడ్డురావు! మీరు నన్ను చంపాలని చేసిన ప్రయత్నంకూడ అదే, దేవుడు, దైవం గురించి ఆలోచించేది ఏ దోవలేనప్పుడే!''

డాక్టరు మహేంద్ర మాటాడ్డం ఇంకా పూర్తి చేయలేదు. హఠాత్తుగా మరో మూలనుండి రెండు మెషీన్‌గన్లు ఆయని మీదికి నిప్పులు కక్కాయి. నిముషానికి ఏడు వందల సంఖ్యలో వచ్చి ఆయన్ని ఎదుర్కొన్నాయి గుళ్ళు! స్టీలు షీటుమీద గాజు గోలీలు తగిలి కింద పడిపోయినట్లు తుపాకి గుళ్ళు కిందపడసాగాయి. డాక్టరు మహేంద్ర కళ్ళు కోపంతో నిప్పులు కురిపిస్తున్నాయి. ప్రపంచ ప్రముఖులందరు గజగజ వణికిపోతున్నారు. 'నో, లిస్సెన్! యూ సెట్ ఆఫ్ ఇంటర్నేషనల్ రోగ్స్!! నన్ను చంపాలని మీరు చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయినాయిప్పుడు! ఇహ మిమ్మల్ని మీరు కాపాడుకోండి! నా ప్రయత్నం ఏదో చూపించి చేస్తాను!! ... ఇప్పుడే, ఇంకాసేపటికే చస్తామని తెలిసి కూడ మీ కుటిల మనస్థత్వాన్ని విడిచి పెట్టలేదు. న్యాయము, ధర్మము మీకు లేదు. నిరాయుధుడ్నిగా బందీ అయివున్న నన్ను దొంగచాటుగా హత్య చేయడానికి చూశారు—మానవజాతి మనుగడకు నేను కల్పించిన సౌకర్యాలకు ఇదేనా ప్రతిఫలం? వివాహం అయినా చేసుకోకుండా నా జీవితం అంతా శ్రమించి ప్రయోగాలతో, మానవాభ్యుదయం కోసం పాటుపడిన నా జీవితానికి మీరు ఇచ్చే పారితోషికం ఇదేనా? జాతి మత వైషమ్యాలు వదిలి పెట్టరు మీరు! సర్వ మానవ సమైక్యత అంటే మీకు నచ్చదు అందుకే ఫలితం అనుభవించండి. ఇదిగో చూడండి!''

కోటు జేబులోంచి ఓ చిన్న సీసా బయట తీశాడు మహేంద్ర.

''ఈ సీసాలో ద్రవపదార్థం రెండు ఔన్సులు. ఇది వాతావరణంలో కలిసిన పదిగంటల కాలంలో ఈ భూగోళం మీద, సముద్రాల అడుగున ఉన్న ప్రాణికోటి

★ ఒక భర్త అర్ధరాత్రి డాక్టర్‌కు ఫోన్ చేశాడు తన భార్యకు సీరియస్‌గా వుందని, వెంటనే రమ్మని, డాక్టర్ రోగ లక్షణాలు అడిగి— తాత్కాలికంగా తగ్గే ఉపాయం చెప్పి, మర్నాడు వస్తానని, చివరన ఇలా అడిగాడు. ''ఎవరికైనా ఈ జబ్బు రెండోసారి రావటం నే నెక్కడా వినలేదే?'' అని.


''కానీ డాక్టర్! రెండో పెళ్ళాం ఉంటుందనికూడా వినలేదా మీరు.''

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3

నశిస్తుంది! చెట్టు చేమల పెరుగుదల స్థంభించిపోతుంది. ఈ పదార్థం వాతావరణాన్ని కలుషితం చేయడానికి ఆ వ్యవధి చాలు!! దీన్ని తయారు చెయ్యడానికే నా పదవికి రాజీనామా చేసి అంతర్ధానమైనాను. ఆ విధంగా మానవజాతి బ్రతికి ఉండటానికి ఆరు రోజులు వ్యవధిలో ఓ స్పోర్టింగ్ ఛాన్స్ ఇచ్చాను. ఈ పదార్థం తయారు చేసే ఫార్ములా నా నాలుక మీద ఉన్నది. ఎన్నో సంవత్సరాల క్రితమే ఈ ఫార్ములా తయారు చేయబడింది! ఇంతే కాదు! భూమిని రెండు ముక్కలుగా విడదీసే అణుశక్తి గల డివైస్ సిద్ధం చేసి ఉంచాను! టైమ్ రిలే డివైస్ అది! ఫ్యూజ్‌చేసి వుంచాను! ఇల్లాంటి డివైస్ తోనే చంద్రమండలాన్ని ముక్కలుగా ఎక్స్‌ప్లోడ్ చేసే అవకాశాలు నా దగ్గరున్నాయి. కాని మానవుడు ఏ విధంగా అయినా మారుతాడేమో అని ఎదురు చూశాను. ఫలితం కనిపించలేదు. శాస్త్ర పరిజ్ఞానం పెరిగినకొలది మానవుడిలో నైతిక విలువలు నశిస్తున్నాయి. ధర్మం, న్యాయం లేకుండా ప్రవర్తించి తోటి మానవుల్నే హింసిస్తాడు! స్వార్థం, అవినీతి అవధులు దాటుతున్నాయి. ఆదర్శాలు, ఆశయాలు అడుగంటిపోతున్నాయి. ఎన్ని కోణాల్లోంచి చూసినా బ్రతికి ఉండటానికి బెనిఫిట్ ఆఫ్ డౌట్' లేకుండా చేసుకున్నాడు, మానవుడు అంతరించడం అనివార్యం!'' గంభీరంగా చుట్టూ ఓసారి కలయచూశాడు డాక్టర్ మహేంద్ర.

అక్కడ చేరిన ప్రపంచ ప్రముఖులందరూ మోకాళ్లమీద నిలుచున్నారు. ఆఖరి ప్రార్థనలు కాబోలు, తలలు వంచి భగవానుడికి శ్రద్ధాంజలి సమర్పిస్తున్నారు. టెలివిజన్‌ద్వారా ఈ దృశ్యాన్ని చూస్తున్న ప్రపంచ ప్రజానీకం అదే పనిచేస్తోంది! పొత్తిళ్లలో ఉంచుకున్న పసిపాపలను కన్నీళ్ళతో హృదయాలకు హత్తుకుంటున్నారు ప్రపంచ మహిళలు. ఇదంతా ఏమిటో తెలుసుకొనే వయస్సులేని చిన్న పిల్లలు బిక్కముఖాలతో తమ తల్లి-తండ్రుల్ని చూస్తున్నారు. తాము ఎందుకు నశిస్తున్నారో తెలుసుకున్న ప్రజానీకం పశ్చాత్తాపంతో కుమిలిపోతోంది. ప్రపంచంలో ఎక్కడ చూసినా హా హా కారాలే! ప్రాణభిక్ష పెట్టమని దైవాన్ని ప్రార్థించే వాళ్లే!

"డాక్టర్! . మీ మీద జరిగిన హత్యా ప్రయత్నాలన్నీ మన్నించి కరుణించండి! బ్రతికి ఉండడానికి, విధిలేక మానవుడు చేసిన కుటిల ప్రయత్నాలు అవన్నీ! మానవుడి చావు బ్రతుకులు మీ చేతులో ఉన్నాయి ఇప్పుడు మానవుడ్ని శిక్షించడానికి, సృష్టించిన ఆ భగవానుడికే హక్కు ఉన్నది మానవుడు నైతికంగా బ్రతకడానికి హక్కు ఎల్లా పోగొట్టుకున్నాడో. ఆ మానవుడ్ని చంపడానికి నైతికంగా హక్కు మీకూ లేదు.... మిమ్మల్ని చివరిసారిగా ప్రార్థిస్తున్నాను డాక్టర్!'' ఓ



ప్రముఖ వేదాంతి ప్రాధేయపడ్డాడు.

"భగవంతుడు మానవుడ్ని ధర్మ చింతనతో బ్రతకమని చెప్పాడు. ఒకళ్ళ నొకళ్ళని నాశనం చేసుకోమని చెప్పలేదు. ..ఏ మత సారాశం తీసుకున్నా అదే అర్థం వస్తుంది మానవుడి పురోగ మనాన్ని ఆశిస్తూనే శాస్త్రజ్ఞుడు ప్రయో గాలు చేసి సత్ఫలితాలను అందిస్తాడు. శాస్త్రజ్ఞుడికి ఔదార్యం పుట్టుకతో వస్తుంది. ఔదార్యం లేనిదే శాస్త్రజ్ఞుడు కాలేడు. ఆ ఔదార్యంతోనే మానవుడి అభ్యుదయాన్ని కోరుతూంటాడు. శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన ఫలితాలను దుర్వినియోగం చేసి, అతనికి కళంకం ఆపాదిస్తున్నారు ఆ విధంగా శాస్త్రజ్ఞుడు నిందితు డౌతున్నాడు." అన్నాడు మహేంద్ర.

"ప్రాణికోటిని సృష్టించటం చాతకాని మీకు నాశనం చేయడానికి హక్కు ఎక్కడ్నుంచి వచ్చింది?" ఓ తర్కశాస్త్రవేత్త ప్రశ్నించాడు.

"అందుకే విచారిస్తున్నాను న్యాయ స్థానాలకు ఓ మనిషిని శిక్షించి ఉరితీసే హక్కు ఎట్లా వచ్చింది? అణ్వస్త్రాలను పేల్చి వాతావరణాన్ని కలుషితం చేసే హక్కు ఎవరిచ్చారు? "

"డాక్టర్! మానవుడికి ఓ అవకాశం ఇవ్వండి. పరివర్తనచెంది తన ప్రవర్తన మార్చుకోడానికి కొంత వ్యవధి ఇవ్వండి. అప్పటికీ మార్పు చెందకపోతే మీ నిర్ణ యాన్ని కొనసాగించండి. ప్రపంచం తర పున మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను డాక్టర్!"

"లాభం ఉండదు! మానవజాతి కుళ్ళి పోయింది. అవినీతితో కుళ్ళిన భాగాన్ని భూగర్భితం చెయ్యాలి. పోగా మిగిలిఉండే సన్మానవులు చాలా కొద్దిమంది! వారికి మనుగడ సాగదు. రాతి యుగంనాటి పరి

ణామాలు వచ్చి బ్రతకలేరు. కుళ్ళిన భాగంతోపాటు....!!"

"ఆ కొద్ది మానవులకోసం అయినా, మీ ప్రయత్నం విరమించుకోండి! ఈ విధంగా మానవుడు పతనం కావడానికి చాలా వ్యవధి పట్టింది! పునర్నిర్మాణం కావాలన్నా వ్యవధి కావాలి డాక్టర్! ప్రపంచ ప్రభుత్వాలన్నీ అందుకు పూర్తి బాధ్యతలు తీసుకుంటాయి."

"ఆ ప్రభుత్వాలని నడిపించే మానవుల్నే ముందుగా తుదముట్టించాలి! అర్హత ఉన్నా లేకపోయినా పదవుల కోసం వాళ్ళు చేసే అవినీతి పనులు, హత్యలు. అధికారంకోసం వాళ్ళ తినేగడ్డి ప్రజలను అధోగతికి తెచ్చింది." అన్నాడు మహేంద్ర.

"మీ సలహా ఏమిటో చెప్పండి! ప్రపంచదేశాలు పాటిస్తాయి శ్రద్ధా భక్తులతో."

"మానవుడు శాంతియుతంగా, ధర్మ చింతనతో బ్రతకడానికి ప్రయత్నించాలి. కపటవైఖరి మార్చుకోవాలి! ప్రపంచంలో అన్నిమూలలా ఆకలి దప్పులు లేకుండా ఆహారం సమానంగా పంపకం జరగాలి. అభ్యుదయం, ఆదర్శాలతో ఈ భూగోళం కళకళ్లాడాలి. అందుకు ఒకటే దోవ! ప్రపంచ ప్రతినిధులతో ఒకే ఒక ప్రపంచ ప్రభుత్వం ఏర్పడాలి!"

"ఆ ప్రభుత్వానికి ఆధిపత్యం వహిస్తారా మీరు డాక్టర్?"

"నేను సైంటిస్టుని! రాజ్యాంగం నడపడం నాపని కాదు. ప్రపంచంలో అసమాన ప్రజ్ఞాప్రతిభ ఉన్న రాజకీయ దురంధరులు ఎందరో ఉన్నారు. నిరాడంబరులై, నీతినియమాలు ఉల్లంఘించకుండా, మార్గదర్శకులుగా పాలించ గలిగే మహానాయకు లెందరో ఉన్నారు. అవినీతితో కూడిన కలుషిత రాజకీయ సుడిగుండాలలో పడిపోయి గ్రహణం పట్టి ఉన్నారు. తగిన విద్య, మానసిక వికాసంలేని అమాయక ప్రజలు వారిని గుర్తించలేక పోతున్నారు. కపట రాజకీయ వినాయకులు కుక్కగొడుగుల్లా పెరిగిపోయి స్వార్థ ప్రయోజనాలకోసం ప్రపంచాన్ని ఈ విధముగా తయారుచేశారు!" అన్నాడు మహేంద్ర.

'ప్రపంచ ప్రభుత్వ రాజ్యాంగాన్ని నడిపే సమర్థులు మీకు అండగా ఉండి సహకరిస్తే మీరు కేవలం 'ఫిగర్ హెడ్'గా అయినా ఉండి ప్రపంచ ప్రభుత్వాన్ని నడపాలని కోరుతున్నాం డాక్టర్!"

"నా జీవితం ఆఖరిక్షణం వరకు మానవాభ్యుదయాన్నే నేను కోరేది! సరే! మానవుడు మానవుడుగా బ్రతకడానికి ఇంక అవకాశం ఇవ్వడానికి అభ్యంతరం లేదు!" అన్నాడు డాక్టర్ మహేంద్ర.

"డాక్టర్! ఆ సైంరిలే డివైస్ సంగతి మర్చిపోతారేమో?"

"లేదు! మర్చిపోను!!" అన్నాడు మహేంద్ర చిరునవ్వుతో.

"మరి ఆ సీసాలో ద్రవపదార్థం మాట!?"

"దాన్ని న్యూట్రలైజ్ చేస్తాను."

"ఇంకేమైనా డివైసెస్ తయారుచేసి ఉంచారేమో. గుర్తుంచుకోండి డాక్టర్!"

మర్నాడు పత్రికలన్నీ పల్లని వార్తలను ప్రకటించాయి. డాక్టర్ మహేంద్రతో ఇంటర్వ్యూ జరిపి. మానవజాతిని రక్షించడానికి పాటుపడిన ప్రముఖులందర్నీ కొనియాడాయి పత్రికలన్నీ.

"మాన్‌కైండ్ సేవ్డ్ ఫ్రంమ్ టోటల్ ఎన్హిలేషన్! మహేంద్ర సీస్ రీజన్స్!"

"వరల్డ్ గవర్నమెంట్ ఫాండ్ము: డాక్టర్ మహేంద్రలీడ్స్!"

"మాన్‌కైండ్ గెట్స్ ఫ్రెష్‌లీజ్ ఆఫ్ లైఫ్! సేవ్డ్ ఫ్రమ్ కెటాస్ట్రోఫ్!!'

"ఆల్ ఎఫర్ట్స్ ఫెయిల్డ్ టు ఎలిమినేట్ మహేంద్ర! వరల్డ్ సక్కుంబ్స్ టు హిజ్ డిమాండ్స్!"

* * *

సోఫాలో కళ్ళు మూసుకొని జేరగిలబడి కూర్చున్న డాక్టర్ మహేంద్ర ఉలిక్కిపడి కళ్లు తెరిచి చూశాడు! కాఫీకప్పు ట్రేలో ఉంచి నౌకరు ఎదురుగా వచ్చి నిలుచున్నాడు. కాఫీ కప్పు అందుకుంటూ తనలో తాను చిరునవ్వు నవ్వుకున్నాడు. కాఫీ చప్పరిస్తూ ఆలోచిస్తున్నాడు డాక్టర్ మహేంద్ర.

మానవజాతిని రెండౌన్సుల ద్రవపదార్థంతో నశింపచేసే రసాయినిక ఫార్ములా ఏమిటా అనో, లేక భూగోళాన్ని రెండు ముక్కలుగా విడదీయ గలిగే అణుశక్తి కైమరిలే డివైస్ ఏదైనా ఉంటుందా అనో, అయిఉండాలి ఆ ఆలోచన!!! ★

కబుర్లు

జలసాని ప్రసాదరావు

పెళ్ళిళ్ల సీజన్లో నవదంపతులకు ప్రెజెంట్ చేసేందుగ్గాను హోల్ సేల్ గా ఓ నాలుగయిదు కిలోల నవలలు కొందామని బుక్ స్టాల్ కు వెళ్ళేను.

"లాభం లేదండీ! ఇప్పుడు ఒక్కో నవలా రెండేసి కిలోలకు తక్కువ ఉండటం లేదు. ధరలుకూడా మండి పోతున్నాయ్! మనలోమాట! ఈసారి పుస్తకాలు ప్రెజెంట్ చేయటంకన్నా వెండిగిన్నెలు ప్రెజెంట్ చేయటమే చాక!" అన్నాడు బుక్ స్టాల్ మిత్రుడు.

నేను ఆలోచనలో పడటం చూసి దయదలచినట్లున్నాడు. "ఇంతకీ మీరు ఎలాంటి పెళ్ళిళ్ళకు వెళ్ళబోతున్నారు సార్!" అనడిగేడు.

"ఎన్ని రకాల పెళ్ళిళ్ళున్నా యేమిటీ?" అని తెల్లమొహం వేసేను.

మావాడు మందహాసం చేసేడు. "టేబిల్ పెళ్ళిళ్ళు, తివాచీ పెళ్ళిళ్ళు, పందిరి పెళ్ళిళ్ళు, రిజిస్ట్రారాఫీసు పెళ్ళిళ్లు, గ్రామఫోన్ రికార్డ్ పెళ్ళిళ్లు, డప్పుధమారాల పెళ్ళిళ్లు, మా బామ్మర్ది టైపు పెళ్ళిళ్ళు చాలా రకాలున్నాయండీ!"

"మీ బామ్మర్ది టైపంటే?"

"మా బామ్మర్ది ఎస్సెల్సీ చదివేడు!"

"చదివి...?"

"ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలో రిజిస్టరు చేయించుకున్నాడు."

"ఇంకా ఉద్యోగం రాలేదా?"

"వచ్చింది! ఎదురింటి పిల్లను ప్రేమించటమే ఆ ఉద్యోగం."

"అచ్ఛా..!"

"వాడా పిల్లను గాఢంగా, చాలా తీరిగ్గా, రోజుకు ఇరవైనాలుగ్గంటల చొప్పున ధాం, ధామ్మని ప్రేమించేసే వాడు."

"మరి ఆ పిల్ల?"

"ఆ పిల్లకూడా చాలా తీరికే! హైస్కూలుకు వేసవి సెలవులు గదా! పాపం ఆ అమ్మాయికూడా రాం, రాం మని మావాణ్ని ప్రేమించేసింది.

"తర్వాత...?"

"ఏముందీ ... ఓ అర్ధరాత్రి వాళ్ళి

ద్దరూ ఇళ్ళల్లోంచి మాయమయ్యేరు.”

“ఎవరెత్తుకు పోయేరూ?”

జవాబుగా మావాడో పుస్తకం తీసి ముందుంచేడు. దాని పేరు “రోగజ్వాల”. రెండు కిలోల బరువుంటుం దనిపించింది.

“ఈ రోగజ్వాల నవల వాళ్ళకి చాలా ఇష్టమట. చెరి పదిసార్లూ చదివే రట. అందులో కూడా ఇలాగే ఇద్దరు ప్రేమరోగజ్వాలల్ని రగిలించుకుంటే పెద్దలు వీల్లేదని ఫైరింజన్ను పిలిపించే రట.

“ఓహో! ఇద్దరూ ఓ కులంవాళ్లు కాదా?”

“ఓ కులంవాళ్ళేనండీ! అయితే అమ్మాయి తరపు పూర్వీకులు మూడు యజ్ఞాలుచేసిన ఘనాపాఠీలట. అబ్బాయి పూర్వీకులు ఒక్క యజ్ఞమే చేశారట!”

“ఆ మిగతా రెండు యజ్ఞాలూ ఈ ప్రేమరోగజ్వాలా బాలుడు చేస్తే సరి పోనుగా!”

“ఆ సంగతి సదరు రోగజ్వాల రచ యిత్రికి తట్టనేలేదు సుమండీ! ఏమయితే నేం గానీ మొత్తంమీద ఆ హీరో, హీరోయిన్లిద్దరూ పెద్దల కఠిన, క్రూర, కర్కశ, ధారుణ వ్యతిరేకతకు ప్రతిగా కిర్సనాయిల్ పోసుకుని జాయింటుగా కైలాస యాత్రకు వెళ్ళిపోయ్యారు.”

“ఈ కరువు రోజుల్లో అంత కిర్స నాయిల్ ఎక్కడ దొరికిందబ్బా! కాస్త అడ్రసు కనుక్కుందూ?”

“ఎవరి అడ్రసు? ఆ రచయిత్రిగారు మీ కాలనీలోనే ఉన్నట్లుందే?”

“సర్సరే! మీ బామ్మర్ది సంగతి వదిలేశావ్!”

“అందుకని మా బామర్ది, వాడి హృదయేశ్వరీ కూడబలుక్కుని ఓ అర్ధ రాత్రి ఇళ్ళల్లోంచి మాయం అయ్యేరు.”

“అదేం ఖర్మ?”

“పెద్దలనడిగితే రోగజ్వాలలోలాగా ఫైరింజన్ని పిలిపిస్తారేమోనని వాళ్ళ భయం లెండి!”

“అందుకని అర్ధరాత్రివేళ కిర్సనా యిల్ దుకాణం వెతుక్కుంటూ వెళ్ళేరా?”

“అబ్బే! మా వాళ్లు చాలా నవలలు చదివిన ఘనుల్లెండి. వాళ్లు సరాసరి తిరపతి వెళ్ళి వెంకన్న సమక్షంలో ఉంగరాలు మార్చేసుకున్నారు. మా వాడో పసుపుతాడు ఆ పిల్ల మెళ్ళో బిగించేశాడు.”

“తర్వాత...?”

“సరాసరి మా యింటికొచ్చి నా దుకాణంలో నవలల్ని జాయింట్ గానూ, ఫ్రీగానూ చదివి పారేయసాగేరు.”

“ఇంకా ఇక్కడే ఉన్నారా? నాకోసారి చూపించరాదూ!”

“ఎబ్బే! లేరు! ప్రస్తుతం ఊటీలో యుగళ గీతాలు పాడుకుంటున్నారు!”

“నువ్వు చాలా ఉదారుడివోయ్! వాళ్ళకు ఊటీ టిక్కెట్లు కొని పెట్టావన్న మాట!”

"నో! నో! నేనేం కొన్లేదు. నా కూడా కొంటాం రమ్మని వాళ్ళే అడిగేరు."

"అంత డబ్బెక్కడిదీ?"

"అదో చిన్న నవల! వాళ్ళు పరారైన అర్థరాత్రికి నాలుగో తెల్లారు జామున ఆ పిల్లతాలూకు వాళ్ళు మా గుమ్మంలో ఏడుపు మొహాల్తో ప్రత్యక్షమయ్యేరు."

"ఏడుపెందుకు? పిల్లకు దమ్మిడీ ఖర్చు లేకుండా పెళ్ళయినందుకు సంతోషించి ఊళ్ళో వాళ్ళకు అన్నదానం చేయక?"

"వాళ్ళందుకు సిద్ధమే. కానీ వాళ్లు రోగజ్వాల నవలగానీ, రోగబంధం నవలగానీ చదవలేదు. కనీసం రోగ హృదయాలు కూడా చదవలేదట. పిల్ల లేచిపోయింది! పరువు పోయింది! అని వాళ్ళ బాధ."

"పరువు. ఎక్కడ ఉంటుందది? ఎలా ఉంటుందేం?"

"దాని సంగతి తరవాత చూద్దాం! వీళ్లు వచ్చేసరికి మా బామ్మర్దిగాడూ, ఆ పిల్లా రోగోదయం నవల చదువుతూ మైమరచి ఉన్నారు. మా ఇంట్లో అటక లేదు. బాత్రూంలో దాక్కోవచ్చని వాళ్ళు ఏ నవలలోనూ చదవలేదట. అందుకని తేలిగ్గా పెద్దలకు దొరికిపోయేరు."

"పాపం! మీవాడి ఒళ్ళూ, ఆ పిల్ల హృదయమూ చిట్లగొట్టి ఉంటారా రాక్షస హృదయులు!"

"అబ్బే! అదేంలేదు. తీసుకెళ్ళి మళ్ళీ శాస్త్రోక్తంగా వాళ్ళింటికీ, వీళ్ళింటికీ మధ్య ఉన్న రోడ్డంత పందిరివేసి పెళ్ళి జరిపించేరు. తర్వాత తీరిగ్గా కట్నం రేటు సెటిల్ చేసుకుని ఊటీ పంపించేరు."

"శెభాష్! వీళ్లు ఇప్పుడు ఊటీలో కూర్చుని రోగంలో రంగులు, రోగ లహరిలాంటి ఉత్తమ నవలలన్నీ చదివేస్తుంటారనుకుంటాను."

"ఏమోగానీ, మొత్తంమీద మా బామ్మర్ది వైపు పెళ్ళంటే మాత్రం ఇదీ!"

నేను ఆలోచించేను. ఈ వైపు పెళ్ళిళ్ళ ఇన్విటేషన్లేవీ నాకు వచ్చినట్లు లేవు. ఆ మధ్య మా బంధువుల్లో ఓ లక్షాధికారి కొడుకు మరో లక్షాధికారి కూతుర్ని లవ్ చేశానంటే పెద్దలు సరేనని మూడుముళ్ళూ బిగించి పారేశారే గానీ ఏ గొడవా జరగలేదు. పైగా మా కుర్రాడు చాలా తెలివైన వాడని అందరూ మెచ్చుకుని చాలా ప్రజంటేషన్లిచ్చారు. నేనూ రోగసుధ అని ఓ కిలోడు నవలని బహుకరించేను.

"నేను వెళ్ళబోయేవన్నీ పెద్దల పెళ్ళిళ్ళేనోయ్!" అన్నాను.

"పెద్దల పెళ్ళిళ్ళేమిటి సార్! మీ బంధుగుల్లో పెళ్ళిళ్ళుగాని ముసలాళ్ళు జాస్తీగా ఉన్నారా?"

"అబ్బే! అదిగాదు. పెద్దలు కుదిర్చి, పెద్దలుచేసే పెళ్ళిళ్ళు లేవయ్యా!"

"అయితే అలాంటి పెళ్ళిళ్ళలో ఇలాంటి పుస్తకాలు ప్రెజెంట్ చేయటం బాగుంటుంది!" అంటూ ఓ డజన్ పుస్తకాలు నా ముందుంచేడు.

నిజంగానే ఆ నవలలన్నీ లావుగా, హుందాగా, నాలుగయిదు రంగుల అట్టలతో దర్జాగా ఉన్నాయి. వాటిని చదవకుండా ఎవరూ పకోడీల దుకాణంలో తూకం వేసెయ్యలేరు. చదివే ఓపిక లేకపోతే కనీసం డ్రాయింగ్ రూంలో అద్దాల బీరువాలో అలంకరించవలసినంత లావుగా, డాబుగా ఉన్నాయవన్నీ.

మా బుక్‌స్టాల్ మిత్రుడు ఒక్కో నవల ప్రాశస్త్యాన్నీ నాకు రేడియోవాళ్ళ సంక్షిప్త సినిమా శబ్దచిత్రాల పద్ధతిలో వర్ణించసాగాడు.

"చూడండీ! ఈ రోగజ్యోతి నవల గొప్ప విషాదాంతం. ఇది చదివిన కొందరు కన్నీళ్ళు తుడుచుకునేందుకు స్పెషల్‌గా టర్కిష్ టవల్సు కొనుక్కున్నారట! గుండె జబ్బున్న వాళ్లు కొందరు రపీమని చచ్చేరుట. ఇందులో హీరోయిన్ ఓ రిక్షావాడి కూతురు. ఆవిడ ఓ లక్షాధికారిని లవ్ చేస్తుంది. అతడుకూడా ఈమెను వంద పేజీలదాకా లవ్ చేస్తాడు. ఆ తర్వాత ఓ రెండు లక్షలాధికారి కూతుర్ని పెళ్లాడతాడు. ఆర్నెల్లపాటీమె కుమిలే గుండెతో, క్రుంగే మనసుతో ఏభై పేజీలపాటు శోకిస్తుంది. రెండొందల పేజీలయ్యాక లక్షాధికారికి ఆక్సిడెంటులో రక్తంపోతే తన రక్తం ఇచ్చి రోగమయి నవల చదువుకుంటూ స్వర్గానికెళ్ళిపోతుంది. ఆఖరి పేజీలో సదరు



'దీక్ష' చిత్రంలో జమున


లక్షాధికారీ, అతని రెండు లక్షలభార్యా వాళ్ళ డ్రాయింగ్ రూంలో ఈవిడ ఫోటోకు దండలువేసి ఏడుపు మొహాల్తో హారతి ఇస్తూ 'నీవు రిక్షాపిల్లవుగావు రోగజ్యోతివి' అంటూండగానే నవల అయిపోతుంది. అద్భుతం గదండీ!"

నిజమే! నా గుండె చాలా బరువెక్కిపోయింది. నాకు భయం వేయసాగింది. సంక్షిప్త నవలే ఇంత ఘాటుగా ఉంటే మొత్తం నవల ఇంకెలా ఉంటుందోనని.

టేబుల్ మీది మిగతా నవలల్ని చూసేను. రోగవలయం, రోగరాగిణి, రోగవిపంచి, రోగనిలయం అంటూ అందంగా కొనమంటున్నాయవి.

ఇంతలో ఎవరో కస్టమర్ వచ్చేడు "రోగబంధితులు" సిన్మానవల ఉందాండీ?" అంటూ!

సందు చూసుకుని నేను బయటికి జారుకున్నాను.



మాడభూషి దివాకర్

ధఃల్లా మండి పోతున్నాడు సూర్యుడు.

సుబ్బారావు నెమ్మదిగా నడుస్తున్నాడు. అతను అంత పొడుగూ కాదు, పొట్టీకాదు సుబ్బారావుకి ఫలానా యూనివర్శిటీ వాళ్లు నువ్వు ఫలానా శాస్త్రంలో మాస్టర్ వని చెప్పి స్టాంపు గుద్ది ఇచ్చిన సర్టిఫికేటూ, పదేహేడేళ్లొచ్చి నప్పట్నించీ జాగ్రత్తగా పెంచుకున్న నాగేశ్వర్రావు మీసమూ ఉన్నాయ్. జేబులో పర్సూ, కలం కూడా ఉన్నాయి. పర్సులో ఎంతుందో తెలీదు. కలంలో మాత్రం సిరా నిండుగా ఉంది.

సుబ్బారావెళ్లేది ఇరవయ్యేదో ఇంటర్వ్యూకి. అంచేత గుండె వేగంగా కొట్టుకోడం లేదు. సుబ్బారావు ఉద్యోగం కోసం కాళ్ళరిగేట్లుగా తిరుగలేదు కాని చెప్పులరిగేట్లుగా తిరిగేడు. ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఫలితం మాత్రం శూన్యం. మొదటిసారి ఇంటర్వ్యూకి ట్రిమ్‌గా టాయిలెట్ అయి నీట్‌గా డ్రస్ చేసుకొని వెళ్లేడు. బయటకొచ్చే సరికి నాస్టీగా తయారయ్యేడు. అది వేరే సంగతి. ఈ సారి చాలా మామూలుగా వెళ్తున్నాడు. వెళ్తూ

వెళ్తూ అనుకున్నాడు 'ఈ సారన్నా ఉద్యోగం వస్తే బావుణ్ణని'. బావుంది, ఇరవై య్యేడు సార్లు రానుద్యోగం ఇప్పుడొస్తుందా? బాగున్నది, ఇరవై య్యేడు సార్లు రాకపోవడం కాదు. ఇప్పుడొస్తుం దన్న ఆశ.

ఇంతలో చిన్నప్పుడు అంటే బాచిలర్ డిగ్రీ చదువు తున్నప్పుడు తన వెనక కూర్చునే వెంకట్రావ్ కనిపించేడు. సుబ్బారావు పలకరింపుగా కనుబొమ్మ లెగరేశాడు. వెంకట్రావ్ స్కూటర్ని సుబ్బారావు ప్రక్కన ఆపాడు సుబ్బారావు వాచీ చూసు కున్నాడు. 'పదిన్నర. ఫర్వాలేదు గంట టైముంది' అనుకుంటూ వెంకట్రావ్ కేసి చూసి నవ్వాడు.

వెంకట్రావ్ నెమ్మదిగా చప్పుడు చేయ కుండా నవ్వాడు. ఆ నవ్వే కాలేజిలో ఉండగా ఎందరో అమ్మాయిల గుండెల్లో గుబులు పుట్టించిందని సుబ్బారావుకు తెలీదు. వెంకట్రావ్ మార్కులేయించుకొని పాసయ్యాడని తెలుసు. మిత్రు లిద్దరూ గీతాకేఫ్ అనబడే కాఫీ హోటల్లో ఎదు రెదురుగా కూర్చున్నారు. ఇద్దరూ భోంచేసే బయల్దేరారు కన్క ఒన్ బై టూ కాఫీ మాత్రం లాంఛన ప్రాయంగా సిప్ చేస్తు న్నారు.

ప్రస్తుతం వెంకట్రావ్ ఓ పెద్ద కంపెనీలో మేనేజర్ అని తెలుసుకొని తెగ ఆశ్చర్యపడి పోయేడు సుబ్రావ్. ఎమ్.కామ్ ఫస్టు క్లాసులో పాసయి రెండేళ్ళయినా, ఇంకా ఇంటర్వ్యూకివెళ్తున్న సుబ్బారావుని చూసి వెంకట్రావ్ మూర్ఛపోలేదు కాని జాలి పడ్డాడు. కథా కమామిషూ ఏమిటయ్యా అంటే వెంకట్రావ్ లక్షణంగా లంచ మిచ్చేసి మేనేజర్ సీటు కొనుక్కున్నాడు. సుబ్బారావుకు అదంటే గిట్టదు. మేనేజర్ సీటంటే కాదు. లంచ మివ్వడమంటే! లంచం అనేది సైనేడు కంటె ప్రమాద భరితమైనదని అతగాడి ఉద్దేశ్యం! అందుకే నీ'కుద్యోగం' రాలేదన్నాడు వెంకట్రావ్. 'అలా ఉద్యోగం చెయ్యడం నా ఆద ర్శాలకే విరుద్ధం' అని గొంతు చించు కున్నాడు సుబ్బారావు.

అలా చర్చించుకున్న తర్వాత ఏతా వాతా వెంకట్రావ్ తేల్చి చెప్పిందేమి టయ్యా అంటే, యిప్పుడు సుబ్బారావుని ఇంటర్వ్యూ చెయ్యబోయే ఆఫీసరు కాస్త తినే రకం వేననీ, అతగాడు తనకి అంటే వెంకట్రావ్‌కు తెల్సనీనూ!!

ఏతావాతా అంతా వినేసరికి టైఫాయిడ్ తిరగబెట్టిన వాడిలా అయిపోయేడు సుబ్బారావు. లంచమిచ్చి ఉద్యోగం సంపాదించటవేఁ తన కిష్టమైతే ఇరవై ఎనిమిదో సారి ఇంటర్వ్యూ కెళ్లాల్సిన అవసరంలేకనే పోనను కున్నాడు. అదేమాట వెంకట్రావ్‌తో అన్నాడు కూడా! సుబ్బారావు చెయ్యి ముందుకు జాడించి, మళ్ళీ వెనక్కి తీసికొని వాచీవంక చూసాడు. పదకొండుంబావు.

ఇంటర్వ్యూ ఏ ఫలంతో మొదలయి

అరగంట జరిగింది. ఇంటర్వ్యూ బాగానే చేసేను కానీ అదృష్టం ఎలా ఉందో అనుకుంటూ ఇంటిదారి పట్టేడు. గీతాకేఫ్ చూసేసరికి వెంకట్రావ్వూ, అతని మాటలూ గుర్తొచ్చి గుండెలు అసహ్యంతో జలదరించేయి.

అంతట్లోనే హోటల్లోనుంచి వెంకట్రావొచ్చేడు. ఇంటర్వ్యూ ఎలా జరిగిందని అడగలేదు సుబ్బారావుని. ఆతనికి తెల్సు ఈ ఉద్యోగం సుబ్బారావుకి రావడం, రాకపోవడం ఇప్పుడు జరిగిన ఇంటర్వ్యూమీద ఆధారపడి లేదని .

సుబ్బారావు కిష్టం లేకపోయినా వెంకట్రావ్ బలవంతంమ్మీద అతని స్కూటర్ ఎక్కి కూర్చున్నాడు. ఇల్లు చేరేంతవరకూ. 'ఆలోచించు' అని వెళ్ళిపోయేడు వెంకట్రావు. తలూపేడేగాని ఆ వ్యవహారం సుబ్బారావ్‌కి సుతరామూ ఇష్టం లేదు.

అనంతం!

'మనింటి ఎదురు పిల్ల కన్పించదే' వదినా?

'ఏ పిల్ల'

'అదే రెండు జడలేసుకొంటూంటుంది'

'ఒక జడలో పువ్వుకూడా పెట్తుంది'

'కాదు కాదు ఈ అమ్మాయి పువ్వులు పెట్టదు'

'ఆ అమ్మాయా! వాళ్ళింటికి రాడూ ఒకతను.'

'ఎవరూ?'

'అదే కళ్ళద్దాలు పెట్టుకొస్తాడు'

'నల్లకళ్ళద్దాలేగా'

''కాదు... తెల్లవి...లావుపాటి అద్దాలు ... అతన్తో సినిమాకెళ్ళింది'

'అబ్బెబ్బే.... నేనింతకుముందే అతన్ని చూస్తేనూ.... ఇంకొకతనితో కలిసి వెళ్తున్నాడు'

'ఎవరితో'

'ఆ...పొడుగ్గా వుంటాడు చూడూ!'

'ఏదీ గీరల చొక్కాలు తొడుక్కొని తిరుగుతూ...'

'నా మొఖం... తెల్లబట్టలేసుకెళ్తాడు చూడు'

పదిసార్లవరకూ ఇంటర్వ్యూ కెళ్ళిన సుబ్బారావు కోసం ఆత్రంగా ఎదురుచూసే వాళ్లు ఇంటెల్లపాదీ పదకొండో సార్నించీ మానేశారు సుబ్బారావు ఆత్రంగా ఆలోచించాడు ఇచ్చేవాడు ఇస్తుంటే పుచ్చుకునే వాడు మహారాజులా పుచ్చుకుంటాడు అందువల్ల 'ఇచ్చేవాళ్లు మారాలి' అనుకున్నాడు చిన్నప్పట్నించీ గుండెల్లో నాటుకుని, మెదళ్లో పెంచుకున్న ఆశయాల సౌధాల్ని తనే కూలదొయ్యడం జరగని పని ఉద్యోగం రాకపోతే ఉరైనా పోసుకుంటాను కానీ లంచమిచ్చి మాత్రం కొనుక్కోనని ఘట్టిగా తీర్మానించేసుకున్నాడు.

మూడ్రోజులు పొయ్యేక తను ఇరవై తొమ్మిదో సారి ఇంటర్వ్యూకి వెళ్ళక తప్పదని తెల్సిందతనికి నిట్టూర్చేడు. "ట్రై అండ్ ట్రై ఎగైన్ అంటిల్ యూ సక్సీడ్" గుర్తొచ్చింది కొండంత

'ఇంకా నయం అతనేమో ప్రక్కింటమ్మాయితో కలిసి క్రికెట్ మాచ్ కెళ్ళాడని మా చంటోడు చెబితే'

'ఎవరితోః'

'అదే పొట్టిగా నల్లగా వుండదూ. .'

'అవునవును. పెద్ద పేషన్ గా పాంటూ షర్టూ కూడ వేసుకొంటుంటుంది'

'ఖర్మ.. యీ పిల్ల ఎప్పుడూ చీరలే కడ్తుంది'

'ఇంకా నయం చీరలు కట్టేపిల్ల ఇంట్లో నిద్రపోతుంది. సాయంత్రం స్నేహితురాలు పార్టీకి పిలిచిందట వెళ్లాలని నాతో చెప్తే!'

'ఏ స్నేహితురాలు'

'అదే రెండు జెడలు వేసుకొంటుంటుంది'

'ఒక జడలో పువ్వుకూడా పెడ్తుంది.

'కాదు కాదు ఈ అమ్మాయి పువ్వులు పెట్టదు'

పాఠక మహాశయా! అనంతమైన యీ వదినా మరదళ్ళ సంభాషణను న్యూస్ప్రింట్ భావంవల్ల అంతం చెయ్యాడమైనది.

—'భవాని'

ధైర్యం వచ్చింది అప్పుడే వెంకట్రావూ వచ్చాడు

ఇన్‌ఫీరియారిటీ వల్ల, వెంకట్రావ్‌తో మాట్లాడ్డం ఇష్టం లేక దొడ్డిదోవన బైట పడ్డాడు సెంటర్లో కిళ్ళీకొట్టు పక్కన కుర్చీలో కూర్చుని, సిగిరెట్ పీలుస్తూ, వెంకట్రావ్ తిరోగమనానికై ఎదురు చూస్తున్నాడు కాసేపటికి వెంకట్రావెళ్ళిపోయాడు వెంకట్రావ్‌తో పాటు సుబ్బారావు తండ్రి కూడా వెళ్లేడు

మరో నాల్రోజులకి సుబ్బారావుకో లెటరొచ్చింది అందులో 'ఈ సుబ్బారావుకి పంపాల్సిన అప్పాయింట్‌మెంట్ ఆర్డరు మరొకరికి పంపటం జరిగిందనీ, జరిగిన పొరపాటుకు చింతిస్తున్నామనీ, మర్నాడే వచ్చి ఉద్యోగంలో చేరమనీ' ఉంది అందరూ సుబ్బారావుకి ఉద్యోగం వచ్చిందని సంతోషించారు ఇరవై తొమ్మిదో సారి ఇంటర్వ్యూకి వెళ్లాల్సిన బాధ తప్పినందుకు సుబ్బారావు సంతోషించేడు

సరంగుల పాట 'పడవెళ్ళి పోతూందిరా' విలక్షణ లక్షణాసమన్వితాలు

''ప్రేమ్‌నగర్'' ఎల్ పి హిందీ Esx 14004 ఎస్ డి సంగీతమంటే పడిగాపులుంశే వారెందరో వారి ఆశలను వమ్ముచేయని పాటలీ సినిమాలో యీ మూడు 'ఎరంతీ హవామే. 'జాజా.' 'ప్యాసేదోబదన్' ఈ మూడిటిలో కొంత కొత్త కొంత పాత మేళవించి పెద్ద బర్మ నుడు ఒక తీయని విన్ననాటి కలకు సంగీత రూపమిచ్చాడు

''చందన'' సినిమాలో సంగీతం చందనపు తావులతోనే పోల్చాలి 'ఈరేయి శతకోటి' 'సిరిమల్లె సెట్టుకింద' 'పొన్న పూల వూయెల జానకి వెన్నెలాగ పాడింది 'చిలకపచ్చని' బాలసుబ్రహ్మణ్యం కారుమబ్బుకు నీరెండపోసిన జలతారంచులాగా పాడాడు ఈ అన్నిటిలో రమేష్‌నాయుడు ప్రతిభ పచ్చకపురంపు ఘుమాయింపు ఇపి SEDE 3010 ఎస్ పిలు GE 13053, 54,55

''గాలిపటాలు'' చిత్రంలో జానకి 'ఎన్నాళ్లు వేచేనురా,' బాల 'అరెరే ఓ చిలకమ్మ' సుశీల 'బావా బావా' మెచ్చదగినవి చలపతిరావు ఎస్ పిలు GE 13032, 33 34,

''రాణీఔర్ జానీ'' ఎల్ పి ESX 14003 ఈ హిందీచిత్రం యిటీవలి కాలంలో దక్షిణాత్య సంగీత దర్శకుడు చేసిన మొదటిది సత్యం మూడు పాటలు ఖేషుగ్గాచేశాడు 'క్యాకరోదియా,' 'హం జోమిలే,' 'మేరేదిల్‌రూమ్' యెన్నదగిన గీతాలు పొరుగింటి పుల్లకూరంత రుచి

''పెద్దలు మారాలి''లో బి గోపాలం సంగీతం యెన్నో సంవత్సరాల తరువాత వినబడింది 'అతడే నా జతగాడు,' 'మా బాబు చిరునవ్వు' 'ఎమనివ్రాయను' ఈశ్వరి 'మాయదారి లోకం'ఆయా కోవల్లో కోవా బిళ్ళలు ఎస్ పిలు N33014-15-16-17

''తులాభారం''లో సత్యం సంగీతం ఫస్టుక్లాస్ 'ఎవూరు ఏపేరు' 'ఈవూరే నా యిల్లు' ఊరిస్తాయి

—రి. బం

సినిమా

రంగుల కల!

హీరో కృష్ణంరాజు సమర్పిస్తున్న గోపీ కృష్ణా మూవీస్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం కృష్ణవేణిని ఓ రంగులకలగా వర్ణించవచ్చు. చక్కని కల గని, ఆ కల నిజం కావడంతో పొందే అనుభూతిని గోపీకృష్ణా మూవీస్ యూనిట్ పొందింది అనుకొన్నవిధంగా వంద రోజులలోగా షూటింగ్ కార్యక్రమం ముగిసి తదుపరి మెరుగులు దిద్దుకోసాగింది కృష్ణంరాజు, వాణిశ్రీ తారాబలంగా గల యీచిత్రానికి దర్శకత్వం వి మధుసూదనరావు కన్నప్ప ఛాయాగ్రహణం, బొల్లిముంత శివరామ కృష్ణ మాటలూ, విజయభాస్కర్ సంగీతం గల యీచిత్రం అతిత్వరలో విడుదలవుతోంది నాయకానాయికల నటన ఉన్నత ప్రమాణంలోవున్న యీచిత్రంలో హాస్య జంటగా రాజ్‌బాబ్, రమాప్రభలున్నారు. కన్నులపండుగ చేసే హరివిల్లు కృష్ణవేణిని తయారుచేసినది చలసాని గోపి

మరోసారి ''ఊర్వసి'' శారద!

నటిశారద ఇప్పటికే రెండుసార్లు ''ఊర్వసి'' బహుమతి పొందింది మరోసారి శారద ఊర్వసిగా పిలవబడుతుంది త్వరలోనే శారద కథానాయికగా అదే పేరుతో చిత్రంతీసి ఘనవిజయం సాధించిన అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్ నిర్మించే కొత్తచిత్రంలో కూడా శారదే కథానాయిక చిత్రంపేరు ఊర్వసి ''శారద'' చిత్ర నిర్మాతలలో ఒకరైన క్రాంతికుమార్ కథకు సత్యానంద్ మాటలు గల యీచిత్రానికి దర్శకత్వం కె బాపయ్య.



కృష్ణవేణిలో కృష్ణంరాజు, వాణిశ్రీ

బాబు, భారతి, జయసుధ, పద్మప్రియ, సహతారాగణం కథ, దర్శకత్వం నిర్మాణం కె వాసు ఈ చిత్రం రిలీజుకి సిద్ధమైఉండగా నిర్మాత వాసు తన రెండవ చిత్రాన్ని ప్రారంభించేశారు తడ దగ్గర అడవుల్లో ఎనిమిదిరోజుల ఔట్‌డోర్ షూటింగ్ పూర్తిచేసుకొన్న యీచిత్రంలో కన్నడ హీరో విష్ణువర్ధన్ కథానాయకుడు, జయసుధ కథానాయిక ఇంకా పేరుపెట్టని యీ 'ఈస్టమన్‌కలర్' చిత్రానికి దర్శకులు కె ప్రత్యగాత్మ. ప్రత్యగాత్మ దర్శకత్వంలో తయారవుతున్న ప్రథమ తెలుగు కలర్ చిత్రం ఇది

కళా సాగరంలో మరో అల!

మద్రాసులో ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ కళాసాగర్ రెండవ వార్షికోత్సవం యూనివర్శిటీ సెంటెనరీ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. పద్మభూషణ్ శ్రీయం. రాంబ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయం. యస్. రెడ్డి, శ్రీయస్. వి. రంగారావు, శ్రీ డి. వి. నరసరాజు మాట్లాడారు. కళాసాగర్ అధ్యక్షులు డా॥ ముద్దుకృష్ణారెడ్డి సభికులకు స్వాగతం పలికారు. ఎంతో నిండుగా కన్నులపండువగా జరిగిన ఆ వార్షికోత్సవ వేడుకలలో మొదట కుమారి శోభానాయుడు కూచిపూడి నృత్యప్రదర్శన జరిగింది. తరువాత జరిగిన 'రాజేశ్వరరావు సంగీత విభావరి'లో తెలుగు చలనచిత్ర సీమలోని దాదాపు అందరు నేపథ్యగాయనీ గాయకులు పాల్గొన్నారు. డా॥సి. నారాయణరెడ్డి మాటల మెరుపుల మధ్య కురిసిన యీ వీనులవిందైన పాటలవర్షం ప్రేక్షకులకు

బడడం తెలుగు వారందరికీ గర్వకారణమే ఈఘనత దక్కించుకొన్న కళాసాగర్ నిర్వాహకులకు అభినందనలు!

అమ్మ మనసు

'అమ్మ' అన్న పదం అతి పవిత్రమైనది అమ్మ మనసు నవనీతం వంటిది, బిడ్డకోసం అమ్మ ఎన్ని కష్టాలైనా భరించేందుకు సిద్ధపడేవుంటుంది అమ్మ మనసు విలువ ప్రధానాంశంగా గల కుటుంబగాథకు చిత్రరూపమిస్తున్నారు శ్రీ విజయలక్ష్మి మూవీస్‌వారు ఆ సంస్థకు తమ నటనాబలం తోడిచ్చినవారు చలం, సత్యనారాయణ, జయంతి భారతి శుభ, కె విజయలు ఈ చిత్రాన్ని సంగీత భరితం చేస్తున్నది మహదేవన్ కథతోపాటు స్క్రీన్ ప్లే దర్శకత్వాలను చేపట్టినది కె విశ్వనాథ్, నిర్మాత జి వి యస్ రాజు

'బంగారు కలలు'లో గిరిబాబు





'సత్యానికి సంకెళ్ళు'లో వాణిశ్రీ, కృష్ణ.

తిరపతి

ఇది వేగంగా తయారవుతున్న ఓ తెలుగు చిత్రం పేరు. ప్రసాద్ ఇంటర్నేషనల్ నిర్మాణ సంస్థ. నిర్మాత వీరమాచనేని ప్రసాద్....స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం దాసరి నారాయణరావు. రాజబాబు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, బొమ్మిరెడ్డి, గిరిబాబు, రంగారావు, చిట్టిబాబు, జయసుధ, శ్రీవిద్య తారాగణం. మైసూరులో చిత్రీకరణ జరుగుతున్న యీ చిత్రం ఆగష్టుకి విడుదలచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మానవుడికన్నా మిన్నాగే మిన్న

పాముకి కేవలం కోరలలోనే విషముంటుంది. కాని విషహృదయం గల మనుషుల తనువెల్లా విషమయమేనన్న సంగతి మీకు తెలుసు. ఒక్కోసారి 'మానవత్వం' మరచిన మనుషులకన్నా విషతుల్యమైన మిన్నాగులే మిన్న అని అనుకొనే సందర్భాలేర్పడుతూంటాయి. ఓ నాగుపాము తనను నమ్ముకున్న యువతిని

బహిరంగ ప్రకటన!

నిర్మాతలకు కథలు ఉచితం!

'ఎందుకీ మనసులు', 'మార్గం చూపిన మానవుడు' Cinema Script లలో ఒకదానిని ఉచితంగా యివ్వబడును. 1969 సం॥లో వీటిని వ్రాసితిని. మార్గం చూపిన మానవుడు Script కాపీ సినీ నిర్మాతల వద్దర ఉన్నది. మాకు తెలియకుండా ఎవరైనా—ఏవిధంగానైనా ఉపయోగించినట్లయితే తగిన చర్య తీసుకోబడును.

ఈ ప్రకటన చదివినట్లుగా ఎవరైనా ఒక డబుల్ కార్డు వ్రాసిన వారికి ఉచితంగా బహుమతులు పంపబడును. ఈ ప్రకటన తెలియని వారికి తెలియజేసి అక్టోబరు 25వ తేదీ వరకు డబుల్ కార్డులు వ్రాయించి పంపవచ్చును. ఆ తరువాత బహుమతులు పంపబడును.

ఇట్లు కథా రచయిత

వి. బాలయోగి

గంగలకుర్రు

అమలాపురం తాలూకా

తూ॥ గో॥ జిల్లా.

సు. తండ్రి బ్యాంకు బ్యాలెన్స్ నిల్ అయినందుకు కొంచెం విచారించినా కొడుకుద్యోగం కొనుక్కున్నాం గదాని సంతోషించేడు.

"వెంకట్రావు వల్ల. రాని ఉద్యోగం వచ్చిందన్న" తల్లిమాటల సారాంశాన్ని ఆరోజు రాత్రి అన్నంతిన్న అరగంట తర్వాత అర్థం చేసుకున్నాడు. చేసుకుని దారుణంగా బాధపడ్డాడు. యూనివర్శిటీ వాళ్ళిచ్చిన సర్టిఫికేట్ల వల్ల ఉద్యోగం రాలేదనీ, తండ్రి చెమటోడ్చి సంపాదించి చెల్లెలి పెళ్ళికోసం కూడబెట్టిన రూపాయల్తో వచ్చిందని సుబ్బారావుకి తెల్సిపోయింది. ఆశయాల బాటలో, ఆదర్శాల ఊపిరి పీలుస్తూ, హుందాగా ఒక్కొక్క అడుగే ముందుకు పోతూ, దారితెలియక తల్లడిల్లిపోతున్న యువతరానికి కొత్తదారి చూపిద్దామనుకున్న సుబ్బారావుకి, తనే దారి తప్పానని తెల్సుకునేసరికి రాత్రి పదిగంట లయింది. డబ్బుపోతేపోయింది. ఉద్యోగం చెయ్యకూడదని నిశ్చయించుకున్నాడు. ఆరుబయట చల్లగాలిలో కాంప్ కాట్ మీద పడుక్కొని తలకింద రెండు చేతులూ పెట్టుకొని, మబ్బుల్లేని నీలాకాశం వంక చూస్తూ తీవ్రంగా ఆలోచించసాగేడు.

సుబ్బారావుకు నిద్దట్లో కలొచ్చింది. కలలో చరిత్రలో జరిగిన నగ్నసత్యాలెన్నో కనిపించేయి. ఫరెగ్జాంపుల్, విరాట్రాజు కొలువులో ఉద్యోగం చెయ్యటానికెళ్ళిన కంకుభట్టు, తాను ధర్మరాజుకి ఆప్తుణ్ణని



'హారతి' చిత్రంలో శారద

చెప్పుకున్నాడు. ధర్మరాజు పేరు విర ట్రాజుమీద పెన్సిలిన్ ఇంజక్షన్‌లా ప చేసింది. ధర్మరాజు పేరు చెప్పకపో జాబ్ రాకపోను. ఇది రికమండేషన్ కిం లెక్కే కదా మరి. అలా ఎన్నో ఎగ్జాంపు కలలొచ్చాక దేవుడి దగ్గర్నుంచీ దరిద్రు దాకా లంచానికి అలవాటుపడి పొయ్యార గ్రహించేడు.

మర్నాడు జాబ్‌లో జాయినయ్యాడు జాయినయ్యే ముందు జాగ్రత్తగా ఒక వి యాన్ని డైరీలో రాసుకున్నాడు. "ఇప్ప ణ్ణేను అస్వతంత్రుణ్ణి. ఉద్యోగంలో చేరా నాకాళ్ళ మీద నేను నిలబడగలను కను అప్పుడు నా అదర్శాలప్రకారం నడు కుంటాను" అని. డ్యూటీలో జాం నయ్యాక చాలరోజులు వెంకట్రా

స్కూటర్ మీదే వెళ్తూండేవాడు ఆఫీసుకి సుబ్బారావు పుణ్యమా అని వెంకట్రావ్ భార్యకు రవ్వల నక్లెస్ చేయించాడు ఒక స్కూటర్ కొనుక్కుంటే బావుణ్ణను కున్నాడు సుబ్బారావు ఏడాది గడిచేసరికి ఆఫీసు ఫైళ్ళని అవసరార్థం కిందా మీదా చెయ్యటం నేర్చుకున్నాడు

*   *   *


ఇప్పుడు సుబ్బారావు "కో" అంటే (కొండమీద కోతితో సహా) కోటిమంది రాకపోయినా, విజిల్ వేస్తే ఎదురింటి మేడమీద కిటికీకున్న సిల్కుకర్టెను తొల గించి ఓ అమ్మాయి అతని వేపు అదోలా మాస్తుంది అందువల్ల సుబ్బారావు ఆఫీసు నుంచి నేరుగా ఇంటికి రావడం అలవాటు చేసుకున్నాడు రెండేళ్ళ ఉద్యోగాను భవంతో డబ్బేమి వెనకెయ్యలేకపోయినా ఒంటికి కాస్త రంగూ, బట్టలో కాస్తంత సౌఖ్యమూ గుండెల్లో మరికాస్తంత ధైర్యమూ వచ్చేయి ఒక్కోసారి "నేను నేనేనా" అనుకుంటూండటం మొద లెట్టేడు

ఓసారి కాలేజీలో ఒక అమ్మాయి సుబ్బారావుకి ప్రేమలేఖ రాస్తే చలిజ్వరం వచ్చినట్లయి, దాన్ని కాస్తా తీసికెళ్ళి ప్రిన్సి పాల్ కిచ్చేడు! ప్రిన్సిపాల్ నవ్వాడు. మాటనించొని అంతా విన్న ప్యూను పళ్లు బిగపట్టి నవ్వేడు అమ్మాయిలందరూ ఏడిపించినా సుబ్బారావేడవలేదు వాళ్ళిలా గడయి పోతున్నందుకు విచారించి, మర్నాట్నుంచి అమ్మాయిల్తో మాట్లాడ్డం మానేశాడు

ఈ విషయం గుర్తొచ్చి "నేన్నేనేనా" అని మళ్ళీ అనుకున్నాడు సుబ్బారావు రోజూ టంచన్‌గా ఐదూ పదికి ఇంటి కొచ్చేవాడు ఆరుగంట లయ్యేసరికి బీచ్‌లో నీరజతో నీరజంటే ఎదురింటి మేడమీద కిటికీ వెనక అమ్మాయి మూరెడు దూరంలో కూర్చుని మాట్లాడుకోవటం ప్రారంభించిన సుబ్బారావు, నీరజలు మాతులు కలుపుకుని, ఒకళ్ళ నొకళ్ళు చూడందే మతులు పోతాయనేంతవరకూ వచ్చేరు.

అందాకా వచ్చేక సుబ్బారావు నీరజను పెళ్ళిచేసేసుకోవాలని నిశ్చయించుకున్నాడు ఆ మాటే నీరజతో అన్నాడు 'నీకా ఆలో చన ఇన్నాళ్ళనుంచి లేదా సుబ్బూ?" అని అడిగింది సుబ్బూ అప్పుడనుకున్నాడు ఆ అమ్మాయిని కిటికీవెనక చూసినప్ప ట్నుంచి ప్రేమిస్తున్నానేమోనని, ఆమాటే నీరజతో అంటే మళ్ళీ ఏమంటుందోనని, ఏమీ అన్లేదు

మరో రోజు మాటల సందర్భంలో "అసల్నా ఆదర్శాలువేరు "లంచగొండి తనాన్ని రూపుమాపాలి" అన్న నా ఆద ర్శానికి విరుద్ధంగా పరిస్థితుల ప్రాబల్యం వల్ల నేనే డబ్బిచ్చి ఉద్యోగం కొను క్కున్నాను" అని గతాన్ని తవ్వేడు నీరజ నవ్వింది అందంగా నీరజంటే సుబ్బారావుకందుకేయిష్టం దానిమ్మగింజల్లా



—ఈసారి ఆ ఎలుక కనపడనీయ్
దాని వీపు సాఫ్ చేస్తా —

వున్న నీరజ పలువరుసను చూసి ప్రేమిం చేడు "మీరొకవేళ మీ ఆదర్శాలే నమ్ముకు నుంటే ఇంతవరకూ మీకు ఉద్యోగం వచ్చేదికాదు. మీ ఆదర్శాలు, ఆశయాలు మంచివే. కాని రెండు చేతులూ కలవాలిగా ఎవరికి వాళ్లు ఆత్మవిమర్శ చేసుకుంటే గాని మార్పురాదు." అంది ఒళ్లో పడు కున్న సుబ్బారావు కనుబొమల్ని వేళ్ళతో సవరిస్తూ

ఇలా రోజులు సాఫీగా గడచిపోతుం డగా సుబ్బారావుకు మరో సమస్య ఎదు రైంది. అతనికి ముందది సమస్యగా అని పించలేదు కానీ అంతావిన్నాక సమస్యగా తయారయిందే అనుకున్నాడు. ఇంతకీ ఆ సమస్యేమిటంటే సుబ్బారావుకో మేన మామ ఉన్నాడు మేనమామ ఉండటం సమస్యకాదు ఆయన కూతుర్ని, ఆ కూతు

రితో పాటు పదిహేనువేల రూపాయ కట్నాన్ని, సుబ్బారావు స్వీకరించాలన్న సమస్య

ఒకప్రక్క నీరజను ప్రేమించాడా ఎలా, నెమ్మదిగా ఈ విషయాన్ని వాళ్ళమ దగ్గర కదలేశాడు అంతా విని ఆవిడ వి పోయింది సుబ్బారావు ఇలా చెయ్యొచ్చ కూడా ఆవిడ ఊహించలేదు గావో గుండెదడొచ్చిందంటూ పడకేసింది.

ఆరోజు సుబ్బారావు చెల్లెలు వం చెయ్యాల్సొచ్చింది విసుక్కుంటూ చదువుతున్న నవల్లో హీరోతో డ్యూయె పాడుతున్నట్లు ఊహించుకుంటూ కూ కాస్తా మాడ్చేసింది

పగటి కలలు కనే కూతురి పెళ్ళి స బంధంకోసం ఊరెళ్లిన సుబ్బారావు తం 'పిల్లను చూడక పోయినా, అనుకు

కట్నమిస్తే పెళ్ళి చేస్తానన్న' పెళ్లికొడుకు తండ్రి నైజాన్ని అసహ్యించుకుంటూ, లేని డబ్బును తిట్టుకుంటూ మర్నాడు ఇంటికి చేరాడు

సుబ్బారావు ఆలోచనల్లో పడ్డాడు

వాళ్ళమ్మ బాధ పడిపోతోంది

వాళ్ళమ్మ కూతురు కలలు కంటోంది

కారణం తెల్సుకొని వాళ్ళ నాన్న మండి పడి పోయేడు.

కొడుకుని డాబా మీదకు తీసుకెళ్లి వంశాన్ని గురించీ సాంప్రదాయాల్ని గురించీ నూరి పోశాడు మీ మామయ్య ఇచ్చే కట్నంతో చెల్లాయి పెళ్లి చెయ్యొచ్చన్నాడు సుబ్బారావు మాట్లాడకుండా అన్నీ విన్నాడు

సుబ్బారావు ఆశయాల లిస్టులో ఎన్నోదో తెలీదు కానీ, కట్నం తీసుకో కూడదన్నది కూడా అందులో ఒకటి అంచాశయం పూర్తిగా మర్చేపోయాడు వర ట్నం విషయమై కాంక్రీటు గోడంత గట్టి ర్ణయం చేసేసుకున్నాడు 'నీరజను పెళ్లి సుకుంటా నన్నాను కదా! ఇప్పుడు చేసు క పోతే ఎలా! తన్ని చూడకుండా ణం ఉండగలనా' అనుకుంటుంటే, ండ్రి మాటలు గుర్తొచ్చేయ్, చెల్లాయ్ ర్తొచ్చింది, మాటకే దడ తెచ్చుకున్న ల్లి గుండె, తను నీరజను పెళ్లి చేసు ంటే ఆగిపోతుందన్న అనుమాన చ్చింది ఏ అడ్వర్టైజు మెంటు ందులకీ లొంగని తలనొప్పి వచ్చింది.

వెంకట్రావ్‌కి అంతా చెప్పి 'ఏం చెయ్యమంటావ్! నేనేదో ఆదర్శంగా ఉందామనుకుంటే వీళ్ల నన్ను ఉండనిచ్చే లా లేరు అసలు యువతరం పాడై పోడా నికి ఈ సమస్యలే కారణం ఈ సమస్యల్ని సృష్టించిన వ్యవస్థని మార్చాలి లేని పక్షంలో మనం ఇలాగే పతనావస్థలోనే ఉండాల్సొస్తుంది' అన్నాడు

'నిక్షేపం లాంటి కుర్రాడివి ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలతో మనస్సెందుకు పాడు చేసుకుంటావ్' ప్రేమ వేరు! పెళ్లి వేరు అప్పుడే ఆ రెండిట్లో ఉన్న థ్రిల్ నువ్వనుభవించ గలవు నీ జీవితంలో నువ్వు చెప్పుకోడానికో ప్రేయసుండా లోయ్ ఆ ప్రేయసే నీ పెళ్లాం అయితే నీ ఘనతేం ఉంది అందుకని లక్షణంగా పెళ్ళి చేసుకొని నీ చెల్లాయికి పెళ్ళి చేసి, నీ పెళ్లాన్నీ, ప్రేయసినీ తీరిగ్గా జీవితకాలం అంతా ప్రేమించుకో వెంకట్రావ్ మాటలు విని వైట్‌వాల్‌లా ముఖం పెట్టాడు సుబ్బారావు

'ఇప్పుణ్ణేను స్వతంత్రుణ్ణి నేనేం చేసినా ఎవ్వరూ ఎదురు చెప్పలేరు కాక పోతే నాకీ ఇంట్లో స్థానం లేదంటారు కులభ్రష్టుడంటారు, తల్లిని చంపాడం టారు జానెడు లేని ప్రతి వెధవలకీ ప్రేవే(విటంటారు తండ్రిమాట వింటే నీరజను మోసం చేసేడంటారు ఒక్క మాటే అదీ కొన్నాళ్ళలో సమసిపోతుంది' ఇంతాలోచించాక 'మరి నా ఆశయాల

మాటేమిటనుకున్నాడు ఆదర్శాల గతేమిటని చింతించాడు గందరగోళం కంపాస్ బాక్సులా తయారయ్యింది మైండంతా

'ఎవరో మీకోసం వచ్చారని' ప్యూను చెప్తే, ఎవరై యుంటారు చెప్మా' అనుకుంటూ బైటికొచ్చి ముఫ్ఫయ్ కిలోవాట్లు షాక్ తిన్నాడు నీరజను చూసి బైటకు వెళ్దాం రమ్మంది పర్మిషన్ తీసుకొని వచ్చేడు పార్కులో కూర్చున్నాక 'నీకు బుద్ధుందా' అంది తలొంచుకున్నాడు 'నీకు సిగ్గేయటం లేదా' తలెత్తలేదు సుబ్బారావు 'ఈ శుభలేఖేమిటి?' ఖంగుతిన్నాడు 'అది నీకెలా వచ్చింది!!!'

'అది నీ కెలా వచ్చిందని అడుగుతున్నావా సుబ్బూ! ఎలా వస్తే నేం, వచ్చింది నన్నెందుకు ప్రేమించేనన్నావు, పెళ్ళి చేసుకుంటానని మాయచేసి నన్నెందుకు ఎంగిలి చేశావ్! నీ ఆదర్శాల్ని, ఆశయాల్ని ఎక్కడ పాతిపెట్టావ్ మాట్లాడవేం?' సుబ్బారావుగడ్డం పుచ్చుకుని విసురుగా పైకెత్తింది సుబ్బారావు కళ్ళ నిండుగా నీళ్లున్నాయి 'నిజమే నువ్వన్నది అక్షరాల నిజం నాకు సిగ్గూ లేదు, బుద్ధీ లేదు నేను సాంప్రదాయ చట్రాల్లో యిరుక్కుపోయాను బయటకు వద్దామంటే ఈ వ్యవస్థ రానివ్వడం లేదు ఏదో సాకు చెప్పి నన్ను భయపెట్టి, ఆశపెట్టి మరింతగా బిగించేస్తోంది నన్ను క్షమించు నేనశక్తుణ్ణి' అని మనస్సులో అనుకుని, చివరి రెండు మాటలూ పైకనేశాడు

ఇది కథ కాదు బట్ట లిప్పుకుని దిగంబర నృత్యం చేస్తూ యువతరాన్ని తన వైపు ఆకర్షించుకుంటూన్న వ్యవస్థయొక్క నగ్నస్వరూపం ఇది ఇలాగే జరుగుతూ ఉంటే? !! ?

* * *

ఇప్పుడు సుబ్బారా వెక్కడున్నాడో తెలీదు నీరజ విషయం అస్సలు తెలీదు. కాని డూప్లికేటు సుబ్బారావులూ, నీరజలూ అనుక్షణం కనబడుతుంటారు ఓ జూనియర్ నీరజ మంచమ్మీద బోర్లా పడుక్కుని 'జ్యోతి'లో కథ చదివి, కథ పేరేమిటా అని వెనక్కి తిప్పి కథపేరు చదువుకుని మనస్సులో గొణుక్కుంది 'సిమిలీ!' ★

మనిషికీ మనిషికీ నడుమ...

తాయారు గడపలో కాలుపెట్టటం, మంగపతి తన గది తలుపులు బిగించి తాళం వేయటం ఒకేసారి జరిగినయి.

మంగపతిని తాయారూ, తాయారును మంగపతీ చూచుకున్నారు.

"చూశావా! ఇంకొక్క నిముషం ఆలస్యమయినట్లయితే ఇంకా పదిహేను రోజులదాకా నేను కనబడి వుండేవాడినే కాదు!" అన్నాడు కాంతివంత మయిన కళ్ళతో తాయారునుచూస్తూ

తాయారు కలవరపడింది అతడి కాళ్ళ దగ్గరున్న సూట్కేసు, దాని పక్కగా వున్న బెడ్డింగ్ అతడి మాటలకు వత్తాసు పలుకుతున్నాయి ఒక చేత్తో అతడు వ్రేలాడుతున్న తాళాన్ని సరిగ్గా పడిందా లేదా అన్నట్లుగా ఇంకా లాగుతూనే వున్నాడు

"ఏం అంత అర్జంటు? ఎక్కడి దాకా ప్రయాణం?" అన్నది ఆదుర్దాగా చాలా దగ్గరగా వచ్చి

బయట వెలుగును చీకటి చుట్టేసింది మునిసిపల్ దీపాలు అప్పుడప్పుడే ప్రాణాన్ని పోసుకుంటున్నాయి, ఇంకా గంటకు గాని బయిట పడని చంద్రుడి కోసరం నక్షత్రాలు కళ్ళు ఇంతవి చేసుకొని తొంగి తొంగి చూస్తున్నాయి

"నాకెవ్వరున్నారని ఎక్కడికి వెళతాను? పెళ్లాం లాంటి ఆఫీసున్నది దాని పని మీదే చాలా అర్జంటు!అయినా ఇవాళ ఇంత ఆలస్యమయిందేం?"

సుభద్ర మీద కోపమొచ్చింది తాయారుకు

ఇంకా నయం, మంగపతి అన్నట్లుగా ఇంకో నిముషం ఆలస్య మయినట్లయితే నిజంగా పదిహేను రోజుల వరకూ అతడిని చూడగలిగేది గాదు

సుభద్ర ఇంటివైపు చూస్తూ తల ఎగరేసింది—తన రాకలో ఆలశ్యానికి ఆమే కారణం అన్నట్లుగా

మంగపతి కళ్ళు చికిలించి నవ్వాడు! "అంటే సుభద్ర నిన్న రోడ్ల మీద చాలా

దూరం తిప్పిందన్న మాట!"

తాయారు మంగపతి మొఖంలోకి కోపంగా చూచింది

'ఏదో చీరెలు కొనుక్కోవాలంటేను-' నసిగింది సుభద్రతో తను తిరుగుతున్న దని మంగపతి అనుకోవటం మనస్సుకు నచ్చలేదు మరో అడుగు ముందుకు వేసింది "ఇప్పుడే వెళ్లాలా?--భోజనం?"

"మా అత్తగారి ఇళ్ళన్నీ ఏమవుతాయి? ఎక్కడయితే నేం కాళ్ళు కడుక్కోవటానిక్కి నీళ్ళిచ్చి కావాల్సినవన్నీ వడ్డించేటందుకు రెడీగా వుంటారు!"

"తాయారూ! మాట!" లోపలనుంచి సన్నని కంఠం వినబడింది

"ఒక్క క్షణం" తాయారు లోపలకు వెళ్ళింది

తాయారు విధవ అప్పగారు కర్టెన్ వెనకాల నిలబడి వున్నది, "వంటయింది భోజనం చేసి వెళ్ళమన రాదూ!" అన్నది

తాయారు అక్కకు సమాధానం చెప్పకుండానే, వెనక్కు తిరిగి వస్తూ, "రైలు ఎన్నింటికి?" అన్నది మంగపతి వంక చూస్తూ

"ఇంకో గంటకు?"

"అయితే భోజనం చేసేయండి అంతా రెడీ!"

"థాంక్యూ సార్ అదేం లాభం లేదు!"

"ఏవో పాపం!"

"అది అంతే సార్!"



"అయితే ఒక్క క్షణం మొఖం కడుక్కొని నేనూ వచ్చేస్తాను వెళ్దాం!"

"గుడ్ ఫైవ్ మినిట్స్ టైం యిస్తున్నాను!"

తాయారు హడావుడిగా లోపలికి పరుగెత్తింది గిరుక్కున మళ్ళీ బయటకువచ్చి, "అలాగే మీ తలుపు దగ్గిరే నిలబడితే జీత మెవరైనా ఇస్తారనుకుంటున్నారేమో అదేం

లేదు కాసేపు ఆ కుర్చీలో కూర్చోండి!'' అంటూనే లోపలకు మాయమయింది

మంగపతి నవ్వుకుంటూ వెళ్ళి కుర్చీలో కూర్చొని అలాగే వెళుతున్న తాయారు వంక ఆప్యాయంగా చూడసాగాడు—తానెంత అదృష్ట వంతుడు కాకపోతె ఎవ్వరూ లేని తనకు తాయారు పక్క భాగంలో అద్దెకు దొరుకుతుంది? అందునా తాయారు తనదవుతోంది?

తాయారు మొఖం తుడుచుకుంటూ చేతిలో బజ్జీల ప్లేటుతో బయటకు వచ్చింది కుర్చీలో కూర్చొని ఏదో పాత పేపరు తిరగేస్తున్న మంగపతి దగ్గరికి వచ్చి పేపరు మీదుగా ప్లేటుంచుతూ, ''ప్లీజ్'' అన్నది

తలెత్తి తాయారు మొఖంలోకి చూచాడు మంగపతి

''ప్లీజ్!'' మళ్లా అన్నది

ఎదురింటి కిటికీ తలుపు చప్పుడవ్వటంతో ఇద్దరి దృష్టీ అటే పడింది సుభద్ర కిటికీ దగ్గర నిల్చొని వున్నది ఒంటి మీద తెలివి లేనట్లుగా పమిట జారిపోతోన్నది

మంగపతి మొఖం తిప్పుకొని తాయారు మొఖంలోకి చూచాడు

తాయారు చిరాగ్గా మొఖం పెట్టి, 'వెకిలి మనిషి!' అన్నది

మంగపతి నవ్వాడు

''ఊఁ వెంటనే తినేశేయాలి! ''

''నీకు!''

''యిద్దరికీ!'' అన్నది చిన్నగా, మురిపెంగా

''గుడ్ ''

''తాయారూ!'' లోపల నుంచి వచ్చిన విధవప్పగారి పిలుపుకు ఆమె తన మాట ఎక్కడ విన్నదో అన్నంత భయంగా తల తిప్పి లోపలికి వెళ్ళి, ఆమె యిచ్చిన మరో ప్లేటు, మంచినీళ్ళ గ్లాసు తీసుకొని బయటకు వచ్చింది

నీళ్ళ గ్లాసు టేబుల్ మీద పెడుతూ, అంత అర్జంటుగా బయల్దేరుతున్నారేం?'' అడిగింది

''అక్కడాఫీసులో కొంపలంటుకున్నయ్యటగాని ట్రైన్ టైం అయింది త్వరగా తెముయ!'' అన్నాడు

ఇద్దరూ రోడ్డు మీదకు వచ్చేటప్పటికి చీకటి చాలా అలుముకుంది యిద్దరూ చెరో రిక్షాలో ఎక్కి స్టేషన్‌కు వెళ్లారు కాని, అక్కడకు వెళ్ళిన రెండు నిముషాల్లోనే తెలిసింది—'తను వెళ్ళవలసిన రైలు అరవై నిముషాలు లేటు!' అని

''ఇప్పుడేం చేద్దాం?'' అన్నాడు గూడ లెగరేస్తూ మంగపతి ''పోనీయ్ ఏదైనా హోటల్‌కు వెళ్దాం పద పెట్టి బెడ్డింగ్ క్లోక్ రూంలో పారేస్తాను!''

''యస్ ప్లీజ్!''

''గూడ్ ''

ఇద్దరూ చెట్టాపట్టాలేసుకు నడుస్తున్నట్లుగా బయిటకు వచ్చారు

''సుభద్రను గూడా తీసుకువస్తే బాగుండేది-కాలక్షేపానికి!'' కవ్విస్తున్నట్లుగా అన్నాడు మంగపతి



తాయారు కోపంగాచూస్తూ. "మరో సారి నాఎదుట ఋభద్ర ప్రసక్తి తీసుకు వస్తే బాగుండదు'" అన్నది

మంగపతి హాయిగా నవ్వాడు "ఇప్పటి దాకా ఆవిడతో రోడ్లు సర్వేచేస్తే ఏ(వీ లేదన్నమాట'"

"నేనేం రోడ్లు సర్వే చేయలేదు ఎంత వెధవ మనిషయినా కొలీగ్ ఎదు రింట్లో వుంటున్నది చీర కొనుక్కుంటా నంటే తోడువెళ్ళాను!" అన్నది బుంగ మూతిపెట్టి

"ఇది తెలుసా నీకు నిన్న వాళ్ళా యన వచ్చాడు!"

"మీకెలా తెలిసింది?"

"రాత్రి ఎవ్వరినో బయటకునెట్టి తలు పేస్తుంటేను-ఎవ్వరా అని ఆరాతీశాను చివరికి తేలింది అతగాడు ఆవిడగారి మెళ్లో మంగళసూత్రం కట్టిన మొగుడని!"

అన్నాడు పెద్దగా నవ్వుతూ

తాయారూ నవ్వును ఆపుకుంటోంది

"మీకెందుకు ఆవిడమీద అంత శ్రద్ధ!"

"రోడ్డుమీద తవాంచుకు పోతున్నా పిలుస్తుండే కవ్విస్తుండే చచ్చేదా?" అన్నాడు అమాయకంగా మొఖంపెట్టి

"అయ్యో! పాపం!" అన్నది మురి పెంగా మంగపతి మొఖంలోకి చూస్తూ

ఇద్దరూ హోటల్లో ఫ్యామిలీ రూంలోకి వెళ్ళి కూర్చున్నారు

"భోజనం చేద్దాం'"

"మాయింట్లో భోజనంకంటే గూడా బాగుంటుందనా ఇక్కడకు లాక్కు వచ్చారు!"

"మనం యిద్దరం కలసి భోజనంచేసి చాలా రోజులయింది ప్లీజ్!"

కళ్లు సగం మూసుకుంటూ. "మీకోరిక ఈడేర్చబోతున్నాం!" అన్నది తాయారు.

"గూడ్ "

సప్లయర్‌కు రెండు భోజనాలు చెప్పాడు. అతడు అటు వెళ్ళగానే. "ఇప్పుడే గదా టిఫిన్ తిన్నది ఒక భోజనం సరిపోదా?" అన్నది—ఎగతాళిగా

"తొందరపడబోకు ఇద్దరం కలిసి భోజనంచేసే రోజులు ముందున్నయి!" అన్నాడు చెవి పట్టుకుంటూ

తాయారు మొఖం సిగ్గుతో ఎర్రబడింది

"ఆఁహాఁ పాపం, ఆశ!"

"ఆశ ఏం నిజమే!"

"మా పెద్దవాళ్ళ పర్మిషన్ తీసుకోవాలండీ సార్!"

"గూడ్ మీఅక్కగారు నాకెప్పుడో గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేశారు!"

"పాపం ఈగూడ్‌గారు ఆమెగ్గారికి కాకాపడుతున్నారా ఏం?"

"ఎబ్బే సుభద్ర ద్వారా ప్రయత్నిస్తున్నాను!"

"ఛ! మరోసారి దాని మాట ఎత్తొద్దన్నానా!"

"ఇంటెదురు మనిషి బయిటకాలు పెట్టటం ఆలశ్యం లక్ష్మీదేవిలా ఎదురుగ్గా నవ్వుతూ నిలబడుతుంది!" అన్నాడు

"పోలిక్కు ఇంకెవ్వరూ దొరకలేదా?"

"సబ్జక్టు మారుస్తున్నావ్!"

ఒక్క క్షణమాగింది "మిమ్మల్ని పెళ్లాడితే మాత్రం మిమ్మల్ని ఆసుభద్ర వదల్దని నమ్మక మేఁవిటి?"

"ఇలాగే అంటుండు ఆసుభద్రతోనే ఏక్షణానో లేచిపోతాను!" అన్నాడు పెద్దగా నవ్వుతూ

"ఛ! సిగ్గులేకపోతే సరి!"

భోజనంచేసి బయటకు వచ్చేటప్పటికి ఇద్దరికీ నవ్వులతోటే ముప్పాతిక భాగం కడుపు నిండిపోయింది

రైలెక్కిం తరువాత—"ప్రతిరోజూ ఓ ఉత్తరం వ్రాయాలి మాష్టారూ!"- చేతిలో చేయి వేయించుకొని మరీ ఇంటికి వచ్చింది

అప్పటికే తొమ్మిదిగంట లయింది ఆకాశం మబ్బును కప్పుకొని నల్లబడిపోయింది గాలి చల్లబడి మీది మీదికి వస్తోంది మసక మసకగావున్న దీపాల వెలుగు నడుమగా తాయారు ఇంటి ముందు రిక్షా దిగింది

ఇంకా ఎదురింటి సుభద్ర ఇంట్లో లైటు వెలుగుతునే వున్నది ఒక్కక్షణం ఆలైటు వెలుగుతున్న గది వంక అసహ్యంగా చూచి "ఛీ పాడుమనిషి" అన్నట్లుగా మొఖం అసహ్యంగాపెట్టి తన గడపలో కాలుపెట్టింది

గేటును తీసుకొని లోపలికివెళ్ళి గేటు మూసి ఘడియవేసింది ఇంకా తన అక్కగదిలో దీపం వెలుగుతునే వున్నది "చదువుకుంటున్నదల్లేవున్నది" అనుకుంటూ వెళ్ళి తలుపుమీదగా చిన్నగా కొట్టింది

తలుపుతీసిన అక్కను చూస్తూనే

ఉలిక్కిపడింది తాయారు

కలవరపడుతూ, "అక్కయ్యా!" అన్నది

తాయారు చటుక్కున వెనక్కి తిరిగింది ఆమె పెట్టుకున్న కుంకుమబొట్టు ఆమె ముఖాన్ని అయస్కాంతంలా భూమి మీదకు లాగుతోంది ఆమె పెట్టుకున్న మల్లెపూలు ఆమె తలమీద పెద్ద బండలా ఆమెను క్రిందకు కృంగదీస్తున్నాయి ఆమె కట్టుకున్న పెద్దంచు పట్టుచీరె సమాధిమీద కప్పిన జలతారు గుడ్డలావున్నది

ఆమెను విచిత్రంగా కళ్ళు పెద్దవి చేసుకుచూస్తూ "అక్కయ్యా!" అన్నది

అక్కయ్య తల అడ్డంగా అటూ యిటూ ఊపింది "ఇవాళ ఇవాళ మా వివాహం అయిన రోజు తాయారు!" అన్నది ఇక నోట్లోనుంచి మాట ఊడి పడలేనట్లుగా గొంతు బిగుసుకుపోయింది

ఆమె దుఃఖాన్ని, గతాన్ని మర్చిపోలేనట్లుగా—తనకు జీవనాధారమయిన కుట్టు ౹షన్ మీదపడి—వెక్కివెక్కి ఏడ్వసాగింది

* * *

"తాయారూ! మీపక్కగదిలో మాస్టారు నబడటంలేదేం రెండు రోజులబట్టీ!" అడి ంది సుభద్ర మూడో రోజు మధ్యాహ్నం ంచ్ టైంలో

"ఎందుకు!"

"కొరుక్కు తినన్లే గాని బాగుం ాడు గదూ పెళ్ళిచేసుకుంటారా?"

"అనుకుంటున్నాం!" అన్నది తాయారు కళ్ళముందు మంగపతి నవ్వుతూ నిల బడ్డాడు తరువాత అతడి అందానికి సుభద్రమాటలు దిష్టి తగులుతయ్యేమో ననిపించగా ఒక్కక్షణం చికాగ్గా సుభద్ర మొఖంలోకి చూచింది.

"పోస్ట్!' ప్యూన్ ట్రేలో ఒక కట్ట ఉత్తరాలుపడేసి వెళ్ళిపోయాడు

తాయారు ట్రే దగ్గరికి ఒక్కదూకు దూకింది ఇవ్వాళ మంగపతి దగ్గర నుండి ఉత్తరం రావాలి·

వచ్చితీరాలి!

ఓహ్ మొత్తానికి ఓ ఉత్తరం వచ్చింది ఇంకెవరు, మంగపతే రాసుండాలి!

గబగబా సీటుదగ్గరకు పరుగెత్తుకువెళ్ళి కుర్చీలో కూర్చుంటూ కవరు చించింది

"మేడమ్!

నన్ను మన్నించాలి ఇలాంటి పని నేను చేయవలసి వస్తుందని కలలోగూడా అనుకోలేదు

నేను మంగపతి మిత్రుణ్ణి ఆయన చేస్తున్న డిపార్టుమెంట్‌లోనే పని చేస్తున్నాను నిన్న ఓ ఘోరం జరిగింది రోడ్డు మీద పక్కపక్కగా మేమిద్దరం నడుస్తున్నాం, అనుకోకుండా ఓలారీ మంగపతిని గుద్దింది ఆయనకు బాగా దెబ్బలు తగిలినయి ఒక కాలుగూడా పోయినట్లే మీకు తెలియబరచమని మంగపతి చెబితేనే మీకీ జాబు రాసున్నాను ఆయన

ప్రస్తుతం ఇక్కడ ఆసుపత్రిలో నే వున్నారు మీరు వీలయినంత త్వరలో వస్తే మంచిది

మీకు ఇలాంటి దుర్వార్తను తెలియ చేస్తున్నందుకు మన్నించమని ప్రార్థిస్తూ

—రామారావ్ ''

''మైగాడ్!'' కుర్చీలో వెనక్కు వాలి పోయింది తాయారు

* * *

తాయారు ఒక్క గంటలోనే యిరవై ఒక్కరోజులు మంచమెక్కిన టైఫాయిడ్ రోగిలా నీరసించిపోయింది

ఇదెక్కడి నిజం?

ఆఫీసులో ఆ ఉత్తరం చూచిన తరువాత ఒక్కక్షణం గూడా కూర్చోలేక పోయింది

''ఏంవైంది ఏంవైంది?'' అంటున్న సుభద్రకు ఒక్క గుక్కలో సంగతంతా చెప్పి సగం రోజుకు లీవులెటర్ రాసి సెక్షన్ హెడ్ టేబుల్ మీద పారేసి వాకిట్లోకి వచ్చి రిక్షాలో కూలబడింది

రిక్షాలో ఆమె ఇంటికి ఎలా వచ్చిందో ఆమెక్కే తెలియదు రిక్షా దిగి మెట్లెక్కి ఇంట్లోకి ఎలా వెళ్ళిందో ఆమెకు తెలియదు తలుపులు తట్టడం తెలియదు తలుపులు తీసిన అక్కయ్యను చూస్తూనే, ''అక్కయ్యా!'' అని బావురుమంటూ మీదకు వాలిపోయింది

''ఏంవైంది?'' అన్నది కలవరపడుతూ తాయారు ఏడుస్తూనే చేతిలోని కవరు ఆమెకు ఇచ్చింది

తాయారు మంచం మీద గుడ్డల కుప్పలా కూలబడి పోయింది ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది ఆమె తల ఆ నిజాన్ని భరించ లేనట్లుగా అటూ యిటూ వూగిపోతోంది

అనూరాధకు ఆ ఉత్తరం చదవగానే అంతా అయోమయ మయిపోయింది! ఏదో తెలియని పెనుభూతం ఆ యింటిని చుట్టి వేసినట్లనిపించగా భయంతో బిగుసుకు పోయి నిల్చున్నది

'ఇదెక్కడి ఘోరం—చక్కగా నవ్వుకుంటూ ఊరు వెళ్ళిన వాడికి శాపంలా ఇదేంవిటి?'

చెల్లెలు మొఖంలోకి భయం భయంగా చూడసాగింది దిగులుగా చూడసాగింది

ఇంకా తాయారు మెలికలు తిరిగిపోతూ మంచం మీద దొర్లుతునే వున్నది ఆమె బెక్కుతోంది

అనూరాధ ఆ యింటికి పెద్ద దానిలా తాయారుకు దారి చూపే దానిలా—ఆమె భుజం మీద చేయి వేసింది ఎగసెగసి పడుతున్న ఆమె గుండెలను ఓదారుస్తున్నట్లుగా చేత్తో రుద్దసాగింది

''చెల్లీ!'' అన్నది అమె కంఠము రుద్ధమయింది దీర్ఘ నిశ్వాసం విడిచి నీరసంగా చెల్లెలు వైపు చూడసాగింది

''చెల్లీ!''

''అక్కయ్యా''

ఒక్క క్షణమాగి, "నా జీవితం ఎలా అర్ధాంతరంగా ఆరి పోయిందో నాకు తెలుసు నీకు తెలుసు, నలుగురికీ తెలుసు ఈనాడు ఒకనాటి ఆశలూ, కోరికలూ, ఆలోచనలూ అన్నీ కలలే అవ్వగా, మిషన్ కుట్టుకుంటూ జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నాను తల్లీ తండ్రీ లేని మనకు, నీకు నేనూ, నాకు నీవూ తప్ప మరెవ్వరూ లేరు అందునా, నా జీవితం అందమయిన విహంగంలా తుళ్ళుతూ ఎగరవలసిన సమయంలో పగిలి ముక్క లయింది జీవచ్ఛవంలా పుట్టిన కారణానికి బ్రతుకుతున్నట్లు బ్రతుకు తున్నాను. నీ ఆనందమే నా ఆనందం అనుకున్నాను తెగి విచ్చలవిడిగా వెద జల్లబడిన నా కోరిక పూసలను నీ జీవితంలో ఏర్చి కూర్చి ఆనందిద్దా మనుకున్నాను. ఊహూఁ " తల అడ్డంగా అటూ యిటూ ఊపింది "భగవంతుడికి మనమీద దయ లేదు .. ఎందుకీ జీవితాలు ఎవ్వరి కోసం బ్రతుకు తున్నాం మనం? "

"అక్కయ్యా!"

"ఒక్కటే చెల్లీ! దుఃఖంలోనూ సంతోషమంటే ఇదే ఇంకా ఆ మూడు ముళ్ళు పడలేదు "

''అక్కయ్యా!'' అదిరిపడి తలెత్తింది

''నిజమమ్మా! నిజం అదే జరిగి వున్నట్లయితే ఈ నాడు ఈ జరిగిన ఘోరానికి మించినది మరొకటి వుండేది గాదు భావి జీవితమంతా వెన్నెలే కను మరుగవ్వంగా భయంకరమైన చీకటితో చుట్టి వేయబడి వుండేది !'' అన్నది చిన్నగా

తాయారు చాలా సేపటివరకూ మాట్లాడ లేక పోయింది బిగుసుకుపోయి అక్కయ్య మొఖంలోకే చూస్తూ వుండిపోయింది కళాహీనమై తెల్లగా పాలిపోయి నట్లున్న అక్కయ్య మొఖంలోకి చూస్తూ వుండి పోయింది

''హార్లిక్స్ కలుపుకు వస్తాను!'' లేచి నిలబడింది అనూరాధ

త్వరత్వరగా అక్కయ్య చేతిని పట్టు కుంటూ, తలెత్తి సూటిగా ఆమె కళ్లల్లోకి చూస్తూ, ''పెళ్ళయింతరువాతే ఇలా జరిగి వున్నట్లయితే ఏం చేసి వుండే దాన్ని?'' అని అడిగింది మరు క్షణంలోనే తన చూపును విశాలమైన ఆమె నుదుటి మీదకు మార్చగా తన మాటలు తనకే ఓ లోతైన బావిలో నుండి వచ్చినట్లుగా వున్నాయి— చివరి సారిగా తడి గుడ్డను బలమంతా ఉపయోగించి పిండినట్లుగా వున్నది

''అదే నేనంటున్నది '' అనూరాధ అయోమయంగా చెల్లెలి మొఖంలోకి చూస్తూ అన్నది

''అవునక్కయ్యా! నేను చెబుతున్నదీ అదే అప్పుడు నేను ఏం చేసి వుండే దాన్ని?'' కొత్త ఊపిరి మాటలకు బలాన్ని చేకూరుస్తోంది,

అనూరాధకు అంతకంటే విపులంగా ఎలా చెప్పాలో అర్థం కాలేదు కాస్త విసుగ్గా చెల్లెలు మొఖంలోకి చూపింది చేయి విదిలించుకుంటూ, ఇంకా తన మొఖంలోకే తదేకంగా చూస్తున్న చెల్లెలు కళ్ళల్లోకి చూస్తూ, ''నీఖర్మ అనుకొని అనుభవించే దానివి!'' అన్నది కరుకుగా

తాయారు చటుక్కునలేచి కూర్చుంటూ, ''ఇప్పుడూ నేను అదే అనుకుంటు న్నాను!'' అన్నది

''చెల్లీ!''

''అవునక్కయ్యా! అసలు మాకు వివాహం కాలేదనే అనుమానం ఎందుకు వచ్చింది నీకు!''

''అది నిజం కనుక!'' విసురుగా అన్నది అనూరాధ

''హూఁ '' తలను ఓ ఓటికుండలా అటూ యిటూ ఊగించసాగింది ''అక్కయ్యా! మనిషి విలువా, మనస్సు విలువా అంతే నన్నమాట ఆయన ఈనాడు ఒక కాలు పోగొట్టుకున్నంతమాత్రాన నన్ను గూడా పోగొట్టుకున్నాడనే అనుకుం టున్నావా? లేదక్కయ్యా ఆయనకు రెండు కాళ్ళుపోయినా ఆయనకు భార్యనే నేను నేను ఆయనను ప్రేమిస్తున్నది ఆయనకాళ్ళను చూచిగాదు మనస్సును చూచి''

''నీ కేమైనా పిచ్చి ఎక్కిందా తాయారూ!'' అన్నది వారిస్తున్నట్లుగా—భయం భయంగా చెల్లెలు మొఖంలోకి చూస్తూ

''లేదక్కయ్యా! మనిషిగా పుట్టినందుకు, మనిషిగా బ్రతుకుదా మనుకుంటున్నాను అంతే,''

''ఈ పుట్టుకలూ బ్రతుకులూ—ఈ వేదాంతమంతా ఇవ్వాళ అందంగానే వుంటుంది అనుభవించే నాడు తెలుస్తుంది!'' విసురుగా అని. ఒక్కక్షణమాగి కంఠం తగ్గించి. ''నేను ఏమిలేనిదాన్నయి ఏడుస్తున్నాను నీవో అవిటివాడిని చేసుకొని అఘోరిద్దువుగాని!'' అన్నది

''అవిటివాడే గాని. ఏ(వైనాగాని ఆయనలేందే నేను బ్రతకలేను నేను లేందే ఆయనా బ్రతకలేడు!''

''శని నెత్తిన కూర్చొని స్వారి చేస్తుంటే ఈలాంటి బుద్ధులే పుడుతుంటయి పెద్దదాన్ని గాబట్టి చెప్పాను వింటే సుఖపడతావ్ నీకంటూ మిగిలిన ఈ ఒక్కదాన్నీ సంతోషిస్తాను కాదంటావా. నీవు అఘోరించడమే గాకుండా నిన్ను చూస్తూ నేనూ ఏడుస్తూ పడివుండవలసివస్తుంది ఆలోచించుకొని మరీ అడుగువేయి. నీవేం పసికూనవు గాదు!'' రుసరుసలాడుతూ లోపలకు వెళ్లిపోయింది

తాయారు పది నిముషాలవరకూ ఏదో లోయలోకి దొర్లిపోతున్నట్లుగా అక్కవెళ్ళిన వైపుకే చూస్తూ కూర్చుండిపోయింది

ప్రపంచమంతా అంధకార బంధురమవ్వగా దారీ తెన్నూ తెలియని దాన్లా అలాగే శూన్యంలోకి చూస్తూ కూర్చుండిపోయింది — అత్యున్నతమైన మనిషి జన్మను పొందినది మానవత్వమున్న మనిషిగా బ్రతకటానికా? లేక స్వసుఖానికి స్వార్థంతో రాక్షసుడయ్యేందుకా?

ఈక్షణాన తనూ దూరమయితే ఇక మంగపతికి మిగిలిం దెవ్వరు?

తాయారు త్వరత్వరగా లేచింది. ఇక ఒక్కక్షణంగూడా ఆలశ్యం చేయటానికి వీల్లేదు అన్నట్లుగా లేచింది రెండు చీరెలు రెండు జాకెట్లుతీసి చేతి సంచీలోకుక్కుకున్నది వంకెకు తగిలించివున్న తాళం చెవినితీసి పెద్దపెట్టె మూతతీసింది దానిలో నుంచి చిన్న రేకు డబ్బాతీసి పది పది రూపాయిలనోట్లు లెక్కపెట్టి తీసుకున్నది. గబగబా తల దువ్వుకొని జడవేసుకొని బాత్ రూంలోకి వెళ్ళి మొఖం కడుక్కున్నది

హార్లిక్స్ గ్లాసును చేతికి అందిస్తూ. ''అయితే నీవు వెళ్ళడానికే నిర్ణయించుకున్నా వన్నమాట!'' అన్నది అనూరాధ

''అవునక్కయ్యా!''

''హూ('' ఒక్క దీర్ఘ నిశ్వాసం విడిచింది ఆమె ''సరే! పెద్దదాన్ననే గౌరవమే నాకుంచనప్పుడు ఇక చెల్లెలు ఎక్కడ? అక్క ఎక్కడా? ఎవరికి ఎలా రాసిపెట్టివున్నదో కానీయ్!'' అగదిలోనుంచి

వెళ్ళిపోయింది—తాయారు చెప్పబోతున్న మాటల్ని గూడా వినిపించుకోకుండా

తాయారు ఇంట్లోనుంచి ఓసంచీతో బయటకు వచ్చేటప్పటికి సరిగ్గా అయిదు గంట లయింది

ఆమె కోసరమే నన్నట్లుగా సుభద్ర ఎదురువచ్చింది

''అయితే నీవు వెళుతున్నావా ఇప్పుడా వూరు?''

''అవును!'' అన్నది దృఢంగా

''నీ వయినా చెప్పు సుభద్రా! దాని జీవితాన్ని నిప్పుల్లో పోసుకోవద్దని చెప్పు చెప్పిచెప్పి నా నోరు నొప్పి పుడుతుంది!'' లోపలనించి సుభద్రను చూస్తూనే కొత్త ఊపిరితో బయిటకు వచ్చింది అనూరాధ

''బాగా ఆలోచించుకున్నావా, తాయారూ!'' సుభద్ర చిన్నగా అడిగింది దగ్గరికల్లావచ్చి చేయి పట్టుకుంటూ

''ఎవరెన్ని చెప్పినా నానిర్ణయాన్ని మార్చుకోవాల్సిన అవసరం నాకు లేదు!'' అంటూనే నాలుగడుగులు వేసింది

లోపల అనూరాధ చివరి ఆయుధంగా ఏడ్పును గురిపెట్టి తాయారుమీదకు వదిలిందిగాని అది తాయారు మనస్సును ఏమాత్రం మార్చలేకపోయింది

సుభద్ర తాయారును అనుసరిస్తున్నట్లుగా రెండడుగులు వేసింది తాయారు ఎదురొచ్చిన ఖాళీ రిక్షాను ఆపి ఎక్కి కూర్చున్నది

సుభద్ర చిన్నగానవ్వుతూ' మీఅక్కయ్య



'రాదమ్మ పెళ్ళి' చిత్రంలో హీరో కృష్ణ మావుళ్ళయ్య రామతారకం గారలు నిర్మించిన ఈ చిత్రంలో శారద త్రిపాత్రాభినయం పెద్ద ఆకర్షణ దర్శకుడు దాసరి నారాయణరావు

ఏమైనా అనుకుంటుందేమోనని ఆమెను సమర్థించానుగాని. నీవు చేస్తున్నపనే హాయి ఓ కుంటివాడు, గుడ్డివాడో మొగుడంటూ పడివుంటే మనకింకే దిగులూ లేదు నాలాగానే అంతా స్వేచ్ఛే నీకు ఆల్ ది బెస్ట్!''' నవ్వుతూ చేయూపింది

ఆమె మాటలకు తాయారు చురకత్తిలా చూస్తూ, ''సుభద్రా! దేవుడనే వాడంటూ వుంటే, నీవు పురుగులు పడిచస్తావ్ అలా చావాలనిగూడా కోరుకుంటున్నాను!'' అన్నది అంతకుమించి మరుమాట ఆమె నోటివెంట పగల్లేదు — క్రోధాగ్నిజ్వాలలతో ఆమె రెండు కళ్ళూ మండిపోతున్నాయి

సుభద్ర ఫక్కున నవ్వేసి, తల ఎగరేసింది! ★

వస్తుగుణ విశేషములు

సుగుణ

కొత్తిమిరి

ధనియాల మొక్కల ఆకునే కొత్తిమిరి అందురు ఈ యాకు సువాసన కలిగి రుచిగా నుండును త్రిదోషహరమైనది శ్రమ, భ్రమ, విదాహము, పైత్యము, శ్లేష్మము, వాతము మొదలైన వానిని పోగొట్టును జీర్ణమును గావించును మేహ శాంతి యిచ్చును మెదడులోని వేడిని పోగొట్టును

కొత్తమిరాకు నూరిన ముద్ద కుంకుడు కాయంత ముద్ద లోపలికి పుచ్చుకొనిన నిద్రను కలుగజేయును ఈ యాకు వాడుటవలన పొట్టలోని వాతమును శిరస్సున కెక్కనీయదు

ఆవు నేతిలో కొత్తిమిరాకు వెచ్చజేసి కండ్లకు కట్టిన నేత్ర వ్యాధులు తగ్గును ఈ యాకు కషాయము పుక్కిలించిన నోటి పూత, పంటి నొప్పి తగ్గును ఈ కషాయములో కొద్దిగ చక్కెర కలిపి త్రాగిన ఆకలి పుట్టును ఈ యాకుకు మలబద్ధము మూత్ర బంధము పోగొట్టు గుణము కలదు

ఆకుకూర లన్నిటిలోను శ్రేష్ఠమైనదీ కొత్తిమిరి తోటకూరవలె కూర చేయవచ్చును పులుసు, చారు కూరలలో వాడవచ్చును పదార్థములకు రుచి, సువాసన కలుగును ఈ యాకు పచ్చడి నోటికి రుచిగాను, ఆరోగ్యకరముగను ఉండును

క్యాబేజి పువ్వు

క్యాబేజి పువ్వు తీపి రుచి కలిగియుండును చలవచేయును సెలాడ్స్‌తోగాని కూరగగాని ఎలా వాడినను చలవచేయు గుణము కలది మెదడులో నుండెడి వేడిని తగ్గించును

క్యాబేజి ఊరగాయకూడ పెట్టవచ్చును ఇది చాలా రుచిగా నుండును దేహపుష్టిని, రక్త వృద్ధిని కలిగించును మద్యపానము వలన కలిగిన బుద్ధి మాంద్యమును పోగొట్టును నిద్రను కలుగజేయును మూత్రమును జారీచేయును తేలికగా జీర్ణమగును కఫమును రక్తదోషమును పోగొట్టును జ్వరమునకు కూడ పథ్యకారిగ ఉపయోగించవచ్చును క్యాబేజి పువ్వు గడ్డలకు నూరి కట్టినను త్వరగ పక్వపరచును త్వరగా బాధను పోగొట్టును ★

★ 'మొదటి సంతానం కలగటంతో భార్యాభర్తల సంబంధం మరింత బలపడుతుందా?'' అనే ప్రశ్నకు ఒక మన స్తత్వవేత్త జవాబు యిది 'తప్పకుండా ఇప్పుడు దంపతులకు ఒక శత్రువు దాపరించటంతో, ఆ శత్రువును ఎదుర్కొని నిలిచేందుకు వారి సంబంధం బలపడక తప్పదు!''

'హీరో దొరబాబు' కి ముప్పై ఏళ్ళు!

శ్రీ నాగేశ్వరరావు కాదు పద్మశ్రీ నాగేశ్వరరావు. నటుడు నాగేశ్వరరావు కాదు నటసామ్రాట్ నాగేశ్వరరావు ఆయనే తెలుగు చలనచిత్రసీమకు గర్వకారకుడైన నాగేశ్వరరావు అక్కినేని.

'అక్కినేని నాగేశ్వర్రావు ఎక్కలేని ఎత్తుల్లేవు' అన్న మాట యీనాటిది కాదు. ఏనాడో 'జ్యోతి' చెప్పిన సత్యం. ఎక్కలేని ఎత్తులెన్నో పట్టు(దల) విడువక ఎక్కేస్తూ 'హీరో'గా తన నటజీవితం ముప్పై ఏళ్ళ వయసు చేరుకొన్న సందర్భాన మద్రాసు ఫిలిం జర్నలిస్ట్స్ ఫ్రాటర్నిటీవారు ఆ మహా నటుడ్ని అభినందించారు. ఉడ్‌లాండ్స్ హోటల్‌లో జరిగిన యీ సభ విద్వాన్ విశ్వం అధ్యక్షతన జరిగింది. నాగేశ్వరరావు గురించి వక్తలు మాట్లాడినవి యీ క్రింద పొందుపరుస్తున్నాము

'నాగేశ్వర్రావుకు నటన చేతకాదు- ఆయన పాత్రలలో జీవిస్తారు తప్ప నటించినట్లు కనిపించరు—పి పుల్లయ్య

'నాగేశ్వర్రావు రిటైరవడు-కనీసం ఓ సంవత్సరంపాటు ఇంటర్నేషనల్ స్టార్‌గా హాలివుడ్‌లో ఉండటం తథ్యం' పేకేటి శివరాం

'నాగేశ్వర్రావు కాసు కోసం గాక పూర్తిగా కళ కోసంగా చిత్రాలు నిర్మించాలి'—వి ఎ కె రంగారావ్

'30 ఏళ్ళు హీరోగా నిలబడిన నటుడు ప్రపంచంలో ఒక్క నాగేశ్వర్రావే!' —బొమ్మకంటి సుబ్బారావు

తనకుజరిగిన అభినందనకు కృతజ్ఞతలు చెప్తూ నాగేశ్వరరావు ''నేను నటుడినే సినిమాలలో నటిస్తాను నిజజీవితంలో నటించలేను డిప్లొమసీ తెలియదు నాకు 30 సంవత్సరాలు ఉండటమూ నూట డెబ్బై సినిమాలలో నటించడమూ ముఖ్యంకాదు మనకూ, ప్రేక్షకులకూ తృప్తినిచ్చే ఎన్ని సినిమాలలో నటించామన్నదీ ప్రధానం నాకు జబ్బు చేయలేదు యాభై ఏళ్ళ వయసుగలవాడిని 25వ ఏట నటించినంత 'ఓపిక' గా ఎలా నటించ గలను? జర్నలిష్టుల తెలివి తక్కువ, స్పెల్లింగు తెలియని అజ్ఞానం కారణంగా డాక్టరు ఏదో చెప్తే కేన్సర్ అని రాశారు అయితే నేనిదివరకే పేపర్లలో చాలాసార్లు 'పోయాను' నేను రిటైరవ్వాలన్న ఉద్దేశ్యం లేదు నటుడికి రిటైర్మెంటు లేదు ఇటీవల 'నటన'



'దొరబాబు'గా నాగేశ్వరరావు

ముఖంతో కాక ఎక్కువగా కాళ్లూ, చేతులూ, వేళ్ళూ ఇతర అంగాలతో చేసే స్తున్నారు నటనాయుద్ధానికి ప్రధానాయుధం ముఖం ఆ ముఖంతో యుద్ధం చేసేవాళ్ళు కావాలి నాగేశ్వర్రావు లాగా గెంతులేస్తూ, డాన్స్ స్టెప్స్ లేస్తూ నటు డవాలని కోరుకో కూడదు విమర్శను నే నెప్పుడూ లైక్ చేస్తాను జర్నలిస్టులు నన్నీవిధంగా సత్కరించి నందుకు కృత జ్ఞుడిని," అన్నారు

ధర్మపత్నిలో 1940 లోనే చిత్రరంగ ప్రవేశం చేసిన నాగేశ్వరరావు హీరోగా నటించిన మొదటి చిత్రం 'శ్రీ సీతారామ జననం' (1944) ఆ తర్వాత నటనలో ఉన్నత శిఖరాల్నధిరోహిస్తూ నాగేశ్వరావు ప్రయాణంచేసిన మార్గంలో ప్రేక్షకులకు మరువరాని అనుభూతి నందించిన చిత్రా లెన్నో వున్నాయి అందుకే దేవదాసంటే నాగేశ్వర్రావని గుర్తురావడం! అందుకే నాగేశ్వర్రావంటే బాటసారి గుర్తుండడం! విప్రనారాయణగా, మిస్సమ్మలో నవ్వించే పాత్రలో,తెనాలిరామకృష్ణుడిగా, అభిమన్యు డిగా (మాయాబజార్), అమర ప్రేమి కుడు మజ్నూగా నటనలో వైవిధ్యాన్ని ప్రస్ఫుటంగా చూపిన 'ఇద్దరు మిత్రులు'గా జీవించాడు నాగేశ్వర్రావు

నటుడుగానే గాక మనిషిగా ఉత్తమ వ్యక్తిత్వాన్ని సంతరించుకొని మహా మని షిగా రూపొందిన నాగేశ్వరరావు నటుడిగా, మంచి మనిషిగా సాధించనున్న మరికొన్ని విజయాల కొరకై ఎదురు చూద్దాం

—వేమూరి సత్యనారాయణ

కత్తుల బోను

కదిత్తే చాలు
కుత్తుక కత్తిరించబడే
కత్తుల బోనులో
బంధించబడ్డాను
అయినా నాకు తెలుసు
ఇంకెంత కాలమో
ఈ బానిసత్వం వుండదని
నాలోని ఆత్మ చైతన్యం
ఇనుప తీగల వలలో చిక్కినప్పటికీ
లెక్కలేని వేగంతో
పరిభ్రమించే ఫ్యాను చక్రంలా
తిరుగుతోంది!
పేదకోపం పెదవికి చేటని
నా నోటికి వేసిన
తాళం కప్ప
తుప్పు పట్టి విడిపోతున్నది
పాతాళంలోకి ఊడలు దిగి
ఆకాశంలోకి కొమ్మలు సాచిన
మర్రిలాంటి మేడల నీడన
మల్లె తీగలాంటి
పూరి కొంపలోంచి
పూరింపబడే
విప్లవ శంఖ ధ్వని
కలవారు
లేనివారు కోసం
కట్టించిన ఈ
కత్తుల బోనును ఢీకొని
తుత్తునియలు చేస్తుంది
నాకు నాలాంటి వాళ్ళకు
నవ్వటాన్ని నేర్పుతుంది!

—కె ప్రకాశరావు



'ప్రశస్తమైన లంక పొగాకు చుట్టలు అమ్మబడును'

బోర్డు దగ్గర ఆగాడు ఒక వ్యక్తి

షాపులో ముగ్గురు వ్యక్తులూ అతనివేపు చూశారు

మడత నలగని మాసిన సిల్కు-చొక్కా, ఎమ్మెల్యే పంచె ధరించాడా వ్యక్తి. గిరజాల జుట్టు - లోతైన కళ్లు చేతిలో ఫిడేలు పెట్టె.

'నిజంగా మంచి చుట్టలేనా ఇక్కడ అమ్మేవి?' అని సందేహం వచ్చిన వాళ్లాగ బోర్డు వేపు దీక్షగా చూస్తున్నాడతను

—ఇచ్చట గుంటూరుజిల్లా చేబ్రోలు పొగాకుతో తయారుచేసిన చుట్టలు, గోదావరి లంకల పొగాకు చుట్టలు, రాప్సబెరీ, హవానా రకములు విదేశీ చుట్టలు మొదలైన పలు రకముల చుట్టలు హోల్‌సేల్ మరియు రిటైల్‌గా అమ్మబడును ధరలు సరసము—

అని బోర్డు రెండోపేరాలో వుంది

మూడో పేరాలో ఇంకొంచెం చిన్న అక్షరాలతో - ప్రశస్తమైన మద్రాసు నశ్యము ఇచ్చట కంపెనీ ప్యాకింగులలో లభించును—అనుంది

వచ్చిన వ్యక్తి అన్ని సందేహాలు తీరి

'ముగ్గురు మూర్ఖులు' చెప్పిన సినిమా కథ!



ముగ్గురు మూర్ఖులు చెప్పిన అనగనగా ఒక తండ్రి నవల ఇప్పుడు అదే పేరుతో చలనచిత్రమై మీ ముందుకొస్తూంది నిర్మాత, కథకుడు మహేష్. సి. యస్. రావు దర్శకుడు. ఆ చిత్రంలోని ఓ చిత్రమయిన సన్నివేశం తాలూకు ఛాయా చిత్రం ప్రక్కనుంది.

* నట్టు దుకాణంలోకి నడిచాడు

'చుట్టలు కావాలా బాబూ'

వచ్చిన వ్యక్తి తల నిలువుగా ఆడించి, జేబులో చిల్లర తడుముకొని 'పది చుట్టలిస్తారా' అన్నాడు భీతిగా

దుకాణంలో ముగ్గురున్నారు ఒక ఆసామీ పట్టు చొక్కా వేసుకుని దానిమీద జరీ ఖండువా వేలాడేశాడు అతను చిరునవ్వు నవ్వేడు

మిగతా ఇద్దరూ మాట్లాడేరు

'పదేనా?'

'మీరేదో టోకు బేరం తగిలిస్తారనుకున్నాం బాబూ'

'పోనీ ఒక కట్ట తీసుకోరాద్సార్?'

'కట్టలో ఎన్నుంటాయి?'

'పాతిక'

'పాతికంటే పాతిక్కాదు ఇరవయెనిమిదుంటాయి.'

'తక్కువివ్వరా?'

'లేదండి'

హఠాత్తుగా జరీఖండువా ఆసామీ కలగజేసుకున్నాడు 'పోనీ కట్టవిప్పి పది ఇవ్వండిరా'

వచ్చిన వ్యక్తి పది చుట్టలు పుచ్చుకుని డబ్బులిచ్చేడు

'చిల్లరగా అమ్ముతారని రాసుంది, బోర్డు మీద' అంటూ అతను ఓ చుట్ట వెలిగించేడు ఇంకో చుట్ట తీసి షాపు యజమానిలా ఉన్న అతనికి అందించబోయాడు

'ఒద్దు సార్'

'అలవాట్లేదా?'

'అలవాట్లేక కాదు ఒద్దుంచండి '

వచ్చిన వ్యక్తి చిరునవ్వుతో తొమ్మిది చుట్టలూ కమీజు పక్క జేబులో పెట్టేశాడు 'మిఠాయి దుకాణం పెట్టాడు చూశారూ, రామయ్య అతను మిఠాయి తినడు మీరూ చుట్టల దుకాణం పెట్టేరు కాని చుట్ట కాల్చడానికి మొహమాట పడుతున్నారు '

'అమ్ముకునే వొస్తువు వాడుకుంటే యెలాగ సార్?'

'అలాగనుకుంటే బట్టలు కొట్టు వాళ్ళంత యేమైపోవాలి?' అని చిరునవ్వు నవ్వేడు చుట్టలు కాలుస్తున్న వ్యక్తి 'అయితే చిల్లర బేరం లేదన్న మాట పాపం నాకోసం కట్ట విప్పేరు

'చిల్లరగా అంటే సింగిలు కట్ట అన్న మాటండి టోకు అంటే పాతిక్కట్టలూ యాభై కట్టలూ ఆ విధంగా—'

'పోనీ మిగిలిన డబ్బు లిచ్చేస్తాను, ఆ విప్పిన కట్ట ఇచ్చెయ్యండి నా మూలంగా మీకెందుకు నష్టం?'

'అబ్బెబ్బే, అదేపాటి నష్టమండి— అయినా అవీ మీలాగే ఎవరో కొనుక్కుపోతారు '

మళ్ళీ రెండు దమ్ములు లాగేడు వచ్చిన వ్యక్తి 'షాపు పెద్దదేనే! అని బెంచీమీద కూచున్నాడు

షాపు పెద్దదే అద్దాల బీరువా ఒకటి ఓ వేపుంది రెండో వేపూ మూడో వేపూ వున్న గోడలకి ఫిక్స్ చేసిన షెల్ఫు లున్నాయి అన్నిటినిండా రకరకాల చుట్టల కట్టలు లేబిల్సు అంటించి పాకింగు చేసి వున్నాయి నశ్యం డబ్బాలు సైజువారీగా పేర్చున్నాయి పైన సీలింగు ఫాన్ తిరుగుతోంది షావుకారు కాగితాలు ముందేసుకుని లెడ్జర్ ఒకటి తణిఖీ చేసుకుంటున్నాడు వెనక వేపు గోడకి చిన్న రెక్క తలుపు లున్నాయి ఫేక్టరీ—అని ఇంగ్లీషులో వో బోర్డూ 'అనుమతి లేనిదే లోనికి రారాదు' అని తెలుగున ఒకటీ వున్నాయక్కడ

'ఏ మాత్రం వుంటుం దేమిటి, వ్యాపారం

'ఏ మాత్రమో యేమండి పది పదిహేను వేలుంటుందండి?'

'ఏమిటి, చుట్టలే?'

ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుములేదు! మీరు తప్పక బహుమతిని పొందగలరు!

సహాయము కొరకు నమూనా మొత్తం 72

23	22	27
28	24	20
21	26	25


మొదటి బహుమతి రాజ్ దూత్ మోటారు సైకిలు లేక టెలివిజన్ సెట్, రెండవ బహుమతి ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమేరా, మూడవ బహుమతి (100) రు 275/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే! ప్రతి కుటుంబానికీ జీవితకాలపు బహుమతి.

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది.

21 (ఇరవైఒకటి) నుండి 29 (ఇరవైతొమ్మిది) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 75 (డెబ్భైఅయిదు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించవలెను బహుమతి గెలిచినవారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను ఎంట్రీలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పంపవలెను ఫలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపవలెను.

ముగింపు తేది 30-8-74 ఫలితముల తేది 31-8-74

Director, WELFARE AGENCIES (MJM - 75)
P O Box No 1358, Delhi-6



'జ్యోతి మేనేజింగ్ ఎడిటర్ శ్రీమతి లీలావతీ రాఘవయ్యగారి కుమార్తె చి॥ శాంతిసిరికి, శ్రీ కొసరాజు సుబ్బారావుగారి ప్రథమపుత్రుడు చి॥ రవీంద్ర బాబుకు, మద్రాసులో మే 19 న వివాహం జరిగింది ఆ సందర్భంలో ఉపన్య సిస్తున్న మహాకవి శ్రీశ్రీ, వివాహకార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రభ వారపత్రిక సంపాదకులు విద్వాన్ విశ్వంగారుకూడా చిత్రంలో వున్నారు

'కాదండి రూపాయలండి'

'ఏడాదికా?'

'ఏడాదికైతే ఏం గిట్టుతుందండి నెలకే!'

'అయ్ బాబోయ్! అంటే, పైవాళ్ళకి పంపుతారా?'

'లేకపోతే? ఈ వూళ్ళో అంత అమ్మకం వుందా? అదిగో ఆ కాయి తాలన్నీ పైనించి వచ్చిన ఆర్డర్సేనండి'

'ఓ!'

మరెండు దమ్ములు లాగి, వచ్చిన వ్యక్తి లేచాడు, 'ఊళ్లో కొంచెం పనుం దండి, వెళ్తాను' అన్నాడు

'అయ—'

'నా ఫిడేలు పెట్టె ఇక్కడ పెట్టి వెళ్ళొచ్చాండి? మళ్ళీ వొచ్చి తీసుకుంటాను—'

'అయొ, దానికేముందండి అలాగే ఆ మూల బల్లమీద పెట్టండి రాత్రి ఎనిమిది లోగా ఎప్పుడొచ్చినా సరే—'

'అబ్బె అంతవరకూ యెందుకు—వో గంటలో రానూ?'

* * *

అరగంట అయింది

'ఏమండీ—చేబ్రోలు పొగాకు చుట్టల దుకాణమంట, ఇదేనా?' అంటూ వచ్చాడు,

ఒక వ్యక్తి

పొడుగ్గా వున్నాడు బట్టతల చేతిలో నలుచదరం ఆకారంగా వ్యాపించగల కేన్వాస్ సంచీ వుంది

'దయచేయండి, ఇదే——'

'మాది క్రిష్ణాపురమండి మా బావగారి కక్కడ కొట్టుంది మీ దగ్గిరేగా, కొనేది ఆయన?'

'ఎవరు, సుబ్బయ్యగారా?'

'మరే '

'బాగున్నారండి సుబ్బయ్యగారు?'

'ఏం బాగులెండి ఎడంచెయ్యింకా స్వాధీనంలోకి రాలేదు '

'అలాగా, అదెప్పట్నుంచండి?'

'పదిహేనురోజులవటంలా? —— మీకు తెలుసన్నాదే '

'సుబ్బయ్యగారు తెలీకపోవ మేంటండి కాని ఇలా అని తెలీదు అందుకే గావును, కిందటిమాటు కూడా ఎవర్నో పంపేరు '

'పెద్ద కట్టలు కావాలండి రెడీగా వున్నాయా?'

'ఓ! ఏమాత్రం కట్టించమంటారు?'

'ఆయనగారైతే యాభై కట్టలు తెమ్మని రాశాడు పైకం అంత తేలేదు ఇరవై కట్టండి '

'ఆయనగారి దగ్గర్నుంచి ఉత్తరం వుంటే యాభై సప్లయ్ చేస్తామండి పై కావి కేముంది, మేం వసూలు చేసుకుంటాం——'

'అలా వద్దులెండి నా కెందు కొచ్చిన గొడవ ఇరవై కట్టండి చాలు.'

డబ్బుఇవ్వడం జరిగింది ఇరవై పెద్ద కట్టలు నీట్‌గా ప్యాక్‌చేసి సంచిలో పెట్టాడు కుర్రాడు

ఈ లోపుగా వచ్చిన ఆసామీ షాపులో కొంచెం పచార్లుచేసి మూల బల్ల మీద వున్న ఫిడేలు పెట్టెమీద చెయ్యేశాడు

'మీరు ఫిడేళ్ళు కూడా అమ్ముతున్నారా?' అని సరదాగా నవ్వేడతను

'అబ్బే, లేదండీ ఇంతకు ముందే ఎవరో చుట్టలు కొనుక్కొని మళ్లీ వస్తానని అక్కడ పెట్టి వెళ్లాడు '

వొచ్చిన వ్యక్తి స్వతంత్రంగా ఫిడేలు పెట్టె తెరిచి ఫిడేలు బయటికి తీశాడు. 'బాగానే వుందే - వాయించాడా?'

లేదన్నట్టు తలవూపారు కుర్రాళ్ళిద్దరూ.

పెద్దమనిషి ఫిడేలు తీగలు సెట్‌చేసి వాటిమీద కమాను నడిపించి కుంయ్ కుంయ్ మనిపించాడు మొదట నింపాదిగా శబ్దం ఎలావుందో చూడ్డానికి వాయించి నట్టు కానిచ్చి తరవాత మంచి విద్వాంసుడి ధోరణిలో ఫిడేలుని గుండెకి అనించి కళ్లుమూసుకొని రెండునిమిషాలపాటు నాద సృష్టి చేసేడు పరవశించి, కళ్లు తెరిచి కమానూ ఫిడేలూ సెట్లో పెట్టేసి మళ్ళా కళ్ళుమూసుకొని ఫిడేలుకి నమస్కారం చేసేడు

'మంచి సరుకు జెర్మనీది ఇప్పుడిలాంటివి రావడం లేదు కొన్నాళ్ళనించి ఇలాంటిది కొందామనుకుంటున్నాను అమ్మితే బాగుణ్ణు' అన్నాడు

షాపులో వారెవరూ మాటాడలేదు

'ఎక్కడుంటాడు, ఆయ నెవ రో? తెలుసా?' అనడిగాడు మళ్లీ

'ఏమాత్రం వుంటుందండి,?' అని షాపు యజమాని అడిగాడు

'ఏమాత్రమో యేమండి? అయిదు వేలుంటుంది, ఎంత చచ్చు సంభావనైనా' అని మళ్లీ పెటెతెరిచాడు ఆసామీ 'ఈ వుడ్ - ఇది ఇచ్చే నాదం దేశవాళీ సరుక్కెలా గొస్తుందండి? సామాన్యమైంది కాదిది ఏ ద్వారం వెంకటస్వామినాయుడు గారింట్లోనో కొట్టేసివుంటాడు తప్ప- అసలిక్కడ ఇలా వదిలేసేదంటే ఆ దౌర్భాగ్యుడెవడో, దీని విలువ, పవిత్రత తెలిసినవాడిలా లేడు!'

షాపులో ముగ్గురూ ఆశ్చర్యంగా చూశారు

'ఆయనెవడో మళ్ళా వస్తాడంటారా! వస్తే నన్ను కలవమని చెప్తారూ, కాస్త? పోనీ, నే నిక్కడ వోగంటకూర్చోనా?'

దానికి షాపులో వాళ్ళెవరూ ఏమీ అన్లేదు

'ఆల్ రైట్ నేను హోటల్ తిరుమలాలో మూటఒకటో నెంబర్ రూమ్‌లో వుంటాను కొద్దిగా చెప్పండి అతనొస్తే-' అని వెళ్లాడతను

* * *

ఒకగంట అయింది

ఫిడేలు గల ఆసామీ వచ్చి 'సారీ - అరగంటలో వొచ్చేద్దా మనుకున్నాను ఆలస్యమైపోయింది' అన్నాడు

తిన్నగా మూలబల్ల దగ్గరకెళ్ళి 'థాంక్సండీ ఈ లంపటాన్ని మీ రింతసేపూ వుంచినందుకు' అని ఫిడేలుపెట్టెతీసుకొని వెళ్ళిపోబోయేడు

'మాట - ఆగండి' అని షాపుయజమాని ఆపాడు 'మీ ఫిడేలు అమ్మేస్తారా?'

'అబ్బే లేదండీ - అక్కడా అక్కడా పాఠాలుచెప్పి పొట్ట పోసుకుంటున్నాను దీన్ని కాస్తా అమ్మేసుకుంటే ఏమిటి తినాలి?'

'అదికాదు లెండి' షాపు యజమాని చిరునవ్వుతో అన్నాడు 'మంచిబేరం వచ్చిందనుకోండి వదిలేస్తారా?

'ఎంతమంచి బేరమైనా వదిలెయ్యాలి, నా బతుకుతెరువే అమ్మేసుకుంటానా?'

'ఎవరైనా - మాటవరసకి అంటున్నాననుకోండి - ఓ ఐదువందలిస్తామని వచ్చేరనుకోండి-'

'మీ పిల్లలకి సంగీతం చెప్పిస్తున్నారా యేమిటి?

షాపాయన చిరునవ్వు నవ్వాడు

'సరే కానివ్వండి సరస్వతీకటాక్షం'

ఐదువందల రూపాయలు చేతులు మారాయి

* * *

'నాదతరంగ శాస్త్రిగా రున్నారా?'

'నేనేనండి ఏంపని? వీణా వయొలిన్ ఏమైనా కొంటారా?'

'కొనడం కాదండి వయొలిన్ ఒకటుంది ధర కడ్తారని'

'తియ్యండి'

'ఇది - పాపం ఎవరో బతుకు జరక్క ఇచ్చేస్తానంటున్నాడండీ చవగ్గావస్తే కొందామని_'

• •

• •

'వందరూపాయ లివ్వచ్చండి'

'అంతే నంటారా?'

'కాకపోతే మరో పది చేతులో పెట్టండి అంతకంటా లేదు'

'నూట పాతికయినా చెయ్యదంటారా?'

'చెయ్యడానికి ఏముంది? ఏదో బతుకు గడవక ఇస్తున్నా డన్నారుగా, పిల్లలకి వయొలిన్ చెప్పిస్తారుగావును అలాంటప్పుడు వోపదిరూపాయలు అయితేనేం, ఇఐతేనేం ఇచ్చెయ్యండి నూట పాతిక్కిమించి ఏమీ ఇవ్వబోకండి'

* * *

'ఈ హోటల్లో నూట ఒకటో నెంబర్ రూమ్‌లో-'

'ఇలారండి ఇలారండి-'

'నవ్వుతారేం-నూట ఒకటో నెంబర్ రూమ్‌లో అని అడిగితే-'

'ఏంలేదు లెండి ఆ యమ్మాయి మా హోటల్లో దిగినప్పట్నుంచి ఆమెకీ ఖాళీ లేదు మా హోటలుకీ ఖాళీలేదు-'

'అమ్మాయా?'

అవునండీ-సామ్రాజ్యం అని - రాజమండ్రి రికార్డింగ్‌డాన్స్ ట్రూప్‌లోది - ఆమెకోసం గాదూ మీరొచ్చింది?-'

'నూట ఒకటో రూమేనా?'

'అవునండీ - ఇవాళ అనకాపల్లి నూకాలమ్మ తిర్నాలకి వెళ్ళింది రేపు సాయంకాలం దిగుతుంది రేపొచ్చి మాట్లాడుకోండి'

* * *

కొన్నేళ్లుండాలిగాని ఎన్ని అమ్ముతున్నార్రా బాబూ!'

★★★

ఈ నెల విడుదలలు

పాలిడార్ విడుదలలు కోకొల్లలు పాశ్చాత్య వాద్యగాత్ర సంగీత విభాగాలలో పాలిడర్ అద్వితీయమని ఘంట వాయించి చెప్పవచ్చు టూకీగా కొన్నిటి పరిచయం

ది న్యూసీకర్స్ స్టీ ఎల్ పి 2383 166 సీకర్స్‌కి పాప్ ప్రపంచంలో వుండే స్థానం మరెవ్వరికీ లేదని చెప్పవచ్చు యువతరం వారికి వలసిన మార్దంగిక మర్దనమూ పెద్ద తరం వారికి వలసిన మార్దవమూ సరియైన పాళ్ళలో మేళవించగలగడమే వీరి ప్రత్యేకత మొదటనే వున్న రైలుబండిపాట సుతిమెత్తని ఏంజల్ ఆఫ్ ది మార్నింగ్ పన్నెండు చక్కని వాటిలో రెండు అధిక చక్కనివి గాత్ర బృందం

జేమ్సులాస్ట్ పోల్కా పార్టీస్టీ ఎల్ పి 2371 313 పోల్కా అన్నది ఒకవిధమైన బాల్‌రూమ్ డాన్స్ పేరు ఈ పద్ధతి నృత్యంగా ప్రచారంలో లేకపోయినా జేమ్స్ వాద్య బృందం ద్వారా బహుళ ప్రజాదరణ పొందినది దానికి కారణం యీ లయగతిపై ఆ బృందం సంపాదించిన సౌందర్య సమేతమైన అధికారమే ఒకదాన్ని మించి ఒకటున్న డజన్ పాటల్లో నాకు నచ్చినవి అన్నాలీసా, బ్లూపోల్కా, టాయ్‌క్లాక్ వాద్య బృందం

కైవార్మర్ సమ్మర్ డాన్సింగ్ స్టీ ఎల్ పి 2371 420 వేసవి వేడుకలు యే శీతవేళైనా కావాలంటే ఈ రికార్డు వినాలి పెర్ఫిడియో, సిబొని, బాలిహై లోలో వేడిని పుట్టించి యెటువంటి చలినైనా ఆమడదూరానికి పారద్రోల గలవు వాద్యబృందం

వీరేంద్రకుమార్ మాథుర్ సరోద్ ఎల్ పి 2450 010 చిన్న వయస్సులోనే కీర్తిశేషుడైన యీ సరోద్ వాద్యకారుడు ఫక్తు శాస్త్రీయ వాద్యకారుడే అయితే యీ రికార్డు రెండు పక్కలా వినిపించిన సుమారు ఇరవై రాగాల మాల హిందూస్థానీ శాస్త్రీయ సంగీతమంటే అట్టే పరిచయం లేనివారినీ మురిపించే తీరున వున్నది వాద్యం

శాంతాసుబ్రహ్మణ్యం పాడిన దీక్షితార్ కృతులు ఎల్ పి 2392 813 వాణీ జయరాం అక్క యీ శాంత పాడిన పాటలు మంగళకైశికిలో 'శ్రీ భార్గవి,' శంకరాభరణంలో 'శ్రీ దక్షిణామూర్తే,' మోహనలో 'నరసింహ ఆగచ్ఛ' అమీర్ కల్యాణిలో 'పురహర నందన' అరుదైన రాగాలకూ, కీర్తనలకు స్వరూపాలను తెలుసుకొనటానికి మంచి మార్గం

లిటిల్ జిమ్మీ ఆస్మాండ్ కిల్లర్ జో స్టీ 2315 157 ఈ పన్నెండు పాటలు పదేళ్ళు నిండని గుంటడు జిమ్మీ పాడినవే అంత చిన్నాడు ప్రేమ గురించి గుండెల్లో గుబులు గురించీ పాడవచ్చా అన్న మీమాంస వదిలి వింటే ముక్కుమీద వేలేయించగలిగాడు.

షమీమ్ అహమద్ సితార్ రెండు

ఎల్ పి లు 2450 009—2392 810 ప్రఖ్యాత పండిత రవిశంకరుని ప్రియ శిష్యుడీ వయసులో యువకుడూ, ఆకర్ష ణలో రూపసి, వాదనలో నేర్పరి బేహగ్, లలిత రాగాలు మొదటిదానిపై, వాచస్పతి, హమీర్ రెండవదానిపై వున్న రాగాలు

ది సావేజస్ - బ్లాక్ స్కార్పియో ఎల్ పి 2392 814 ఈ రికార్డు కవరుకోసం కొనవచ్చు అంత అద్భుతంగావుంది ఎరుపు, నలుపు, వెండిరంగుల్లో ఒక పది పాటల్లో ది సావేజస్ బృందం ప్రత్యే కత తెలుస్తూనే వుంది నన్నలరించినది సదరన్ మేక్, అయితే అలరించినది యూవ్ గాట్ ఫ్రెండ్'

లక్ష్మణ్ ప్రసాద్ జైపూర్‌వాలే - హిందుస్థానీ గాత్రం ఎల్ పి, 6405 601 గత నాలుగు దశాబ్దాలుగా పాడుతున్న లక్ష్మణ్ ప్రసాద్‌కి సాధారణ ప్రజల ఆద రణ లభించకపోయినా అతని గాత్రమంటే పడి చచ్చేవాళ్లు పెద్ద పెద్ద విద్వాంసుల లోనే యెందరోవున్నారు మూడు రకాల మల్హార్ రాగాలలో వీరు వినిపించిన విన్నాణం విజ్ఞులకే విదితం

మన్‌హర్-సంత్‌వాణీ ఇ పి, 2221 832 ఇందులో నాలుగు భజనలున్నవి మన్‌హర్ పాడిన పద్ధతి హాయిగా పవిత్ర భావాలను ప్రేరేపించేదిగా వున్నది,

అరుణ్ - అమీన్ ఆఫరింగ్స్ ఇ పి 6284 607 ఇవి ఆంగ్లభాషలో శ్రీఅర విందునిపై, మీరాపై, శివునిపై, కృష్ణ నిపై కొంత భారతీయతీయదనం కొంత పాశ్చాత్యలయధనం కలిపి పాడబడిన భజనలు మొదట్లో వింతగా విన్నా. ఆ తరువాత వాటి యింపుసొంపులు తెలు స్తున్నవి

''సీతలేని ఆడది'' ఎస్, పి లు 2067 192, 2067 199 ఈ చిత్రంలో సత్యం సంగీతం శ్రోతలను యెంతగా సమ్మో హనపరచిందో పోటీకివచ్చిన వందలాది కార్డులద్వారా తెలుస్తున్నది సీల - బాల పాడిన 'తొలివలపే తొలివలపంత తీయ గానూవుంది జానకి - బాల యుగళమూ పడవపాటల సొంపుతో హృదయాన్ని ఊగించేదే!

''రాజనాగమ్'' ఎస్ పి లు 2067 197, 2067 198 ఈ చిత్రం ''కోడె నాగు'' తమిళ ప్రతి అన్నమాట దీనికి సంగీతం వి కుమార్ ''స్త్రీగౌరవం'' సినిమాలో లాగానే యిందులోవున్న నాలుగు పాటలకు ఒక ప్రత్యేకత వున్నది.

—రి కం వై.

హెచ్ ఎం వి - కొలంబియా విడు దలయి పైవాటికేమీ యెందులోనూ తీసి పోలేదు అక్కడ ఇంటర్నేషనలిజమైతే యిక్కడ దేశీయ చిత్రీయ శాస్త్రీయ సంగీతం'

''భక్తతుకారాం'' ఎల్ పి Moce 9009 ఇటీవలి భక్తిరస ప్రధాన చిత్రాలే తక్కువ అందులోను సంగీత మయ చిత్రాలు మరీ తక్కువ అందుచేతనే ఆదినారాయణరావు సంగీత పరిమళంతో ప్రజాదరణకు నోచుకున్న యీచిత్రం - సంగీతం ఎల్ పి గా విడుదల చేశారు ఘంటసాల పాడిన 'ఘనాఘన సుందరా,'

అడుగడుగునా ఎలా కాపాడిందో, సంభ్రమాశ్చర్యాలు గొలిపే రీతిలో చిత్రీకరించబడ్డ ఎమ్మేఎస్సీవారి 'నోము' వర్ణచిత్రం చూస్తే తెలుస్తుంది. చంద్రకళ, రామకృష్ణ, జయసుధ, కె వి చలం, శరత్ బాబు తారాగణం సంగీతం సత్యం దర్శకత్వం పట్టు సమర్పణ ఏ వి యమ్

సంక్షిప్త సమాచారమ్!

* పద్మనాభం సమర్పించు 'మాంగల్య భాగ్యం' ఆగష్టులో విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి పద్మశ్రీ భానుమతి శ్రీధర్, చంద్రమోహన్ ప్రధాన తారాగణం స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పద్మనాభం నిర్మాత బి మురళి

* రాజ్‌బాబు కధ 'ఎవరికివారే యమునా తీరే' చిత్రరూపం పొందుతోంది. బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్ నిర్మించే యీ చిత్రంలో రాజబాబు, రోజారమణి, కృష్ణకుమారి, రమాప్రభ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి

'పల్లె పడుచు' శారద.



మొదలగువారు నటిస్తున్నారు స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం దాసరి నారాయణరావు -నిర్మాత డి కుమార్

* జె కె ప్రొడక్షన్స్ పతాకం క్రింద నటుడు జయకృష్ణ 'బాలనాగమ్మ' చిత్రాన్ని కలర్లో నిర్మిస్తున్నారు సి యస్ రావు దర్శకత్వంలో తయారవుతున్న యీ చిత్రానికి ఎక్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కె యం నాయుడు

* చక్రపాణీ మూవీస్‌వారు బి వి ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించే చిత్రానికి తొలిపాట సత్యం సంగీత దర్శకత్వంలో జూన్ 16న రికార్డు చేశారు. నిర్మాత జయరామిరెడ్డి

* ఆంధ్ర పాఠకులలో సంచలనం సృష్టించిన రంగనాయకమ్మ నవల 'బలిపీఠం' ఇప్పుడు సంచలన చిత్రంగా దాసరి నారాయణరావు దర్శకత్వంలో తయారవుతూంది శోభన్ బాబు, శారద ప్రధాన పాత్రలు ధరించే యీ చిత్రానికి కొన్ని పాటలు రికార్డు చేశారు జూలై ఆఖరు వారంలో షూటింగ్ ప్రారంభమవుతోంది కలర్లో తయారవుతున్న యీచిత్రానికి నిర్మాత వై సునీల్ చౌదరి

జ్యోతి సరాగమాల పోటీ (18) విజేతలు

స్లోగన్‌లు బాగులేనందున నగదు బహుమతులులేవు వాటి బదులు మరి రెండు సాధారణ బహుమతులివ్వబడినవి "పెద్దలు మారాలి" 1 శ్రీరాం రత్నాకర్, వరంగల్ 2 కోనేటి బంగారయ్య, బంగారుపేట 3 పైండా మల్లిక, కాకినాడ 4 వై బాలరాజు, తిరుమల 5 ఎస్ వి రావు, గుంటపల్లి 6 టి జయలక్ష్మి, గుంటూరు 7 సి విద్యాసాగర్, హైద్రాబాదు 8 కె క్షీల్మనారాయణ, గజపతినగరం 9 కె కనకమ్మ, గద్వాల్ 10 కె రామకృష్ణ, విజయవాడ 11 జి వి గాంధి, హైద్రాబాదు 12 జి రేణుక, హైద్రాబాదు 13 పి ఎం పి ఎన్ రావు, నెల్లూరు


"నిజరూపాలు" 1 ఎ వి రావు, రాజమండ్రి 2 జి లక్ష్మీకాంతం, నెల్లూరు 3 కృష్ణమూర్తి, పిఠాపురం 4 ఎస్ ఆర్ రాజన్, విజయవాడ 5 కె శ్రీనివాస్, హైద్రాబాదు 6 ఎస్ సీతమ్మ,చెరువు 9 కె బి రావు,కొవ్వూరు, 10 వి రఘురాం, హైద్రాబాదు 11 కె అహల్య, విజయనగరం 12 వి ఎన్ రావు, హైద్రాబాదు 13 పి వరలక్ష్మి, సామర్లకోట

నిబంధనలను తు చ తప్పక పాటించకపోవడంచేత యెన్నో పత్రాలు పరిశీలనార్హతను కొల్పోతున్నవి ఈ నెల స్లోగన్‌లు దారుణంగా వున్నవి స్లోగన్ అంటే అర్థంలేని అక్షరాల మాల కాదు ఫుల్‌స్టాప్‌లు లేని వాక్యం కాదు చిత్రం యొక్క పరమావధిగాని, ప్రధానఘట్టంగాని సారాంశంగాని, గుణంగాని, చిత్రంపై మీ అభిప్రాయాన్నిగాని సులభమైన మాటల్లో టూకీగా ఆకర్షణీయంగా చెప్పితే అదీ స్లోగన్

మరొక్క విషయం ఈపోటీ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు బహుమతులు పత్రాలలోవున్న అడసులకే పంపబడును మార్పువుంటే


జంట నగరాల నటనాగ్రేసరుడు

నటు నాగేశ్వరరావ్!



చిరునవ్వు చిందించే యీ చిన్నవాడి పేరు అసలుకి వేమూరి నాగేశ్వరరావు. అయినా నటనలో అతని ప్రతిభ కారణంగా నటనాగేశ్వరరావ్ అని పిలుస్తుంటారు మిత్రులు. కృష్ణా జిల్లా, ఘంటసాల పాలెంలో జన్మించిన నాగేశ్వరరావు, నటుడుగాక ముందు అల్లరి గడుగ్గాయి. స్కూలుకి వెళ్ళమంటే ఎగ్గొట్టి ఆటలాడే సర్దాలలో పడిన యితని జీవితం, ఆటల్లో చెట్టు మీద నుంచి పడి చెయ్యి విరక్కొట్టుకోవడంతో ఒకదారిన పడింది ఆ సంఘటనతో వ్యాసాశ్రమంలో విద్యకోసం పంపబడిన తరువాత జీవితంలోనూ, చదువులోనేగాక, తను చేపట్టిన ఏ వ్యాసంగంలోనయినా క్రమశిక్షణ విడువని మంచి అలవాటుకు బానిసయ్యాడు। నాటకాలు వేసే వుత్సాహమేగాక సాహిత్యపరంగా కూడా అభిరుచిగల యీ 28 సంవత్సరాల యువకుడు 'స్వాతి' మాసపత్రిక సంపాదక వర్గ సభ్యుడుగా కొంతకాలం పనిచేసాడు హైదరాబాదులోని ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్‌లో ఉద్యోగం

ఆదివిష్ణు 'మంచు తెర' కథానాయకుడు సాంబశివరావ్‌గా మంచిపేరు తెచ్చుకొన్న నాగేశ్వరరావ్, పేరుతోపాటు ఆ పాత్ర నిర్వహణకు ఉత్తమ నటనా బహుమతిని కూడా పొందాడు ఔత్సాహికులయిన ఇతర మిత్రులతో కలిసి 'బాబూ రాజేంద్రప్రసాద్ రిక్రియేషన్ క్లబ్‌ను' తన గ్రామంలో స్థాపించటమేగాక ఆ సంస్థను హైదరాబాదుకు మార్చి అక్కడా నాటకాలు వేశారు ఎక్కడికి' (కొర్రపాటి గంగాధరరావ్ రచన), నటనాలయం (మోదుకూరి జాన్సన్)నాటకాలప్రదర్శనతో ఇతని నటన ఉన్నత స్థానాలు చేరుకొంది ఇటీవలె ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో సింథటిక్ డ్రగ్స్ రిక్రియేషన్ క్లబ్‌వాళ్ళు నిర్వహించిన నాటక పోటీలలో తను పాల్గొన్న 'నటనాలయం' నాటకంలో (శ్రీ శుభోదయ కళా సమితి సమర్పణ రాజారావ్‌గా ఉత్తమ నటుడి బహుమతి పొందడమేగాక ఆ నాటకానికే ఉత్తమ ప్రదర్శన బహుమతి కూడా సంపాదించి పెట్టాడీ ఘటికుడైన నటుడు ఉత్తమ నటుడికిచ్చే షీల్డు ప్రముఖ హీరో కృష్ణ ప్రజంట్ చేశారు సినిమాలలో చేరాలన్న ఉత్సాహం ఉంది చేరితీరాలన్న ఉద్రేకం లేదు 'అవకాశం వస్తే మనకున్న టాలెంట్‌ను ప్రదర్శించుకోవడంలో తప్పేముంది?' అంటాడీ సౌమ్యుడు మితభాషి (స్టేజిమీద కాదు।) అయిన అందగాడు వేమూరి నాగేశ్వరరావు


స్వాతి నవలానుబంధం
గులాబీముళ్ళు
కావిలిపాటి విజయలక్ష్మి

(మూడవ భాగము)

"అరె, రాజూ! నువ్వా! ఎక్కడనుంచి వస్తున్నావు?" అని మామూలుగా ప్రశ్నించాడు అవతలి వ్యక్తి తన ముఖంలో ఏ భావమూ ద్యోతకం కానీయకుండా

"అవును రాజునే ' అనగలిగాడు రాజు

కిటికీ దగ్గరకెళ్ళి ఒకసారి స్టేషన్లోకి చూసి ఏ స్టేషనో తెలుసుకుని మళ్ళీ బెర్తు దగ్గర కొచ్చాడతను

"నన్నూ, నా చెల్లెల్నీ క్షమించు సుందరం!" అన్నాడు నెమ్మదిగా రాజు

పై బెర్తుమీదికెళ్ళి, హోల్డాలు చుట్టుకొంటూ, "క్షమించడానికెంలే అంతా బాగున్నారా?" పేలవంగా నవ్వుతూ అడిగాడు సుందర్రావు

"బాగంటే! నాన్నగారూ మా పెద్దబావగారు తప్ప మిగతావారమంతా బ్రతికే వున్నాం" అన్నాడు రాజు

"మీ నాన్నగారు పోయారా మీ పెద్దబావ పోతే, మీ అక్కయ్య పాపం "

రాజు మౌనంగా వుండిపోయాడు

హోల్డాలు దిగువకి తోసి తోలుపెట్టి పట్టుకొని కిందికి దిగి రాజు పక్కన కూర్చుంటూ, "చాలా విచారిస్తున్నాను రాజూ" అన్నాడు సుందర్రావు

"విచారించడమెందుకులే నా ప్రారబ్ధకర్మానికి నువ్వేం చెస్తావ్? అక్కయ్యా, పిల్లలూ, అమ్మా, రుక్మిణీ, రేవతీ అంతా నా దగ్గరే వున్నారు జానకి ట్యుటోరియల్ కాలేజీలో ఉద్యోగం చేస్తూంది "

"రుక్మిణి? అంటే ఆమె ఎందుకు నీ దగ్గర వున్నారు "

"నా ప్రారబ్ధకర్మ అని చెప్పానుకదూ! బావగారు మొదట చాలా మంచివాడే ఏంచేస్తాం? ఖర్మం ఒక క్రిష్టియను అమ్మాయిని తెచ్చి ఇంట్లోపెట్టుకొని అక్కయ్యను నానాబాధలూ పెట్టడం మొదలుపెట్టాడు నేను బ్రతికివుండి సహించలేనుగా ఆయన మోజు తీరేదాకా నువ్వు దూరంగా వుండడం మంచిది అని చెప్పి నా దగ్గరకు తీసుకు వచ్చేశాను "

"నేను కూడా ఓ రకంగా ఇబ్బంది పెట్టాను" అని ఆగిపోయాడు సుందరం

రాజు మాట్లాడలేదు తలవంచి సిగరెట్ వెలిగించుకున్నాడు

ఇద్దరిమధ్యా క్షణాలు బరువుగా దొర్లిపోతున్నాయ్ రైలు స్పీడుగా పరుగులు తీస్తూంది సుందర్రావుకి ఏమేమో చెప్పాలని వుంది రాజుకి ఏమేమో అడగాలని వుంది సుందర్రావు చెబితేనే రాజు వినాలని ఆత్రుతపడుతున్నాడు రాజు అడిగితే చెబుదామని సుందర్రావు అనుకుంటున్నాడు

"నేను రేవతిని తప్పుగా అర్థంచేసుకున్నాను రాజూ!" అన్నాడు సుందర్రావు

ఉలికిపాటుగా కదిలి, "నేనూ అదే పొరపాటుపడ్డాను ఆమె నిన్ను ప్రేమించిందనుకున్నాను" అన్నాడు రాజు

మరికొన్ని క్షణాలు దొర్లాయి

"నేను కులాంతర వివాహం చేసుకున్నానని మా నాన్నగారు మానసికంగా శారీరకంగా కృంగి నా పెళ్ళయిన కొద్దిరోజులకే మరణించారు నువ్వు రేవతిని ఎంతగా అభిమానిస్తున్నావో, నేనూ నా చెల్లెలు గాయిత్రిని అంతగా అభిమానించేవాణ్ణి అదంటే నాకెంతో ప్రేమ " అని గొంతులో ఏదో అడ్డుపడ్డట్టు క్షణం ఆగి, "నేను చేసిన సాహసానికి అది బలయిపోయింది" అన్నాడు సుందరం

"అంటే? నీ నుంచి ఆమె చచ్చిపోయిందా?" ఆశ్చర్యంగా అడిగాడు రాజు

"అంతే మరి అది మా కులస్థుల అబ్బాయినే ప్రేమించింది పెద్దలుకూడా వారిద్దరి వివాహానికీ అంగీకారముతోనే వున్నారు నేను వర్ణాంతర వివాహం చేసుకున్నానని తెలియగానే ఆమెని ఆ అబ్బాయి పెళ్ళిచేసుకో నన్నాడట అది ఆత్మహత్య చేసుకుంది మనస్సు వికలమై ఓ రకంగా పిచ్చివాడయిపోతానేమో అనిపించింది రాజూ! ఉద్యోగం రిజైన్‌చేసి బ్యాంకిలో డబ్బు విత్‌డ్రా చేసి ఎటెటో తిరిగాను చాలారోజులు డబ్బయిపోయింది రెండు మూడు డిస్పెన్సరీల్లో పనిచేశాను" ఆగాడు

రైలు స్పీడు తగ్గింది "రెండు నెలల క్రితం రైల్వేలో జాబ్ దొరికింది నీ అడ్రసు ఇదివరకిటిదే కదూ? డబ్బు పంపిస్తాలే ఈ స్టేషన్లో దిగిపోవాలి నేను మూడు నిమిషాల కన్నా ట్రెయిను ఆగదు" అంటూ హడావిడిగా తలుపువైపు నడిచి హోల్డాలు ప్లాట్‌ఫారంమీదికి తోసి, రైలు ఆగగానే తోలుపెట్టె చేత్తోపట్టుకుని దిగిపోయాడు సుందర్రావు

ట్రెయిను కదిలిపోయింది అతని వెనుకే నడిచి తలుపుదగ్గర నిల్చున్న రాజు చెయ్యిపట్టి నొక్కి వదిలేస్తూ, "నెలనెలా డబ్బు పంపిస్తాలే" అన్నాడు సుందర్రావు

రైలు పరుగు లంకించుకుంది తలుపు మూసి లోపలికి వచ్చిన రాజుకి చప్పున గుర్తువచ్చింది, సుందర్రావు అడ్రసు తెలుసుకోలేదని పెట్టంతా కలయజూశాడు. ఎవరన్నా మేలుకొనివుంటే ఆ స్టేషనేదో అడగాలని ఎవరో ఒక వ్యక్తి మాత్రం కూర్చునివున్నాడు గబగబా అతని దగ్గరకెళ్ళి, ఇప్పుడు బండిఆగిన స్టేషను పేరేమిటని అడిగాడు రాజు మాలుమ్‌నై అనేశాడతను అడ్రసు తెలుసుకోనందుకు తనను తాను తిట్టుకున్నాడు కొంచంసేపు మళ్ళీ మెరపులాంటి ఆలోచన వచ్చింది తాను దిగే స్టేషను వరకూ అక్కడనుంచి ఎన్ని స్టేషన్లున్నాయో లెక్కబెడితే తిరుగుప్రయాణంలో ఈ స్టేషన్లో దిగవచ్చునని మళ్ళీ ఒక ఆలోచన పక్కస్టేషనులో దిగిపోయి ఇక్కడికి వచ్చి సుందర్రావుని కలుసుకుంటే? బంధువుల ఇంటికి పెళ్ళికని బయలు దేరాడు తను, తెల్లవారి పదిగంటలలగ్నానికి హాజరవాలని కాని బంధువుల ఇంట్లో పెళ్ళి ముఖ్యమా? చెల్లెలు జీవితం ముఖ్యమా? లేదు సుందర్రావుతో కాస్సేపు తీరిగ్గా మాట్లాడి రేవతి కాపురం బాగుచెయ్యటం తన ప్రస్తుత కర్తవ్యం అనుకున్న రాజు

పరుచుకున్న దుప్పటి బేగ్‌లో కూరి రగ్గు మడతబెట్టి చంకన పెట్టుకుని లేచి నిల్చున్నాడు బండి స్పీడు తగ్గడంతో,

స్టేషన్లో రైలు ఆగీఆగడంతో దిగిపోయాడు మూడు నిమిషాలు మాత్రం ఆగి మళ్ళీ ప్రయాణం చేసింది రైలు ఆ స్టేషన్లో తాను తప్ప ఎవరూ దిగినట్టులేదు. పాయింట్‌మేన్ కాబోలు లైటు పట్టుకొని లైనువైపు నడుస్తున్నాడు చాలా చిన్న స్టేషనది చిన్న కొట్టు గదిలాంటి గదిలో చిన్న టేబిలు ముందు కుర్చీలో కూర్చున్నాడు స్టేషనుమాష్టరు అతని దగ్గరకు వెళ్లాడు రాజు

తాను ముందు స్టేషన్లో దిగవలసి వుండగా నిద్రపోయి ఈ స్టేషనువరకూ వచ్చేశానని, మళ్లా తిరిగి వెనక్కి వెళ్ళడానికి ఇప్పుడేమన్నా ట్రెయినుందా? అని అడిగా డతన్ని

అతనోసారి తల గోక్కుని, "రేపు సాయంత్రందాకా ప్యాసింజరు లేదు గంట క్రితం ఒక గూడ్సు ట్రెయిను వెళ్ళింది" అని, "మీ రెక్కడికి ఎవరింటికి వెళ్లాలి?" అడిగాడతను

"డాక్టరు సుందర్రావుగారింటికి "

"ఓ అయితే కూర్చోండి" అంటూ రాజు ముందుకి ఓ బల్లతోసి, "ఆయన బంధువా? స్నేహితులా?" అడిగాడు స్టేషనుమాష్టరు

"రెండూను" అని నవ్వి, "ఏదన్నా గూడ్సుట్రెయినుంటే దానిలో నన్ను " అని ఆగాడు రాజు

"తప్పక పంపిస్తాను టీ తీసుకుంటారా?" మర్యాద చేశాడు స్టేషను మాష్టరు.

"నో థాంక్సు!"

ఇద్దరి మధ్యా కొన్ని క్షణాలు మౌనంగా దొర్లాయి

"సుందర్రావుగారు అంటే డాక్టరుగారు, మీకెలాటి బంధువు?" అడిగాడు స్టేషను మాష్టరు

"బావమరిది "

"అంటే?"

"మా చెల్లెలు భర్త "

"అయితే ఉత్త బంధువూ స్నేహితుడూ, అంటారేమిటి?" అని నవ్వి, "ఆయన చాలా మంచివారండి అతను మా ప్రాంతానికి వచ్చాక ఎందరికి రోగాలు నయమయ్యాయో! పేదవాళ్ళని ఎంత ఆదరంగా చూస్తాడో " చెప్పుకుపోతున్నాడు గబ-గబా స్టేషనుమాష్టరు

ఊఁ కొడుతున్నాడు అన్యమనస్కంగా రాజు

ఫోను మ్రోగడంతో రిసీవరు చేతిలోకి తీసుకున్నాడు స్టేషనుమాష్టరు తెలతెల వారుతూంది అప్పుడు

"గూడ్సు ట్రయిను వస్తూంది గార్డుకి చెబుతాను, వెళ్ళిపోదురుగాని," అన్నాడు స్టేషనుమాష్టరు

తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రాజు

*　　　　*　　　　*

డాక్టర్ సుందర్రావు పేరు చెప్పగానే, ఒక మనిషి నిచ్చి "ఈయన్ని డాక్టరుగారింటిలో దిగబెట్టు" అన్నాడు స్టేషనుమాష్టరు

అతను వినయంగా రాజు చేతిలో సంచీ అందుకొని ముందు నడక సాగించాడు మంచు పొరలలోంచి సూర్య కిరణాలు ప్రసరిస్తున్నాయ్ అరణ్య మధ్యం నుంచి సన్నని కాలిబాట అడవి పక్షుల కిల-కిలారావం తప్ప మరేమీ వినిపించని నిశ్శబ్దం ఒక్కో-చోట సెలయేటి గల-గలలు

చాలా దూరం నడిచాక, "రాత్రే డాక్టరుగారు ఇంటికి వెళ్ళిపోయారా?" అడిగాడు రాజు

అతను నవ్వి, "ఆయనకి భయంలేదండి, రాత్రే వెళిపోయారు ఇద్దరు సాయంగా ఉన్నారనుకోండి," అన్నాడు

"స్టేషనుకి చాలా దూరంలో ఉందే ఊరు," అన్నాడు రాజు

"అవును మూడు మైళ్ళండి" అన్నాడతను

పదిహేను ఇరవై పాకిళ్లు ఉన్న గ్రామమది ఆ గ్రామం చివర కాస్త పెద్దదిగా చుట్టూ అరుగులతో ఓ గడ్డి ఇల్లుంది దాని చుట్టూ వెదురుతో అల్లిన ఫెన్సింగుంది లోపల ఏవేవో పూలమొక్కలూ, క్రోటన్సూ ఉన్నాయి 'అదే డాక్టరిగారిల్లు' అని ముందున్న వ్యక్తి అనడంతో ఆసక్తిగా అటువైపు చూశాడు రాజు

గేటు తెరచి లోపలికెళ్ళారు ఇంటి తలుపు తెరిచేవుంది ఎవరో ఇద్దరు నౌఖర్లు కాబోలు ఇంట్లో అటూ-ఇటూ తిరుగుతున్నారు రేవతి కాదనడంతో సుందర్రావు మళ్లీ పెళ్ళి చేసుకున్నాడా? అనిపించేసరికి రాజు గుండెలు బాధగా కొట్టుకున్నాయి

"కూర్చోండి" అంటూ వరండాలో కుర్చీ వేశాడు నౌఖరు

కూర్చుంటూ, తన కూడా వచ్చిన వ్యక్తి చేతిలో రూపాయి పెట్టి వెళ్ళిపొమ్మని, "డాక్టరుగా రేంచేస్తున్నారు?" అడిగాడు రాజు, కుర్చీవేసినతన్ని

"నిద్రపోతున్నారు లేపమన్నారా? ఏదయినా అర్జంటు కేసయితే లేపకపోతే కోప్పడతారు డాక్టరుగారు," అన్నాడతను

"వద్దు లేపకులే కూర్చుంటాను కేసేం కాదు" అన్నాడు రాజు

అతను టీ తెచ్చి ఇచ్చాడు టీ తీసుకుంటూ 'డాక్టరుగారు లేచారా? అమ్మగారున్నారా?' అడిగాడు రాజు ఇంట్లో మనుషులు తిరుగుతున్న అడుగుల సవ్వడీ, గిన్నెలూ గ్లాసుల చప్పుడూ విని మరి మనసాగక సుందర్రావు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడేమో అనే అనుమానం తేల్చుకోవాలని

"లేవలేదండి, ఇంక లేస్తారు ఆస్పత్రి కెళ్ళడానికి టైమవుతూందిగా? అమ్మగారింకా రాలేదండి" అన్నాడు అతను

"అమ్మగారింకా రాలేదండి" అంటే అమ్మగారుంది కాని ఏ పుట్టింటికో వెళ్ళి ఉంటుంది! సుందర్రావు ఎంత పనిచేశాడు? కనీసం తనతో ఒక్కమాటన్నా చెప్పకుండా పెళ్ళి చేసుకున్నాడు పెళ్ళి ఎలా చెల్లుతుంది? క్రమంగా అతని రక్తం వేగంగా పరుగెత్తసాగింది రాబోయే కోపాన్ని ఆవేశాన్ని అణుచుకుంటూ క్షణమో యుగంలా గడుపుతూ కూర్చున్నాడు రాజు

బ్రష్ నోట్లో పెట్టుకు ఇవతలికి వచ్చి సుందర్రావు "ఓ, నువ్వా! ఎవరో మీ కోసం వచ్చి కూర్చున్నారంటే ఎవరో అనుకున్నాను వద్దామనుకున్నవాడివి రాత్రి నాతోనే ట్రయిను దిగి పోవాల్సింది పద, గదిలో కూర్చో టీ తాగావా! ఇచ్చాడా నౌకరు?" అన్నాడు గబ-గబా రాజుని చూసి

"టీ తాగాలే, గదిలోకెందుకు? ముఖం కడిగి, టీ తాగిరా నీతో మాట్లాడి వెళ్ళి పోదామని వచ్చాను" అన్నాడు రాజు

మొహం కడిగి టీ కప్పు తీసుకుని ఇవతలికి వచ్చి, రాజు చెయ్యి పట్టుకుని "రా, లోపల కూర్చుని మాట్లాడుకుందాం టీ కొంచం తాగుతావా? కాఫీ పెట్టించనా?" అడిగాడు సుందర్రావు.

"ఏదీ వద్దు పద." అంటూ అతనితో లోపలికి వచ్చాడు రాజు

ఇద్దరూ కుర్చీల్లో కూర్చున్నారు

విసురుగా తల ఎత్తి చురుగ్గా సుందర్రావువైపు చూస్తూ, "రేవతిని ఏం చెయ్యదలచుకున్నావ్?" అడిగాడు రాజు

కనుబొమ్మలు చిట్లించి, "నేనామె నేం చేస్తాను" అన్నాడు సుందర్రావు

"వదిలెయ్య దలచుకున్నావు కదూ!"

"వదిలెయ్యట మంటే ఏమిటి రాజూ నీ ప్రశ్న?"

"ఆమెతో కాపురం చెయ్యవా? ఆమె నువ్వు కలసి బ్రతకడం లేదా?" అని ప్రశ్నించిన రాజు గొంతు జీరబోయింది

"ఈ ప్రశ్న నీ చెల్లెల్ని వెయ్యి రాజూ!" అన్నాడు సుందర్రావు అతని వదనం ఉదాసీనంగా మారిపోయింది

"ఆడది, ఆలోచన తక్కువ నీకన్నా చిన్నది ఏదో వాగిందని, మగవాడివి

చదువుకున్న వాడివీ అన్నీ తెలిసిన వాడివీ బాధ్యతా బంధం సడలించుకోవడం న్యాయమా సుందరం?''

''నా పొరపాటో నీ పొరపాటో మా పెళ్ళి జరిగిపోయింది బాధ్యత విస్మరించా లని నేనెప్పుడూ అనుకోవడం లేదు మీ చెల్లెల్ని పోషించవలసిన బాధ్యత నాది కాదనను నెలకి వంద రూపాయల చొప్పున ఆమెకు నేను బ్రతికి ఉన్నంత కాలం పంపిస్తూంటాను ఈరెండు సంవత్సరాలకి కూడా త్వరలోనే నీకు డబ్బు పంపిస్తాను ''

''నా చెల్లెలుకి భరణమిస్తావా?'' బాధతో తలపంకిస్తూ లేచి నిల్చున్నాడు రాజు.

''నువ్వలా ఫీలయితే నేనేం చెయ్యలేను ''

''ఫీలవడం కాదు సుందరం, ఏడుస్తున్నాను మీరు భార్యా భర్తలుగా కలసి కాపురం చెయ్యరా? ఆమెను స్వీకరించలేవా?''

''నన్ను అసహ్యించుకునే స్త్రీతో నన్ను కాపురం చెయ్యమనటం అన్యాయం రాజూ! నేనంటే ప్రేమలేని స్త్రీని నేను భర్తగా ఆదరించలేను ''

''ఓహో! అయితే మళ్ళీ పెళ్ళి చేసుకున్నావా? చేసుకుంటావా?''

''నేను మళ్లీ పెళ్లి చేసుకోలేదు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన కూడా ఇంత వరకూ రాలేదు ''

''థాంక్స్!'' అని తేలిగ్గా నిట్టూర్చి, ''అయితే రేవతిని ఇక్కడకు తీసుకు వచ్చి దిగబెడతాను'' అన్నాడు రాజు

''అనవసరం ''

''అంటే?''

''ఆమెను ఇబ్బంది పెట్టడం నేను ఇష్టపడను ''

''ఇబ్బంది కాదు తను నీదగ్గర ఉంటానంటేనే తీసుకు వస్తాను ''

''ఆమె అలా అనదు నువ్వు బలవంతాన తీసుకువస్తావు ఎందుకు అనవసరమైన శ్రమ నా అర్జన ఎవరు తినాలి మావాళ్ళ అందరి దృష్టిలో నేనెప్పుడో చచ్చిపోయాను నీక్కావలసినంత డబ్బు పంపిస్తాను ప్లీజ్, ఇంకేమీ మాట్లాడకు!''

''నిన్ను పెళ్ళి చేసుకున్న క్షణం నుంచీ రేవతి మాంసాహారం ముట్టటం మానే సింది ఆ నాటి తన ప్రవర్తనకెంతో కృంగిపోతూంది నువ్వు కనుపించకుండా పరారయి పోయావని తెలిసి ఆత్మహత్యకు సిద్ధమైంది అలాంటి ప్రయత్నం చెయ్య వద్దని ఆమెచేత ప్రమాణం చేయించాను ఇప్పుడు నువ్వు నువ్వు చచ్చిపోయి ఉంటావని అందరూ అంటూంటే వేషం మార్చేసింది నువ్వు రేవతిని పూర్తిగా అర్థం చేసుకుంటే ఇలా అనలేవు సుందరం!'' అన్నాడు రాజు

సుందర్రావు మాట్లాడలేదు 'హాస్పెటిల్ కెళ్ళాలి టైమవుతూంది స్నానం చెయ్యాలి,' అంటూ లేచాడు రెండు క్షణాల తర్వాత

స్నానం ముగించి వచ్చి, "మధ్యాహ్నం వరకూ నీకు వెళ్ళడానికి రైలు లేదు" అన్నాడు సుందర్రావు

"ఏమిటో నా మనస్సంతా బాధగా బరువుగా ఉంది పిచ్చెక్కేట్టుంది అయితే రేవతిని నీ దగ్గరకు రావద్దంటావా?"

"ఆ అధికారం నాకెక్కడుంది?" అని నవ్వాడు సుందర్రావు

మబ్బు విడిన ఆకాశంలా అయిపోయింది రాజు హృదయం అతని కళ్ళు ఆనందంతో మెరిశాయి గబగబా బట్టలు మార్చుకొని టవలు తీసుకొని బాత్‌రూం వైపు నడిచాడు

మళ్ళీ ఈవిషయాలేవీ వారిమధ్య దొర్లలేదు అస్సలు కుటుంబవిషయాలే మాట్లాడుకోలేదు రాజకీయలూ, ఎవరెవరు మిత్రులు ఎక్కడ ఉన్నారు? సినిమాలు, పత్రికలూ తమ ఉద్యోగాలూ, ఇలాటి సంభాషణల్తో చాలా రోజులకు కలుసుకున్న మిత్రుల్లా మాట్లాడుకున్నారు

స్వయంగా రాజుని రైలెక్కించాడు సుందర్రావు.

* * *

తన ప్రయాణవిషయమంతా రాజు చెబుతూంటే ఆశ్చర్యంగా, ఆనందంగా విన్నారు సీతమ్మా, జానకీ, రుక్మిణీ, చిలకమ్మా రేవతీ కూడా సుందర్రావుకీ తనకీ మధ్య జరిగిన సంభాషణంతా చెప్పి, "ఏం చేద్దామంటావమ్మా!" అన్నాడు రాజు

"బాగుంది ఏం చేస్తాం" అందామె నవ్వుతూ

"డబ్బు తీసుకుందామా" అని రేవతి వైపు క్రీగంట చూశాడు రాజు

"వద్దు డబ్బువద్దు నేను ఆయన దగ్గరకు వెళ్ళిపోతాను" అంది రేవతి

అందరి పెదవులూ, చిరునవ్వుతో విచ్చుకున్నాయ్ ఆనందంతో ముఖాలు వికసించాయి

రేవతి ముఖాన్న తిలకందిద్దుతూ, "నీ బ్రతుకేమయిపోతుందో అనీ, నీ భవిష్యత్ నువ్వు పాడు చేసుకున్నావనే కోపంతో ఏమేమో అనేదాన్ని మనస్సులో పెట్టుకోకు రేవతీ!" అంది జానకి

"లేదు వదినా నా మనస్సులో ఎవ్వరిమీదా కోపంలేదు వుంటే నామీద నాకే," అంది రేవతి ఆమె కిప్పుడు వెయ్యి ఏనుగులబలం వచ్చినట్టుంది ఇదివరకంతా తాను ఏకాకిగా బ్రతికింది ఇప్పుడు తన కందరూ ఉన్నారు

రేవతి ప్రయాణానికి ఏవేవో సర్దుతూన్న సీతమ్మతో, "అమ్మా లగేజి ఎక్కువైతే దింపడం కష్టం ఆ స్టేషనులో మూడు నిమిషాలకన్నా రైలాగదు," అన్నాడు రాజు

"మంచం పరుపూ లాంటివి ఇవ్వద్దూ!" అందావిడ తెల్లబోతూ

''అన్నీ ఉన్నాయిలే అక్కడ.'' విసుగ్గా అన్నాడు రాజు.

"వాళ్ళకుంటే మాత్రం మనం ఇవ్వద్దూ!''

''పరుపూ దాని బట్టలతో పెట్టె మాత్రం ఇవ్వండిప్పుడు మరొకసారి మనం ఇవ్వబోయే సారె పట్టుకెళ్ళి ఇవ్వొచ్చు.'' అన్నాడు రాజు

కొత్తచీర కట్టుకుంది రేవతి జానకి ఆమె పాదాలకి పసుపుపూస్తూంటే అందరూ కంట నీరుపెట్టుకొన్నారు

''ఇంతకాలం అత్తవారింటికి వెళ్ళలేదని దాన్ని తిట్టి ఏడ్చాం ఇప్పుడు అది అత్తవారింటికి వెళ్తూందని ఏడుపా? ఇంకో ఆరుమాసాలు పోయాక పురిటికి మళ్ళీ ఏలానూ తీసుకువస్తాం ఆమాత్రం దానికి ఏమిట్రా? అంతదిగులు?'' అన్నాడు రాజు

అందరూ నవ్వారు కాని రేవతి నవ్వలేదు గంభీరంగా మౌనంగా ఉండి పోయింది

''బెడ్డింగూ, పెట్టెమాత్రమే అంటే ఆ సజ్జా మరచెంబూ, ఏమిటి జానకీ'' విసుగ్గా అన్నాడు రాజు

"బాగుందండీ రావుగారికి పూతచుట్టలూ మురిపీలూ అంటె చాలా ఇష్టం చేశాం ఆడపిల్ల అత్తవారింటి కెళుతూంటె ఏమీ ఇవ్వకుండా ఎలా? దోవలో మంచినీళ్లు కావా లంటే ఎలా! గొడవచెయ్యక తీసుకువెళ్ళండి.'' అంది జానకి నవ్వుతూ

తల్లికీ, అక్కలకీ, వదినకీ అన్నకీ - అందరికీ పాదాలు తాకి నమస్కరించింది రేవతి

''మళ్ళీ ఇలా పచ్చగా నువ్వు అత్తవారింటికి వెళ్తావని అనుకోలేదే రేవతీ! ఏదో దేవుడు దయ తలచాడు పండక్కి అన్నయ్య ఉత్తరం వ్రాస్తాడు ఇద్దరూ కలసి రండి.'' అంది రుద్దస్వరంతో సీతమ్మ

*   *   *

ఆనాడు ఆప్యాయంగా తనను తాకబోయిన భర్తను తిరస్కరించింది ఈనాడు తనకై తాను అతను కావాలని అతని పంచన బ్రతకాలనీ వెళ్తూంది తననెంత చుల కనగా చూస్తారో! కానియ్' అమ్మ అంటూండేది 'తాళికట్టిన భర్త అవమానిస్తే వదులు కుంటామా? ఇవ్వాళ అవమానించినా రేపు ఆదరించక మానేస్తాడా!' అని ఎవరి విషయం లోనో ఆదరించినా అవమానించినా సంతోషంగా భరిస్తుంది కాని మళ్ళీ పుట్టింటి నాశ్రయించదు తన నుదుటున ఏం రాసిపెట్టి ఉందో లేదనుకున్న అతను బ్రతికిఉండ డమే తన అదృష్టం ప్చ్, నాన్న బ్రతికిఉంటే ఇలా నేను అత్త వారింటికి వెళ్తూంటే ఎంత సంతోషించేవారు? బెర్తుమీదపడుకొని కళ్లు మూసుకున్న రేవతికి ఇలాటి ఆలోచన లతో, ఆందోళనతో- బెదురుతో, వీటన్నిటితో మిళితమవుతూన్న ఆనందంతో నిద్ర పట్టనేలేదు

''రేవతీ బెడ్డింగు కట్టెయ్!'' అన్నాడు రాజు ఆమె జబ్బపై తట్టి పిలుస్తూ

చప్పునలేచి తలా చీరా సవరించుకొని, ''ఇంత చీకటికోనా! ఎలా వెళ్తాం'' అంది రేవతి,

''ఎలావెళ్తాం, నడిచి లేదా స్టేషన్లోపడుకుని రేపు ఉదయం,'' అన్నాడు రాజు.

''ఆయనకు తెలుసా మనం వస్తున్నామని?''

''వస్తామని అనుకుంటాడు కాని ఇవ్వాళని తెలియదు ''

''నువ్వు ఉత్తరం వ్రాయలేదా?''

''బాగుందే, నేనువచ్చిన మరురోజేగా మనం ప్రయాణమైంది ఉత్తరంవ్రాసినా అతనికి అందదు ''

అన్నా చెల్లెళ్ళిద్దరూ ట్రెయిన్ ఆగగానే క్రిందకు దిగారు

స్టేషనుమేష్టరుతో రాజు మాట్లాడుతున్నాడు

''ఎవరినన్నా సాయంఇస్తే వెళిపోగలరా? లేకపోతే మాఇంట్లో నిద్రపొండి ఉదయంవెళ్లొచ్చు'' అన్నాడు స్టేషనుమాష్టరు

''అలా చేద్దాం అన్నయ్యా చాలా థాంక్సండీ, ' అంది చప్పున రేవతి

స్టేషనుమాష్టరు భార్య వేసిన ప్రశ్నలకు పొడిగా జవాబు లిచ్చింది రేవతి

ఉదయం కాఫీ తాగి తల దువ్వుకుంటే కాని వెళ్ళడానికి వీల్లేదని అనింది స్టేషను మాష్టరు భార్య రేవతి మొదట హిందీలో మాట్లాడి, 'మేము తెలుగువాళ్ళమే నమ్మా' అని ఆవిడ అనేసరికి, సంతోషంగా నవ్వి, ''అన్నయ్య చెప్పాడు ఇక్కడ అంతా ఒరియా హిందీ కలిపి మాట్లాడతారని మిమ్మల్నిచూడగానే అనుకున్నాను తెనుగు వారని కాని మళ్ళా అవునో కాదో అని '' ఆగింది

ఇద్దరూ నవ్వుకున్నారు

రేవతీ రాజు వెళ్ళిపోతూంటే, ''వస్తూంటారు కదూ అప్పుడప్పుడు మాఇంటికి'' అందామె

''తప్పక మీరూ రావాలి మాఇంటికి ' అంది రేవతి

రాజూ రేవతీ ఇంటికి చేరే సరికి సుందర్రావు హాస్పిటలు కెళ్ళిపోయాడు

''ఇవాళ ఎర్లీగా వెళిపోయిఉంటాడు అయినా మనం అక్కడ బయలుదేరే సరికే ఏడున్నరదాటింది ఆమె కదలనిచ్చింది కాదు మంచు, చలి అంటూ '' అన్నాడు రాజు విసుగ్గా

నౌఖర్లు రేవతివైపు ఆసక్తిగా తమ అమ్మగారు ఈమే కాబోలు అన్నట్లు చూస్తున్నారు 'బాబూ అమ్మగారున్నారా?' అని వాళ్ల అడిగిన ప్రశ్నకి 'ఉంది వస్తుంది' అన్నాడు ఓసారి సుందర్రావు

"నీకు హాస్పిటలు తెలుసు కాబోలు" అంది రేవతి

"పద ఇంట్లోకి నడు" అంటూ లోపలికి వచ్చి కూలి మనిషిని హోల్డాలూ పెట్టె లోపల పెట్టమని, "వెళ్తాను రేవతీ! హాస్పిటల్లో అతనికి చెప్పేసి వెళ్ళిపోతాను. జాగ్రత్తగా వుంటావు కదూ!" అన్నాడు రాజు

"అన్నయ్యా ఇప్పుడే వెళ్ళిపోతావా?" బేలగా అంది రేవతి

"అంతా విని అలా అంటావేమిటమ్మా! నాలుగు రోజులు ఉండేవాడినే కాని సెలవులేదు పరిస్థితులు నీకు తెలిసినవేగా! అయినా సుందర్రావు నీకు కొత్తవాడా? ఫ్రెండే కదూ! ఎవరిదో కంట్రాక్టరు లారీ రాయపూరు వెళ్తొందట పదకొండు గంటలకు మేష్టరుగారు చెప్పారు వెళిపోతాను దానిమీద ఆయన చెబుతానన్నారు మరి వెళ్తాను," అన్నాడు రాజు ఆమె తల అప్యాయంగా నిమిరి, తలమీద ముద్దు పెట్టుకుంటూ

"కొంచం కాఫీ కాచి ఇస్తానుండు" అంది రేవతి

"మళ్ళీ వచ్చినప్పుడు అలాటి మర్యాదలు చేద్దువుగానిలే ఇప్పటికి వెళ్ళనీ. ఉత్తరం వ్రాస్తూంటావు కదూ!" అన్నాడు రాజు నవ్వబోతూ

రేవతి కళ్ళనిండుగా నీళ్ళు తిరిగాయి

"ప్చ్-ధైర్యంగా ఉండాలమ్మా!" అని మరోసారి రేవతి తల నిమిరాడు

"ఇదిగో మీ పేర్లేమిటో నాకు తెలియదు మీ అమ్మగారు వచ్చింది," అని చెప్పాడు నౌఖర్లకు హిందీలో

"మా భాష వచ్చా అమ్మగారికి?" అడిగారు వారు తర్వాత రేవతికి వినయంగా నమస్కరించారు

అన్నతో వీధిగేటువరకూ వచ్చి అతను కనుమరుగయ్యేవరకూ చూసి 'అన్నయ్య గుండెలమీంచి ఒక కుంపటి దిగిపోయింది' అనుకుని వెనుదిరిగి లోపలికి వచ్చింది రేవతి

వరండాలోంచి లోపలికి ప్రవేశించేదే ఆఫీసుగది కాబోలు చిన్న రెండుటేబిలూ చుట్టూ నాలుగు కుర్చీలూ సోఫాసెట్టు వున్నాయి ఎడంచేతి వైపుది సుందర్రావు బెడ్ రూమ్ కాబోలు తాళం వేసివుంది కుడిచేతి వైపు మరొక గది అందులోనే తాను హోల్డాలూ పెట్టి సజ్జా మరచెంబూ పెట్టింది ఆ గదిలో కెళ్ళి చుట్టూ కలయజూసింది. స్టోర్రూమ్ అయివుంటుంది రెండు పేకేజీ పెట్టెలు, ఒక బీర్వా వున్నాయి స్నానంచేసి రావాలని పెట్టె తెరచి చీర తీసుకుంటూంటే, "మా ఛాయ్" అంటూ టీ కప్పుతో అక్కడికి వచ్చాడు నౌఖరు

అతని చేతిలోని కప్పు తీసుకుంటూ "నీ పేరు?" అడిగింది రేవతి హిందీలో

బుద్దూ చవ్వాదతను

"బుద్దూ! అయ్యగారు ఎన్ని గంటలకు వస్తారు? నువ్వు వంటచేస్తూంటావా?" అడిగింది రేవతి

"అవునమ్మా! అయ్యగారు పదకొండు పన్నెండు గంటలకు వస్తారు మీరు టిఫిను తీసుకుంటారా?"

"స్నానం అయిన తర్వాత అయ్యగారు టిఫిను తీసుకునే వెళ్ళారా?"

"లేదండీ, ఏదో అర్జంటుకేసు చూడాలని ఉదయాన్నే వెళిపోయారు"

"టిఫిను హాస్పిటలుకి తీసుకెళ్తావా?"

"అవునండి చేస్తున్నాను"

"ఏమిటి చేస్తున్నావు?"

"రొట్టెలు"

"సర్లే వెళ్ళు" అని "బాత్ రూమ్ ఎటువైపు?" అడిగింది నౌకరు బాత్ రూం ఎక్కడుందో చూపెట్టాడు

స్నానంచేసి తల ఆర విప్పుకుంటూ వంటఇంటి వైపు నడిచింది రేవతి వంట ఇంటి నానుకునే డైనింగ్ రూమ్ దానిలో ఒక టేబిలు ఒక కుర్చీ వున్నాయి ఇంత చిన్న జంగిలీ ఊళ్లో ఇన్ని సదుపాయాలతో గడ్డివేసినదైనా అందమైన ఇల్లు అమరింది రావుగారికి అనుకుంటూ, "బుద్దూ, నువ్వు అయ్యగారికి టిఫినిచ్చి వస్తావు కాబోలు ఇచ్చిరా! నేను వంట చూస్తాలే" అంది రేవతి

"వద్దమ్మా మీరు వంటచెయ్యొద్దు సోమనాథ్ చేత పంపిస్తాను," అన్నాడు బుద్దూ, అక్కడున్న రెండవ నౌఖర్ని చూపిస్తూ

రెండు రొట్టెలు కొంచం పంచదారవేసి రేవతి ముందుంచి, రెండు రొట్టెలు టిఫిన్ బాక్సులో పెట్టాడు బుద్దూ!

టిఫిను బాక్సు తీసుకొని తాను తెచ్చిన పూత చుట్టలు రెండూ ముర్కీలు రెండూ అందులో పెట్టి, దానిని సోమనాథ్ చేతి కిచ్చింది రేవతి

"రొట్టె గట్టిగా వుంది బాగులేదు" అనుకుని చిన్న-చిన్న ముక్కలు చేసి తింటూ, "ఈ ఇల్లు అద్దెకు తీసుకున్నారా డాక్టరుగారు?" అడిగింది బుద్దూని రేవతి

"అద్దె లేదండి డాక్టరుగారికి రాజుగారు ఇచ్చేశారు ఇదివరకు హాస్పిటల్‌లోనే ఉండేవారండి కొత్తల్లో రాజుగారి భార్యకి బ్రహ్మరాక్షసి జబ్బు ఉండేదండి ఆ జబ్బు అయ్యగారు నయం చేశారు అందుకని రాజుగారు అయ్యగారికి ఇల్లు ఇచ్చేశారు," అన్నాడు బుద్దు

'బ్రహ్మరాక్షసి జబ్బు' అని వినేసరికి నవ్వొచ్చింది రేవతికి పెదవుల చాటునే

నవ్వుకుని, "రాజుగారంటేః" •అడిగింది

"రాజుగారు ఈ ఊరికి రాజు" అంటూ అతనికెన్ని భూములున్నాయో ఎంత డబ్బుందో ఎన్ని ఇళ్లున్నాయో వివరించి చివరన, "చాలా మంచివారు" అన్నాడు బుద్దూ

రాత్రంతా నిద్రపట్టనిమూలాన్న కళ్లు మంటలు పెడుతూంటే బెడ్డింగు విప్పుకు పరుచుకుని పడుకుంది రేవతి

ఆ ఆలోచనలకి తావివ్వకుండా గట్టిగా కళ్ళు మూసుకుంది

"మాః " ఎవరో పిలుస్తున్నారు ఉలికిపాటుగా లేచి కూర్చుంది

తాళంచెవులున్న చెయ్యి ముందుకు చాపుతూ, "అయ్యగారు మీ చేతికిమ్మన్నారు" అన్నాడు సోమనాథ్

స్టోర్ రూమ్‌లోవున్న పెట్టెల తాళంచెవులవి "ఏవన్నా సామాన్లు కావాలేమో బుద్దూని అడిగి రా" అంది రేవతి తాళంచెవులు తీసుకుంటూ

అతను తిరిగివచ్చి, "కొంచం బియ్యం ఇవ్వండి" అన్నాడు, కొంచం బియ్యం తీసి అతనికిచ్చి, తాళంచెవులు తలగడక్రింద పెట్టుకొని మళ్ళీ పడుకుంది రేవతి అన్నయ్య అన్నట్లు రావుగారు నాకు కొత్తవారేంకాదు ఎందుకు దిగులుగా ఉందో మరి అనుకుంటూ మళ్ళీ కళ్ళు మూసుకుంది

* * *

రాజుని చూసిన సుందర్రావు పలకరింపుగా నవ్వి, "రా ఎప్పుడొచ్చావ్ః అన్నాడు తన ఎదరకుర్చీ చూపిస్తూ

కూచుంటూ "మరి కూర్చుని మాట్లాడటానికి టైములేదు వెళ్తాను వెళ్ళిపోవాలి సుందరం " అన్నాడు రాజు

"ఇప్పుడెక్కడికి వెళ్తావుః" అంటూ అతని మాట మధ్యలో నవ్వాడు సుందర్రావు

"లారీ ఒకటి రాయపూర్‌కి బయలుదేరుతుందట రాయపూర్ వెళ్ళానంటే నాకు ఎక్స్‌ప్రెస్ దొరుకుతుంది సెలవులేదు రేవతిని తీసుకువచ్చాను " ఆగి సుందర్రావు మొహంలోకి చూశాడు

"నువ్వు అంతపనీ చేస్తావనే అనుకున్నాన్లే" అదోలా నవ్వాడు సుందర్రావు

"నా బాధ్యత మరి గతం విస్మరించి, మీరు హాయిగా సుఖంగా బ్రతకాలి నా చెల్లెలి తరపున మరొకసారి క్షమాపణ కోరుకుంటున్నాను." అంటూ సుందర్రావు చెయ్యిపట్టి నొక్కి "మరి వెళ్ళిపోతాను " అని లేచి నిల్చున్నాడు రాజు

టిఫినుబాక్సు టేబులుమీద పెట్టి వెళిపోతూన్న సోమనాథ్‌ని వెనక్కు పిలిచి, "తాళంచెవులు అమ్మగారికియ్యి ఏవన్నా సామాన్లు కావలిస్తే అడిగి తీసుకోండి" అని

అరగంట తర్వాతకాని అతనికి టిఫిను తినడానికి తీరిక కాలేదు టిఫినుబాక్సు మూత తీస్తూనే పూత చుట్టలూ ముర్పీలు కనిపించాయి అవి చూడగానే తాను విశాఖ పట్నంలో రాజు కుటుంబంతో కలిసి తిరిగిన రోజులు గుర్తు వచ్చాయి అప్పటికి పదిహారేళ్ళ రేవతి విడీవిడని గులాబి మొగ్గలా ఎంతో అందంగా ఆకర్షణీయంగా ఉండేది మరి నాలుగేళ్ళ తర్వాత పెళ్ళికి ఆమె ఎలా ఉందో అని తపనగా చూసే తన కళ్ళకు అతి లోక సుందరిలా కనుపించింది రేవతి ఆమె తనదనే సంతోషం గర్వం తృప్తి ఇరవైనాలుగు గంటల్లో నీటిబుడగలయ్యాయ్ ఇప్పటికి తాను రేవతిని చూసి రెండేళ్ళు దాటింది ముడిపడ్డ బంధం విడిపోకుండా ఆమె నిక్కడకు లాక్కొచ్చింది పాపం, తాను భర్తగా భావించలేని వ్యక్తి దగ్గర, ప్రేమించలేని వ్యక్తి నీడలో రోజులు దొర్లించాలి ఎంత పొరపాటు చేసింది! ఈ పొరపాటువల్ల ఎన్ని అపూయిత్యాలు జరిగాయి తన తండ్రీ, నా తండ్రీ మనోవ్యధతో మరణిస్తే, గాయిత్రి ఆత్మహత్యకు పాల్పడింది ఆమె ప్రేమను తృణ ప్రాయంగా భావించి ఆ వేళ తనను చుట్టుకుని దీనంగా ఏడ్చే ఆమెనూ ఆమె అభ్యర్థననూ త్రోసిపుచ్చి, తన ప్రేమ కోసం రేవతి కోసం పరుగులు తీశాడు ఆమె కన్నీళ్ళు వృధాకాలేదు ఆమె మూగగా తనను శపించి వుంటుంది ఆ శాపం తగిలింది తనకు అందుకే తన ప్రేమ ఫలించలేదు ఇప్పుడెలాఉందో రేవతి ఇదివరకటిలా ఆమెను ఉత్త స్నేహితురాలిగా మాత్రమే చూడటం కష్టం భార్యలా ఆదరించడం అంతకన్నా కష్టం ప్చ్ రాజు ఉద్దేశ్యమేమిటో అతని దగ్గరే ఉంచుకుంటె బాగుండేది అనుకుంటూ బుద్ధూ కాల్చిన రొట్టెల్ని ఆయాని పిలిచి ఇచ్చేసి పూత చుట్టలు ముర్పీలు తినేశాడు

నోరంతా తియ్యగా వుంటే జేబులోంచి ఒక్కపొడి పొట్లం తీసి విప్పి నోట్లో రెండు వక్కపలుకులు వేసుకుని, నేను రేవతిని ప్రేమించినట్లే నన్ను రేవతి ప్రేమించి ఉంటె మా జీవితాలు ఇంతకన్నా తియ్యగా సాగిపోయేవి, అనుకుని బరువుగా నిట్టూర్చి, మళ్ళీ డ్యూటీలో లీనమయ్యాడు సుందర్రావు

హాస్పిటల్‌లో డ్యూటీ చేస్తున్నాడే కాని ఇంటికి వెళ్ళాలనే ఆత్రుత అతన్ని పట్టి లాగుతూంది

రోజూకన్నా అరగంట ముందుగానే ఇంటికిచేరుకున్నాడు సుందర్రావు ఆఫీస్ రూమ్‌లో ఎవరూ లేరు రేవతి ఎక్కడుందో అనుకుంటూ ఆమెను చూడాలనే కోరిక అణచుకోలేని సుందర్రావు స్టోర్ రూమ్‌లో కెళ్ళాడు

పరుపుమీద వత్తిగిలి పడుకున్న రేవతి వైపు తపనగా చూశాడు సుందర్రావు ఆమె చిక్కినట్టు బలహీనంగా కనిపిస్తున్నా అదొక అందంగా ఆమెకు అమరింది

అలా ఆమెవైపు చూస్తూంటే ఆమె చెక్కిళ్ళు స్పృశించాలనీ పెదవులు కొ॥
కెయ్యాలనీ, ఇంకేమేమో అనిపించి మనస్సు వశం తప్పిపోతూంది తనకి

చివాలున వెనుదిరిగి తన గది తాళం తీసి లోపలికి వెళ్ళి బట్టలు మార్చుకుని మంచంమీద పడుకున్నాడు

అయ్యగారు వచ్చేశారు వంట అవలేదని హడావిడి పడుతున్నాడు బుద్ధూ

ఒకే ఇంట్లో మసులుతూ తాను రేవతికి దూరంగా ఉండగలడా॥ లేదు దూరంగానే ఉండాలి పాపం గుడికి బలి పశువులా వచ్చి ఉంటుంది తన ఇంటికి అంతేకాని ఇష్టం లేని భర్తతో కాపురమా. అంతకన్నా మరణం మేలు ఇష్టం కాకపోయినా పెద్దల మాటకు ఎదురు చెప్పలేని స్త్రీలు అంతే మనస్సు చంపేసుకొని నోరు మూసుకొని భర్తకు శరీరం అర్పిస్తారు అతను తన కోరిక తీర్చుకుంటాడే కాని ఆమె మనస్సు, ఇష్టం తెలుసుకోవాలని ప్రయత్నించడు

అలివేలుకి ఆ తెలుగు మాష్టారంటే ఇష్టం కాలేదు తను అప్పటికి చిన్న వాడయినా పెద్దవాళ్ళు అనుకునే మాటలు అర్థమయ్యేవి అతనితో పెళ్ళి వద్దని ఏడ్చింది దానికి నచ్చజెప్పి పెళ్ళి జరిపించారు శోభనం నాడు గదిలోకి వెళ్ళనని ఏడ్చి నానారబసా చేసింది ఆమెను ముత్తయిదువు లనబడే రాక్షసులు గదిలోకి నెట్టి తలుపు గొళ్ళెంపెడితే, తనకు పెద్దలందరి మీదా కోపం అలివేలు మీద జాలీ వేశాయి

రాత్రి గదిలో అడుగు పెట్టిన అలివేలు ఉదయం నలిగిన చీరా చెరిగిన తలా, తోముకుపోయిన కళ్ళూ, నీర్సంగా బయటికి వచ్చింది తను అమాయకంగా, 'బావ నిన్నేం చేసేడే॥ కొట్టాడా॥' అని అడిగాడు అందరూ నవ్వారు అమ్మ తనను మంద లించింది-తప్పు నువ్విలాంటి విషయాలు మాట్లాడకూడదు అంటూ

అలివేలుని గదిలోకి నెట్టినట్లే రాజు రేవతిని తన ఇంట్లో వదిలి వెళ్ళాడు

వ్చ్

''అయ్యగారూ॥ వంట అయిపోయింది,'' అన్నాడు బుద్ధూ, అతని ఊహలు చెరిపేస్తూ

''అన్నీ టేబిలు మీదుంచి నువ్వు వెళిపో'' అన్నాడు సుందర్రావు

మళ్ళీ రేవతి గదివైపు వచ్చి లోపలికి చూసి, లేపడమా॥ మానడమా॥ అని వాచ్ చూసుకున్నాడు, దగ్గర దగ్గర పన్నెండవుతూంది

''రేవతీ॥'' అని మూడుసార్లు పిలిచాడు సుందర్రావు నిమిషానికోసారి చొప్పున మెలకువ వచ్చి చప్పున కదిలి కనులెత్తి అతనివైపు చూసి, తడబాటుగా లేచి నిల్చుని తల వంచుకుంది రేవతి

''రా, భోజనం చేద్దాం తర్వాత రెస్టు తీసుకోవచ్చు'' అంటూ వెనుదిరిగి

డైనింగ్ రూమ్‌వైపు నడిచాడు సుందర్రావు

భయమో, సిగ్గో, పశ్చాత్తాపమో మరేమిటో ఆమెకు ఏడుపువచ్చి ఆపుకోలేక పోయింది వెక్కి వెక్కి ఏడవసాగింది

రెండు ప్లేట్లలో వడ్డనచేసి రేవతికోసం ఎదురు చూస్తున్నాడు సుందర్రావు

ఆమె ఎంతకీ రాకపోవడంతో ఆమె ఉన్న గదివైపునడిచి ఆమెను చూస్తూనే ~లిగా, "నీకేం భయం లేదు రేవతీ! మీ అన్నయ్య ఎలా చూస్తాడో అలానే చూస్తాను నిన్ను భ ఏడవకు నాకు తెలుసు మీ అన్నయ్య నిన్నిక్కడికి బలవంతాన లాక్కు వచ్చాడని," అన్నాడు

"కాదు కాదు నేనే వచ్చాను నన్ను క్షమించండి!" అంది రేవతి అతని మాట మధ్యలో

"ఇది మీ అన్నయ్య అప్పజెప్పమన్న పారం" అని అదోలానవ్వి, "లే ముఖం కడిగేసుకుని రా భోజనం చేద్దాం నాకు ఆకలిగా వుంది" అన్నాడు సుందర్రావు

ఆమె మొహం కడుక్కుని డైనింగ్‌టేబిలు ముందు కూర్చుంది

మౌనంగా భోజనం చేస్తున్నారిద్దరూ

అన్నంలో పెరుగు పోసుకుంటూ, "మీ వదినెకు నేను బాగా గుర్తున్నానులా ఉంది పూత చుట్టలు పంపించారు చాలారోజుల తర్వాత తిన్నాను చాలా బాగున్నాయి." అన్నాడు సుందర్రావు, బరువుగాఉన్న ఆ వాతావరణం తేలిక పరచాలని,

"అరె మరచిపోయాను తెస్తానుండండి మీరు అన్నంలో కూడా తింటారు" అని లేవబోయింది రేవతి

చప్పున ఆమె చెయ్యిపట్టి ఆపుతూ, "ఇప్పుడు వద్దు మధ్యాహ్నం తింటానులే కూర్చో, ఏం? అన్నం సయించడం లేదా?" అన్నాడు వచ్చేనవ్వు పెదవుల చాటున దాచుకుంటూ, బుద్దూ బాగా వంట చెయ్యలేడు అయినా అంతకన్నా వంటచేసి పెట్టే వారు దొరక్క అతన్నే వంటకి పెట్టుకున్నాడు సుందర్రావు

"అహ(తింటున్నానుగా," అంటూ గబగబా పెరుగుపోసుకుని తినసాగింది రేవతి

చెయ్యికడిగి లేచి తనగదికి వెళిపోతూ "అవ్వన్నీ నువ్వేం తియ్యకు అతను రెండు గంటలకు మళ్లీ వస్తాడు రెస్టుతీసుకో" అన్నాడు సుందర్రావు,

రేవతి నిద్రలేచే సరికి, సుందర్రావు మళ్లీ హాస్పిటలుకి వెళిపోయాడు బుద్దూ ఇచ్చిన టీ తాగుతూ, "అయ్యగారు లేచారా!" అడిగింది రేవతి,

అతను నవ్వి, "అబ్బో ఇప్పుడా! రెండు గంటలకే ఛా తాగి వెళిపోయారు," అన్నాడు

'ఛ ఏమిటో వళ్ళంతా చితక్కొట్టినట్టుండి నిద్ర పట్టేసింది మధ్యాహ్నం టిఫినులా పూరిచుట్టలు తింటానన్నారు మొద్దులా నిద్రపోయాను ' అనుకుని నొచ్చుకుంది రేవతి

బుద్దూ వంట ఏమీ బాగుండలేదు తాను అతనూ కూడా అంతంతమాత్రంగానే తిన్నారు మధ్యాహ్నం రాత్రి తాను వంటచేస్తే అనుకుంది కాని బద్ధకంగా తలనొప్పిగా ఉండటంవలన మళ్లీ వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది

రాత్రి ఎనిమిది దాటాక వచ్చాడు సుందర్రావు అతను రాకముందే వెళ్ళిపోయాడు బుద్దూ, వంట పూర్తిచేసి టేబిలుమీద అన్నీ సర్ది అతని పని అయిపోయినట్టుగా

అతనువచ్చాక సోమనాథ్ వెళ్ళిపోయాడు సాయంత్రమే తలదువ్వుకుని ముఖం కడుక్కుని, తను ఏదో స్టేషనులో కొన్న పత్రిక తిరగవేస్తూ ఆఫీస్ రూమ్‌లో కూర్చుంది రేవతి కరెంటులేని కారణంగా కిరసనాయిలు దీపాలు ఇంట్లో బుద్దూ పెట్టగానే పుస్తకం మడిచేసింది సుందర్రావు రాక కోసం ఎదురుచూస్తూ కూర్చుంది ఆమె ఆలోచనంతా ఇప్పుడు అతనితో ఫ్రీగా మాట్లాడాలని, స్నేహంగా చనువుగా మసిలి అతనికి దగ్గర కావాలని

అతను వస్తూనే, ' నా కోసం వెయిట్ చేస్తూ కూర్చున్నావా? భోజనంచేసి పడుకోలేకపోయావా? కేసుమీద పొరుగూరు వెళ్ళాల్సివచ్చి లేటయిపోయాను,'' అన్నాడు

అతని ఏకవచన సంబోధన ఆమెకు అదోలా మధురంగా అనిపిస్తూంది

''ఎనిమిదేగా అయ్యింది'' అని వీధి తలుపు ఘడియవేసి, అతని వెనుకే అతని గది గుమ్మందాకా నడిచి ఆగిపోయింది రేవతి

అతను బట్టలు మార్చుకుంటున్నాడు ''మధ్యాహ్నం మీరు వెళ్ళేవేళకు మెలకువ రాలేదు'' అందామె నెమ్మదిగా

ఆమె ఎందుకలా అందో అర్థంకాని సుందర్రావు బాత్‌రూమ్‌వైపు వెళ్ళిపోయాడు ఆమె డైనింగు రూములో కెళ్ళింది

''రేవతీ! ఐదు నిమిషాలు రెస్టు తీసుకున్నాక భోజనం చేస్తాను నువ్వు తినెయ్'' అన్నాడు సుందర్రావు బాత్‌రూంనించి తిరిగివస్తూ

ఆమె గిన్నెలపై మూతలుంచి ఇవతలకి వచ్చేసింది

అతను కిరసనాయిలు లైటు కాస్త హెచ్చించి దాని వెల్తురులో కాస్సేపు పేపరు చూసి, ''ఆ పద భోజనం చేద్దాం,'' అన్నాడు పేపరు సోఫాలోకి విసిరి బద్ధకంగా చేతులు వెనక్కి విరుచుకుంటూ

ాత చట్టలూ ముర్కీలూ చలిమిడీ ఒక అరటి పండూ ఒక ప్లేట్లో పెట్టి ాదర అన్నం ప్లేటు పక్కన పెట్టింది రేవతి

ఇదేమిటి? అన్నాడు సుందర్రావు చలిమిడివైపు చూస్తూ

'చలిమిడి ఆడఎల్ల అత్తవారింటి కెళుతూంటె విధిగా ఇస్తారు ఎం? మీకు ఎంచదా? అడిగింది రేవతి

'ఊహుం నాకు సయించదు నువ్వు తీసుకో''

'తియ్యగానే ఉంటుంది యాలకపొడి కొబ్బరి వేస్తారు బాగుంటుంది కొంచెం తినండి

కొంచెం తీసుకుని నోట్లో వేసుకుని ఊఁ తీసుకో నువ్వు తినేయ్! అన్నాడు సుందర్రావు

ఆమె వడ్డన చేసింది ఇద్దరూ మౌనంగా భోజనం చేస్తున్నారు 'పాపం ఇతని వంట ఎలా తింటున్నారోగాని అంది రేవతి ఆ నిశ్శబ్దాన్ని తొలగిస్తూ

'అతను వండిన అన్నంతో బ్రతకడంలేదు నేను రాయపూర్‌నుంచి రెండు రోజులకోసారి బ్రెడ్ తెప్పించుకుంటూ వుంటాను అవిగో స్టవ్‌మీద పాలున్నాయి చూశావా రాత్రి ఓ గ్లాసు తాగుతాను ఇవ్వాళనుంచీ ఎక్కువ పుచ్చుకోమన్నాను నువ్వు కూడా ఓ గ్లాసు తాగుతూండు మాట్లాడుతున్నాడే కాని ఆమె వైపు చూడటంలేదు అతను ఓసారి చూసినా వెంటనే చూపులు తిప్పుకుంటున్నాడు

'రేపటినుండీ నేను వంట చేస్తాను మీకు అభ్యంతరమా? అడిగింది రేవతి

నాకేం అభ్యంతరంలేదు కానీ వాడికి వంట వచ్చు నీకెందుకు శ్రమ?

'శ్రమ కేముంది నాకు మాత్రం పొద్దు గడవద్దూ!

అతను ముందుగా టిఫనే తిన్నాడు తర్వాత అన్నంలో పెరుగు పోసుకుంటూ ''రేవతీ ఈ దేశంలో పుట్టడం పాపం కాదూ! అన్నాడు హఠాత్తుగా

ఎం? ఎందుకని? అడిగింది రేవతి

అహ కాదు ఏ అమెరికాలోనో నువ్వు పుట్టివుంటె! అని ఒక్కసారి ఆమె వైపు చూసి మళ్ళీ చూపులు తిప్పుకున్నాడు

''ఏమో! నేను ఈ దేశంలో పుట్టడమేఒక అదృష్టంగా భావిస్తున్నాను అంది రేవతి

హు అదృష్టం అంటూ నవ్వి మన సంస్కృతీ సాంప్రదాయాల కన్నా మిగతా దేశాల సాంప్రదాయాలు మంచివి అనిపిస్తుంది నాకు అక్కడ పుట్టినవాళ్ళే నిజమైన జీవిత సౌఖ్యాలు స్వేచ్ఛగా అనుభవిస్తారు

'వాళ్ళంతా మన సంప్రదాయాల్ని మెచ్చుకుంటారట గౌరవిస్తారట మీరే అన్నట్లు గుర్తు ఓసారి మన హిందూ దేశపు స్త్రీని ప్రపంచ ప్రజలందరూ గౌరవిస్తారని

హిందూ దేశపు స్త్రీ అని మళ్ళీ నవ్వి నిజంగా ఈ దేశంలో నంత దురదృష్టం మరోటి లేదంటాను నేను

ఏమిటా దురదృష్టం? విపులంగా చెబుదురూ!

ఆ దేశాల్లో పుట్టిన స్త్రీ పురుషులు స్వేచ్ఛగా తిరిగి ఒకరినొకరు అర్థం కొని ప్రేమించుకుంటారు పెళ్ళి చేసుకుంటారు మళ్లీ అభిప్రాయాలు నచ్చకపోయి మనస్పర్థలొచ్చినా ఎల్లలున్నా సరే హాయిగా విడిపోయి మళ్లీ మరొకర్ని పెళ్ళిచేసుకుంటారు ఈ దేశంలో ఆ స్వేఛ్ఛా స్వాతంత్రం లేదు

స్త్రీ పురుషుల్లో ఆ తెగువ లేదనండి బాగుంటుంది

"ఎలా ఉంటుంది తెగువ? ఎవరైనా ఆడదైనా మగవాడైనా తెగించి విడిపోతేనే దుమ్మెత్తి పోస్తారు భర్త పోయిన ఆడదాన్నే పెళ్ళిచేసుకోవడానికి మగవాడు ముందుకి రాడు భర్త వదిలేసిన ఆడదాన్నెవడు చేసుకుంటారు? కారణమేదైనా ఆమె తప్పు రవంతయినా లేకపోయినా ఆమెనే దోషిగా చూస్తారు అన్నాడు సుందర్రావు

ఈ సంభాషణ చాటునఉన్న అతని ఉద్దేశ్యమేమిటో అని ఆలోచిస్తూన్న రేవతి మౌనంగా అన్నం కొంచం కొంచంగా తినసాగింది

అతను భోజనం ముగించి చెయ్యి కడుక్కుని మళ్లీ వచ్చి కుర్చీలో కూర్చున్నాడు

నేనన్నమాట నిజమే అంటావా అన్నాడు సుందర్రావు

కావచ్చు మళ్లీ మళ్లీ పెళ్ళిళ్ళు చేసుకునేవారి జీవితంకన్నా మంచో చెడో పడో పడకో ఒక్కసారి పెళ్ళితో సరిపెట్టుకోవడమే మంచిదంటాను నేను ఆ జీవితమే నయమనిపిస్తుంది నాకు

సంఘం వేలెత్తి చూపించదు, అంతేగా నయం అంటే! ఇష్టంలేనివారితో కాపురముంటె ఎంత నరకమో! ఆలోచించు రేవతీ! మా అక్కయ్యకు పదమూడేళ్ళ అమ్మాయిగా ఉన్నప్పుడే పెళ్ళిచేశారు మా బావ పురుషోత్తంగారు గుండూ ఎలకా పంచకట్టూ ఆయన దానికి నచ్చలేదు అది వద్దని ఏడుస్తున్నా చిన్న పిల్ల దానికేం తెలియదని బలవంతాన పెళ్ళి చేశారు పోనీ దానికి మరి కాస్త వయసూ జ్ఞానం వచ్చేదాకా శోభనం చెయ్యడం మానేస్తే బాగుండేది మా నాయనమ్మ పెద్దదయి పోయిందట ఆమె దీని శోభనం కూడా చూస్తేగాని వీల్లేదని శోభనం అంటూ ఏడుస్తూ నేను వెళ్ళను అని మారాం చేస్తూన్న మా అలివేలుని అతనున్న గదిలోకి నెట్టి తలుపు గొళ్లెం పెట్టారు ఎంత ఘోరమో ఆలోచించు ఇలాటి ఆచారం సాంప్రదాయం సమర్థించాలంటావా? అని క్షణం ఆగాడు

అప్పటికి నాకు పదేళ్ల వయసనుకుంటాను పెద్దవాళ్ళందరి మీదా నాకు కోపం వచ్చింది అలివేలుని అతడేం చేసేస్తాడో అని భయపడ్డాను తెల్లవారుతూనే లేచి మా

అక్కయ్య బావా నిద్రపోయిన గది గుమ్మం దగ్గర నిల్చున్నాను గదిలోంచి వచ్చిన మా అలివేలుని చూస్తే నా లేత మనసు కరిగిపోయింది అక్కయ్యా రాత్రి బావ విన్నేం చేశాడే! కొట్టాడా? అని అడిగాను దాని నలిగిన చీరా చెరిగిన తలా చూస్తూ

నవ్వాపుకోలేని రేవతి పలకబారిపోయింది చప్పున లేచి చెయ్యి కడుక్కుని అక్కడనుంచి వెళ్ళిపోయింది ఆనాడు తను అలివేలుని వేసిన ప్రశ్న తలుచుకుంటె అత నికే నవ్వొచ్చింది తానూ లేచి ఆమె వెనుకే ఆఫీస్ రూమ్‌లోకి వచ్చి ఆమె ఎదర కూర్చున్నాడు

మళ్ళీ ఎం చెబుతారేం అంటూ నోటికి చీర చెంగు అడ్డం పెట్టుకుని నవ్వసాగింది రేవతి

నిన్నూ నీ పరిస్థితీ తలుచుకుంటే అలివేలు గుర్తొచ్చింది నాకు అందుకని చెప్పాను మనదేశ సాంప్రదాయం సంస్కృతీ అంటూ గోర విరుచుకు గొప్పలు చెబుతారు ఆడదైతే అలివేలులా నోరుమూసుకొని మనస్సు చంపుకొని భర్తకి శరీరాన్ని వప్పగిస్తుంది అతని స్పర్శలో తియ్యని పుంకింతకాని ఆ స్త్రీ పురుషులు కలసి అనుభవించే సుఖంలో మధురమైన అనుభూతి కాని ఆమె కుండవు సరికదా అతనికి దూరంగా ఉన్న క్షణాలే ఆమెకు రిలీఫ్‌గా వుంటాయి అతని స్పర్శ సహించ రానిదిగా అతను చేసే ప్రతి చేష్టా ఆమెకు వెగటుగానే వుంటుంది మగవాడే ఒక్కో అప్పుడు ఆమె స్థానంలో వుండటం జరుగుతుంది దరిద్రుల వత్తిడివలనో కట్నం కోసమో తనకేమాత్రం నచ్చని అమ్మాయి మెడలో తాళి కడతాడనుకో ఆ అమ్మాయిని మొదటిరాత్రి తాకని పక్షంలో ఉదయం రభస జరిగే ప్రమాదం వుంటుంది అందుకని మనం ఇవాళ బుద్ధూ వండిన వంట ఎంత ఇష్టంగా ఎలా తిన్నామో చూశావా? అలానే ఆ స్త్రీని తప్పని సరిగా అనుభవిస్తాడు ఆ అనుభవంలో ఒక అనుభూతి గాని తృప్తి గాని ఉండవు ప్రకృతి సిద్ధంగా స్త్రీ పురుషులు కలయిక వలన సంతానం కలగక తప్పదు గనుక వాళ్ళూ పిల్లల్ని కంటారు మందలో మనుషులుగా బ్రతికేస్తారు వారి అనుభూతులూ పులకింతలూ అన్నీ సాంప్రదాయం గౌరవం కుటుంబ మర్యాదా? చాటున సమాధి అయిపోతాయి అలాటి జీవితాలు మనదేశంలో కొల్లలుగా ఉన్నాయి ఒప్పుకుంటావా?

' అస్సలీ లెక్చెరు ఎందుకిచ్చారు,

అలా మనం కూడా బతికేద్దామని మాత్రంకాదు రేవతీ! భయపడకు మా అలి వేలుని గదిలోకి పంపినట్లు నిన్ను మీ అన్నయ్య నా దగ్గర దింపి వెళ్ళాడని అంతే నేను మాత్రం పురుషోత్తంని కాను సుందర్రావుని నవ్వబోయాడు

మీ అలివేలు గదిలోకి వెళ్ళినట్లు నేను మీ యింటికి రాలేదు మా అన్నయ్య బలవంతాన తీసుకురాలేదు నేనే వచ్చాను! అంది రేవతి ఆమె వదనం ఉదాసీనంగా మారిపోయింది

నేనూ నీకు అన్నయ్యలాటి వాడినే మరేం భయపడకు

ఆమె చెక్కిళ్ళమీంచి కన్నీటి బొట్లు జారాయి

అతను ముఖం చాటు చేసుకొని డైనింగ్ రూమ్‌కో కెళ్ళాడు

ఆమె కన్నీళ్లు గబ గబా తుడుచుకొని అతని దగ్గర కెళుతూ 'ఏం కావాలి? నేను సవరిస్తాను ఈ రూమంతా అంది ఆమె గొంతు తడిగా ధ్వనించింది

నువ్వెందుకు సవరించటం? అతను ఉదయం ఎర్లీగానే వస్తాడు తలుపులు మూసెయ్ అంతే ఇదిగో పాలు తీసుకో అంటూ గిన్నెలో పాలు ఓ గ్లాసుకోపోసి పట్టుకొని చెయ్యి ముందుకు చాపాడు

ఆమె తీసుకొని థాంక్సు అంది

అతను నవ్వాలన్నట్లు ప్రయత్నపూర్వకంగా నవ్వి వద్దు థాంక్సు చెప్పకు నేను రేపట్నుంచి నువ్విచ్చబోయే కాఫీ భోజనం అన్నిటికీ థాంక్సు చెప్పాలంటే కష్టం చెప్పలేను అన్నాడు

చెప్పక్కర్లేదులెండి కాని

ఆఁ కాని? ఒక్కసారి ఆమెవైపు చూశాడు నల్లని ఫుల్ చేతుల ఊలు కోటు పచ్చని బంగారు రంగుకో మెరిసిపోయే చెక్కులూ తళ తళా చేపల్లా మెరిసే కనులూ చిన్న నోరూ సన్నని గులాబి పెదవులూ కొనదేరిన నాసికా ఆ ఆకర్షణలో అతని మనస్సు చలించి చప్పున చూపులు వాలాయి నల్లని పెద్దబోర్డరున్న తెల్లని చీర కట్టుకుంది రేవతి ఈ అందాన్ని చూస్తూ తానెంతకాలం దూరంగా ఉండగలడు ఆమెకు? కష్టమేమో! అనిపించింది వెంటనే అలివేలు గుర్తుకొచ్చింది

చలిమిడీ పూతచుట్టలూ అవీ అమ్మ తెలిసిన వారుంటె పంచమని చెప్పింది ఎవరన్నా మీకు పరిచయస్తులుంటె వారింటికి పంపించాలి స్టేషనుమాష్టరుగారింటికి కూడా పంపించాలి సోమనాథ్‌కి రేపు చెబుతారా? అతను ఇస్తాడా? అడిగింది రేవతి

అన్యమనస్కంగా అదో మత్తులో ఉన్న సుందర్రావుకి ఆమె మాటలు స్పష్టంగా వినిపించలేదు ఏమిటి? ఏమంటున్నావ్? అడిగాడు మళ్ళీ

చెప్పిందామె

అతను నవ్వుతూ అయితే పూత చుట్టలూ మురిపిలూ పంచేస్తావేమిటి? పంచడానికా తెచ్చావు? ఒక్క చలిమిడీ అరటి పళ్లూ ఇచ్చెయ్ అంతే కాని అని కొంటిగా చూశాడతను ఎంత మామూలుగా చూస్తున్నాడనుకున్నా అతని చూపుల్లో ఆ మామూలు లేదు

అతని చూపు అదోలా అనిపించి ఆమె కనురెప్పలు బరువుగా వాలిపోయాయి

చాలా తెచ్చాను లెండి అయిపోతే నేను చేసి పెడతాను నాకు చెయ్యటంవచ్చు సుమారుగా ఎన్నిళ్ళుంటాయి మన మిత్రులనబడే వారి కుటుంబాలెన్ని ఉన్నాయి

' ఈ ఊరి వారూ స్టేషనులోవాళ్ళూ చుట్టు పక్కల పదహారు గ్రామాలవారూ

ఆమె నవ్వింది వీణ మీటినట్లు

ఆమెను నవ్వించాలనే అలా అన్నాడతను

మీకు పూత చుట్టలయిపోతాయని భయంలా ఉంది అవునా అంది రేవతి చిన్నగా నవ్వుతూ చిలిపిగా అతనివైపు చూస్తూ

ఆమె చూపులతో కలిసిన తన చూపులు చప్పున మరలించుకొని పది పదిహేను నిళ్ళంటాయ్ మనం ఏమన్నా ఇవ్వాలనుకునేవి, సోమనాథ్‌కి చెప్తాలే రేపు అని పాలు తాగేసి గ్లాసు టేబిలు మీద పెట్టేసి తన గదిలో కెళ్ళిపోతూ గుమ్మంలో నిల్చుని రేవతీ! అని పిలిచాడు సుందర్రావు

వస్తున్నా! అంటూ తలుపులు గడియవేసి వచ్చిందక్కడికి రేవతి

రెండు మూడు రోజుల్లో విశాఖపట్నం నుంచి కాని రాయపూరు నుంచి కాని మరొక మంచం తెప్పిస్తాను అలా సోఫాలో నిద్రపోగలవా? అన్నాడు

అలాగే మంచం తెప్పించకండి నా మంచం ఉంది లగేజి ఎక్కువ అని తేలేదు ఈసారి వచ్చినప్పుడు అన్నయ్య తెస్తాడు

గుడ్ నైట్ అని లోపలకెళ్ళి తలుపులు మూసి గడియపెట్టుకున్నాడు సుందర్రావు

గుడ్ నైటా! అని ఒక్కసారి మూసిన తలుపులవైపు చూసి తలగడా దుప్పటీ తెచ్చుకొని సోఫాలో పడుకుంది రేవతి

* * *

ఇప్పుడు కాఫీ టిఫనూ భోజనం అన్నీ రేవతే తయారు చేస్తూంది అంతేకాదు అతను ఏ వేళప్పుడు వచ్చినా ఆప్యాయంగా వడ్డన చేస్తూంది అతనితో కలిసో అతని భోజనమయ్యాకో తాను తింటూంది కాఫీ టిఫనూ ఇస్తే తీసుకుంటున్నాడు అన్నం తింటూన్నప్పుడు ఆమె ఏమన్నా కావాలా? అనే ప్రశ్నలకి జవాబిస్తున్నాడు ఇంకా ఆమె ఏమన్నా ప్రశ్నిస్తే పొడిగా జవాబిస్తున్నాడు అంతే కాని రోజుకి ఒకసారో రెండుసార్లో అంతే ఆమెవైపు చూడటం మానేశాడు అతని ప్రవర్తన ఆమెకు కష్టంగా ఉంటూంది పోనీ తనను భర్తగా ఆదరించకపోతే పోయె విశాఖపట్నంలో వున్నట్లు సరదాగా ఉండరాదూ! ఈ అరణ్య మధ్యంలో తనతో మాట్లాడేవారూ స్నేహం చేసేవారూ ఎవరున్నారని?

ఇలా ఉదాసీనంగా వుండిపోతే సహించలేక అన్నయ్య దగ్గరకు పోతానని కాబోలు ఆయన ఉద్దేశ్యం అనుకునేసరికి ఆమెకు రోషం వచ్చేది పట్టుదల పెరిగేది ఎన్నాళ్ళిలా రోజులు గడుపుతారో చూస్తాను అనుకునేది రెండు మూడు రోజులకోసారి

ఏమన్నా సామాన్లు కావాలా? అడిగేవాడతను చెప్పేది ఆమె వెంటనే ఆ సామాన్లు తెప్పించేవాడు అతన్ని మాట్లాడించాలని 'ఎలా ఉంది కూర? అడిగేది 'బాగుంది' అతని జవాబు

కావాలని ఒకరోజు కూరలో ఉప్పు ఎక్కువేసి అతనా కూర అన్నం కలిపి నోట్లో పెట్టుకుంటూ ఉంటే అతని ముఖంలోకి చూసింది రేవతి

అతనా అన్నం చప్పున బయటికివెళ్ళి ఉమ్మేసి పొరపాటున కూరలో ఉప్పు రెండుసార్లు వేసివుంటావు. పోన్లే సాంబారో చారో ఉంది కాబోలు వెయ్యి' అన్నాడు సుందర్రావు

''లేదు చెయ్యలేదు అంది రేవతి అమె కావాలని ఒక్క కూర మాత్రమే చేసి ఊరుకుందావేళ

పోనీ ఇంకేమన్నా ఉన్నాయా?

లేవు తింటే కూర అన్నం లేకపోతే

పెరుగు వేసెయ్ మళ్లీ తొందరగా వెళ్ళిపోవాలి

ఆమె పెరుగు వేసింది నాలుగు గరిటలు అన్నంతో

అతను కొంచెం పంచదార వెయ్యవా రేవతీ! అన్నాడు చిన్న కుర్రాడు అడిగిన ట్లనిపించిం దామెకు

చిన్న ప్లేట్లో రెండు చెంచాలు పంచదార వేసి అతని ముందుంచింది

పంచదార నంచుకుని అన్నం తినేసి లేచిపోతూ ఏమన్నా తొందరగా అయ్యే కూర ఉంటె చేసుకో కాని ఆ కూర మాత్రం తినకు డబ్బు దండగ అవుతుందని ' అని చెప్పి వెళ్ళిపోయాడు

ఉత్త మజ్జిగా అన్నం పెట్టి ఆకలితో ఆవురావురుమంటూ వచ్చిన అతన్ని పంపించినందుకు చాలా బాధ పడింది రేవతి ప్చ్ పాపం ఈ మెతుకులతో ఎన్ని ఊళ్ళు తిరగాలో ఎన్ని కేసులు చూడాలో తనకెందు కిలాటి బుద్ధి పుట్టిందివాళ అని తనను తాను నిందించుకొని తానూ కొంచెం మజ్జిగ అన్నం తిని రాత్రి భోజనంలో అతని కిష్టమైన కూర ఏదైనా చేసిపెట్టాలి అనుకుంది

ఆ రాత్రి అతను చాలా ఆలశ్యంగా వచ్చాడు తలుపు తెరుస్తూనే ఏం? ఇంత ఆలశ్యమయింది? అప్రయత్నంగా ప్రశ్నించింది రేవతి

ఒక డెలివరీ కేసు వచ్చింది అన్నాడు సుందర్రావు పొడిగా

అతను ఒక్క బూటూ కోటు మాత్రమే విప్పి మంచంమీద పడుకున్నాడు

గది గుమ్మంలో నిల్చుని అతని వైపు చూస్తూ ' ఏం వంట్లో బాగుండలేదా? ' అడిగింది ఆమె